


# మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా బలోపేతం కావాలి

జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్

ఇందిరా మహిళా శక్తి పథకం కింద నల్గొండ కార్పొరేషన్ లో 56 మంది మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ


నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం 17, మార్చి 2026 16 పేజీలు




# బడ్జెట్‌పై.. ఆశలు

2 లో..

ఏడేళ్లుగా పరిహారం కోసం నిరీక్షణ

బస్వాపురం నిర్వాసితుల ఆవేదన

83 కుటుంబాల, 243మంది బాధితులు

ఏళ్లుగా పెండింగ్ పనులు...

ఈసారి అయినా నిధుల వర్షం కురిసేనా?

గుంతల రోడ్లు,ఇరుకైన వంతెనలు

నిర్మాణాలతోపాటు ఆసుపత్రి స్థాయి పెంపుహామీలు నెరవేరేనా!

ఆలేరు, మోత్కూరు మండల కేంద్రాలను రెవిన్యూడివిజన్ ప్రకటించాలన్న డిమాండ్ మళ్లీవేడెక్కింది

మోత్కూర్ లో బస్ డిపో ఏర్పాటు కల సాకారంఅయ్యేనా..!

## ప్రతిపాదనలకే పరిమితమైన పంట నష్టం పరిహారం నివేదికలు

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:** రాష్ట్ర బడ్జెట్ సమయం దగ్గరపడుతున్న వేళ యాదాద్రి భువనగిరి జిల్లాలో అభివృద్ధి అంశాలు మరోసారి చర్చకు వస్తున్నాయి. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న పలు పనులు, నెరవేరని హామీలు ఈసారి అయినా బడ్జెట్‌లో చోటు దక్కించుకుంటాయా అనే ఆసక్తి ప్రజల్లో నెలకొంది. ముఖ్యంగా బస్వాపురం రిజర్వాయర్ భూ నిర్వాసితుల సమస్య, రహదారుల దుస్థితి, ఇరుకైన వంతెనలు, వైద్య సేవల కొరత, సాగునీటి సమస్యలు వంటి అంశాలు జిల్లాలో ప్రధానంగా చర్చకు వస్తున్నాయి. బస్వాపురం నిర్వాసితులకు ఇంకా అందని న్యాయంబస్వాపురం రిజ ర్వాయర్ నిర్మాణంతో భూములు కోల్పోయిన 83 కుటుంబాలకు చెం దిన 243 మంది భూ నిర్వాసితులు ఏడేళ్లుగా పూర్తి పరిహారం కోసం ఎదురు చూస్తున్నారు.





2 లో..

## మతసామరస్యానికి మారుపేరుగా నిలిచిన నల్గొండ

**జిల్లాలో మైనార్టీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది**

**రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త మార్చి 16

రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకొని సోమవారం ఆయన

మున్సిపాలిటీల్లో చెత్తకుప్పల శాశ్వత పరిష్కారంపై ఫోకస్

ప్రణాళిక సిద్ధం చేస్తున్న సిడిఎంఏ

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఒక కార్పొరేషన్, 18 మున్సిపాలిటీలు

టెండర్ల ప్రక్రియ పూర్తిచేసే చెత్త నిల్వలు లేకుండా చర్యలు

# చెత్త నిల్వల పరిష్కారానికి చర్యలు

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

మున్సిపాలిటీల పరిధిలో జనాభా పెరుగుతుంది. గ్రామాల్లో పనులు దొరకక ఎంతోమంది పట్టణాలకు ఉపాధి నిమిత్తం వలస వెళ్తున్నారు. పట్టణాల్లో ఉండి ఏదో ఒక పని చేసుకుని సంపాదించుకొని కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. దీంతో పట్టణాల్లో నివసించే జనాభా రోజురోజుకు పెరుగుతుంది. పెరుగుతున్న జనాభాకు

## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**విధుల పట్ల అలసత్వం ప్రదర్శిస్తే ఉపేక్షించేది లేదు**

**జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:

జిల్లాలో వైద్య సేవల అమలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, సిబ్బంది సమస్యలు, వివిధ ఆరోగ్య కార్యక్రమాల పురోగతిపై జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



2వ పేజీలో..




2 లో..

# బడ్జెట్‌పై ఆశలు

## మొదటి పేజీ తరువాయి..

భూములతో పాటు పంటలు కోల్పోయిన రైతులు పంట నష్టం పరిహారం కోసం పలుమార్లు ప్రభుత్వానికి వినతిపత్రాలు సమర్పించినప్పటికీ సమస్య ఇంకా పరిష్కారం కాలేదు. సంబంధిత శాఖలు నివేదికలు సిద్ధం చేసినప్పటికీ అవి ప్రతిపాదనలకే పరిమితమైపోయాయని నిర్వాసితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈసారి బడ్జెట్‌లో ప్రత్యేక నిధులు కేటాయించి తమ సమస్యను పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

**నిధుల లేమితో నిలిచిపోయిన అభివృద్ధి పనులు...**

జిల్లాలో కోట్లాది రూపాయలతో ప్రారంభించిన పలు అభివృద్ధి పనులు నిధుల కొరతతో మధ్యలోనే నిలిచిపోయాయి. గత ప్రభుత్వ కాలంలో ప్రజల సౌకర్యార్థం ప్రారంభించిన సమీకృత మార్కెట్ యార్డు నిర్మాణం ఇప్పటికీ పూర్తి కాలేదు. యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో భక్తుల కోసం చేపట్టిన పలు మౌలిక సదుపాయాల పనులు కూడా నిధుల కొరత కారణంగా నత్తనడకన సాగుతున్నాయి. అదేవిధంగా గుండాల మండల రైతులకు కీలకమైన దేవాదుల ప్రాజెక్టు కాలువ నిర్మాణ పనులు రెండు దశాబ్దాలుగా పూర్తికాకపోవడం రైతులను నిరాశకు గురిచేస్తోంది. కాలువ నిర్మాణం పూర్తయితే వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని రైతులు చెబుతున్నారు.

**గుంతల రహదారులతో ప్రజలకు ఇబ్బందులు...**

జిల్లాలోని మోత్కూరు, ఆలేరు, గుండాల, అడ్డగూడూరు, వలిగొండ, రామన్నపేట, మోటకొండూర్ మండలాల పరిధిలోని పలు ప్రధాన రహదారులు గుంతలతో నిండిపోయి ప్రమాదాలకు కారణమవుతున్నాయి. ముఖ్యంగా మోత్కూరు నుంచి కాపురాయిపల్లి మీదుగా భువనగిరి వెళ్లే మార్గంలోని సుమారు 7 కిలోమీటర్ల రహదారి ఏడేళ్లుగా పునర్నిర్మాణం లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాకాలంలో ఈ మార్గంలో ప్రయాణం అత్యంత ప్రమాదకరంగా మారుతుందని స్థానికులు చెబుతున్నారు. ప్రధానంగా గుండాల మండలంలోని రోడ్లన్నీ అడుగు తీసి అడుగు వేయనంత అధ్వాన్నంగా మారాయి. మండల కేంద్రం నుంచి వయా గంగాపురం మీదిగా సూర్యాపేట జనగామ రోడ్డు వరకు ,జామ చెట్ల భాయి క్రాస్ రోడ్ నుంచి తుర్కల షాపురం, పెద్ద పడిశాల మీదుగా బండ కొత్త పెల్లికి వెళ్లే రోడ్డు ,జామ చెట్ల బావి క్రాస్ రోడ్ నుంచి అంబాలకు వెళ్లే రోడ్డు, రామారం క్రాస్ రోడ్ నుంచి వయా సీతారాంపురం మీదుగా అనంతారం వెళ్లే రోడ్డు, సీతారాంపురం క్రాస్ రోడ్ నుంచి వయా మరిపడగ మీదిగా సూర్యాపేట జనగాం రోడ్డు వరకు వెళ్లే రోడ్లన్నీ అతుకుల బొంతలుగా మారాయి.

**ఇరుకైన వంతెనలు , ప్రమాదాలకు కేంద్రాలు...**

మోత్కూరు-గుండాల, గుండాల-నూనెగూడెం, సీతారాంపురం-మరిపెడగ, బీబీనగర్-పోచంపల్లి, పోచంపల్లి-రుద్రవెల్లి ప్రాంతాల్లో వంతెనలు చాలా ఇరుకుగా ఉండటం వల్ల వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. భారీ వాహనాలు వెళ్లేటప్పుడు ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఉన్నాయని ప్రజలు చెబుతున్నారు. గుండాల మండలంలోని తుర్కల షాపురం నుంచి బండకొత్తపల్లి వెళ్లే మార్గంలో బిక్కేరు వాగుపై బ్రిడ్జి లేకపోవడం కూడా స్థానిక ప్రజలకు తీవ్ర ఇబ్బందులను కలిగిస్తోంది.

**వైద్య సేవల విస్తరణ అవసరం..**

జిల్లాలోని అడ్డగూడూరు, గుండాల, మోత్కూరు, ఆత్మకూరు మండలాల ప్రజలకు సమీపంలో సరిపడే వైద్య సదుపాయాలు లేకపోవడంతో అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోంది. మోత్కూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సివిల్ ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేసి పోస్టుమార్టం సౌకర్యం కల్పించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఆసుపత్రుల్లో వైద్యులు, సిబ్బంది కొరత కూడా ప్రధాన సమస్యగా మారింది.

**రెవిన్యూ డివిజన్ డిమాండ్ మళ్లీ ముందుకు...**

ఆలేరు, మోత్కూరు మండల కేంద్రాలను రెవిన్యూ డివిజన్‌లుగా ప్రకటించాలని చాలా కాలంగా ప్రజలు, అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ఈ డిమాండ్ నెరవేరితే పరిపాలన సులభతరం అవుతుందని స్థానికులు భావిస్తున్నారు. అసెంబ్లీ సమావేశాల్లో ఈ అంశంపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందా అనే ఆసక్తి నెలకొంది.మోత్కూరులో బస్ డిపో , ప్రజల ఆశ...మోత్కూరులో ఆర్టీసీ బస్ డిపో ఏర్పాటు చేస్తామని ఎన్నికల ముందు ప్రకటించినప్పటికీ ఇప్పటివరకు అమలు కాలేదు. బడ్జెట్‌లో నిధులు కేటాయిస్తే ఈ ప్రాజెక్టు కార్యరూపం దాల్చే అవకాశం ఉందని ప్రజలు ఆశిస్తున్నారు. అదే విధంగా డిగ్రీ కళాశాల ఏర్పాటు హామీ కూడా ఇంకా అమలుకాలేదు.

**గొల్ల, కురుమల సంక్షేమంపై ఆశలు..**

జిల్లాలో గొల్ల, కురుమల సమాజానికి సంబంధించిన సంక్షేమ కార్యక్రమాలకు కూడా ఈసారి బడ్జెట్‌లో ప్రాధాన్యం లభిస్తుందా అనే ఆశలు వ్యక్తమవుతున్నాయి. పశుసంవర్ధక రంగానికి ప్రోత్సాహం, గొర్రెల పెంపకానికి ప్రత్యేక పథకాలు అమలు చేయాలని వారు కోరుతున్నారు.

**అసెంబ్లీపై జిల్లావ్యాప్తంగా ఉత్కంఠ...**

జిల్లాలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు, మౌలిక సమస్యలు అసెంబ్లీలో చర్చకు వచ్చి ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయాలు తీసుకుంటుందా అనే ఉత్కంఠ ప్రజల్లో నెలకొంది. ఈసారి అయినా నిధులు విడుదలై అభివృద్ధి పనులు వేగవంతం అవుతాయని ప్రజలు ఆశగా ఎదురుచూస్తున్నారు.

# చెత్త నిల్వల పరిష్కారానికి చర్యలు

## మొదటి పేజీ తరువాయి..

అనుగుణంగా ప్రజల అవసరాలు కూడా పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలోనే మున్సిపాలిటీలలో ఉన్న డంపింగ్ యార్డుల్లో చెత్త కుప్పలుగా పేరుకుపోతుంది. చెత్తను కొంత మొత్తంలో మాత్రమే శుద్ధి చేస్తున్నారు. కానీ పెద్ద మొత్తంలో చెత్త నిల్వలు పేరుకు పోతున్నాయి. చెత్త కుప్పలు గుట్టల్లా దర్శనమిస్తున్నాయి. దీంతో ప్రభుత్వము చెత్త నిల్వలకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రణాళిక రూపొందించి కార్యాచరణకు శ్రీకారం చుడుతుంది. సి డి ఎం ఏ(చైర్మన్, డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్,) రాష్ట్రవ్యాప్తంగా ప్రణాళికను రూపొందించే పనిలో నిమగ్నమైంది. ప్రతిరోజు చెత్తను డంపింగ్ యార్డుల్లోనే శుద్ధి చేసే ప్రక్రియకు శ్రీకారం చుట్టనుంది. చెత్త కుప్పలను ప్రతిరోజు ప్రణాళిక ప్రకారం కరిగించాలని ఆదేశించారు. ఈ క్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని నల్లగొండ కార్పొరేషన్ తో పాటు 18 పురపాలికల యంత్రాంగం కార్యాచరణ ప్రణాళిక అమలుకు సిద్ధమవుతున్నారు. సూర్యాపేట జిల్లాలో ఐదు మున్సిపాలిటీలు 141 వార్డులు ఉన్నాయి. నల్లగొండ జిల్లాలో నగర కార్పొరేషన్, ఏడు మున్సిపాలిటీలు 171 వార్డులు ఉన్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో 6 మున్సిపాలిటీలు, 104 వాటిలో ఉన్నాయి. ప్రతిరోజు పెద్ద మొత్తంలో టన్నులకొద్దీ చెత్త వెలువబడుతుంది. పారిశుద్ధ్య సిబ్బంది గృహాలు, దుకాణాల నుంచి చెత్తను సేకరించి ఆయా మున్సిపాలిటీలలోని డంపింగ్ యార్డ్స్ కు తరలిస్తున్నారు. ప్లాస్టిక్ సైతం సేకరించి డంపింగ్ యార్డ్ లకు తరలిస్తున్న సంగతి తెలిసిందే. యార్డులలో ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలను వేరు చేస్తారు. ప్లాస్టిక్కు ప్యాకింగ్ చేసి విక్రయిస్తారు. చెత్త మాత్రం కుప్పలుగా యార్డుల్లో పేరుకు పోతుంది. చెత్తను ఎరువుగా మార్చే అవకాశం ఉన్నప్పటికీ అమలు జరగడం లేదు. సూర్యాపేట పురపాలక సంఘంలో తప్ప మిగిలిన పురపాలక సంఘాలలో చెత్తను ఎరువుగా మార్చే ప్రక్రియ అమలు జరగడం లేదు. కొన్నిచోట్ల చెత్తను కాల్చివేస్తుండగా మరికొన్ని చోట్ల యార్డుల్లో కుప్పలుగా నిల్వ ఉంచుతున్నారు. దీంతో దుర్వాసన వచ్చి చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు గృహాల్లో ఉండలేని పరిస్థితి నెలకొంది. కొత్తగా ఏర్పాటు చేసిన మున్సిపాలిటీలలో డంపింగ్ యార్డులు కూడా లేవు. పట్టణాల వెలుపల ఖాళీ స్థలాల్లో చెత్తను పారవేస్తున్నారు. ఇది కూడా సమస్యగానే మారింది. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ పరిధిలో ప్లాస్టిక్ తో మ్యాట్లు, ఇటుకలు తయారు చేస్తున్నారు. డంపింగ్ యార్డుల్లో కుప్పలుగా నిల్వ ఉంటున్న చెత్త కరిగించేందుకు ప్రభుత్వము శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టింది. దీంతో పట్టణ వాసులకు ప్రయోజనం కలగనుంది. సి డి ఎం ఏ త్వరలో టెండర్లను నిర్వహించి టెండర్ దారులకు అప్పగించి నిర్వహణ చేపట్టేలా చర్యలకు ఉపక్రమిస్తుంది. ఈ క్రమంలో చెత్త డంపింగ్ యార్డులో నిల్వ ఉండదు. టన్నుల కొద్ది చెత్త డంపింగ్ యార్డులలో నిల్వ ఉంచితే పరిస్థితులు అధ్వాన్నంగా తయారవుతున్నాయి. వర్షాలు కురిసినప్పుడు చెత్త తడిసి దుర్వాసన వస్తుండడంతో జనం రోగాల బారిన పడాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఈ క్రమంలోనే ప్రభుత్వము అన్ని రకాలుగా ఆలోచించి చెత్తను కరిగించే చర్యలకు శ్రీకారం చుడుతుంది. ఇది ఇలా ఉండగా గ్రామాల్లో కూడా డంపింగ్ యార్డ్స్ నిర్మించారు. తడి పొడి చెత్తను వేరు చేసి పలుచోట్ల ఎరువుల తయారీని నిర్వహిస్తున్నారు. గ్రామాల్లో సైతం ఎరువుల తయారీ పూర్తి స్థాయిలో అమలు జరగడం లేదు. గ్రామ పంచాయతీకి ఆదాయ వనరులు వచ్చే అవకాశం ఉన్నప్పటికీ ఎరువుల తయారీకి కావలసిన సిబ్బంది లేకపోవడంతో డంపింగ్ యార్డ్స్ లో చెత్త పేరుకు పోతుంది. ప్రత్యేక సిబ్బంది ఉంటే తప్ప తడి పొడి చెత్తను వేరు చేసి ఎరువులను తయారు చేయవచ్చు. పట్టణ ప్రాంతాల్లో సమస్య తీవ్రం కావడంతో ప్రభుత్వము ప్రత్యేక కార్యచరణ ప్రణాళికను రూపొందించి చెత్తను కరిగించే చర్యలకు ఉపక్రమించింది.

# మతసామరస్యానికి మారుపేరుగా నిలిచిన నల్గొండ

## మొదటి పేజీ తరువాయి..

నల్గొండ జిల్లా కేంద్రంలోని క్లాక్ టవర్ వద్ద ఉన్న మదీనా మసీదులో ముస్లిం మైనార్టీ సోదరులకు దావత్ ఏ ఇఫ్తార్ ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి గతం నుండి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని, వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఉద్యోగాలలో రిజర్వేషన్లు అమలు చేయడం జరిగిందని, అలాగే తాము అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. పట్టణంలో పేద మైనార్టీ మహిళలకు టైలరింగ్ లో శిక్షణ ఇవ్వడమే కాకుండా, 150 మందికి కుట్టు మిషన్లు పంపిణీ చేసినట్లు వెల్లడించారు. రాబోయే మూడు సంవత్సరాలలో నిరుపేద ముస్లింలకు ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తామని, ముస్లిం మైనార్టీలకు ఔట్సోర్సింగ్ ఉద్యోగాలలో రిజర్వేషన్ కల్పిస్తామని, నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ లో ఏ అవసరం వచ్చినా ముస్లిం మైనారిటీలు మేయర్ లేదా తన దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్, జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు ఆఫీజ్ ఖాన్, డిప్యూటీ మేయర్ అమీర్ అలీ తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై.అశోక్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా బలోపేతం కావాలి

**నల్గొండ ప్రభాతవార్త మార్చి 16**

మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా బలోపేతం కావాలని జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్ సూచించారు. సోమవారం నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలోఅల్పసంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖ మరియు తెలంగాణ మైనారిటీస్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్, మేయర్ ల చేతుల మీదుగాఇందిరా మహిళా శక్తి పథకం కింద 40 రోజులపాటు కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న 56 మంది మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చొరవతో నల్గొండకు 1152 కుట్టుమిషన్లు వచ్చాయని, మొదటి విడతన 56 మందికి 100 శాతం సబ్సిడీతో ఇస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. 10,000 రూపాయల విలువ గల కుట్టు మిషన్ తో పాటు, ఎలక్ట్రికల్ మిషన్ ను మహిళలకు పంపిణీ చేస్తున్నామని ,తక్కినవి విడతలవారీగా పంపిణీ చేస్తామని తెలిపారు. మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చొరవతో కుట్టు మిషన్లు కావడం జరిగిందని, ఇందిరా మహిళా శక్తి కింద 40 రోజులపాటు శిక్షణ తీసుకొని మిషన్లు పొందిన మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సెట్విన్ ద్వారా కుట్టుమిషన్లతోపాటు, ఇతర కోర్సులలో శిక్షణ ఇస్తున్నారని, వాటిని కూడా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ హాఫీజ్ ఖాన్, డిప్యూటీ మేయర్ అమీర్ అలీ, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి విజయేందర్ రెడ్డి లు, కార్పొరేటర్లు మాట్లాడారు. కాగా కుట్టు మిషన్ శిక్షణ పొందిన లబ్ధిదారురాలు మాట్లాడుతూ 40 రోజులపాటు కుట్టు మిషన్ల పై శిక్షణ పొందడమే కాకుండా, తనకు కుట్టు మిషన్ ఇవ్వడం పట్ల చాలా సంతోషంగా ఉందని, ఇందుకు ఆమె ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం మీడియా ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీ మహిళల అభివృద్ధికి పంపిణీ చేసిన కుట్టుమిషన్లు సద్వినియోగం చేసుకోవాలని కోరారు మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి , ఏఎంసీ రవీందర్ రెడ్డి,కార్పొరేటర్లు, తదితరులు ఉన్నారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

## మొదటి పేజీ తరువాయి..

సమీక్ష నిర్వహించారు. సోమవారం కలెక్టరేట్‌లోని వీడియో సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావుతో కలిసి వైద్య ఆరోగ్య శాఖ, తెలంగాణ వైద్య విధాన పరిషత్, ప్రభుత్వ వైద్య కళాశాల, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి చెందిన అధికారుల, వైద్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆరోగ్య సంస్థలు అయిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సమూహ ఆరోగ్య కేంద్రాలు, ప్రాంతీయ ఆసుపత్రులు, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రులు జాతీయ నాణ్యత భరోసా ప్రమాణాల ధ్రువీకరణ తప్పనిసరిగా పొందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మార్చి 31లోపు అన్ని ఆరోగ్య సంస్థల్లో అంతర్గత మూల్యాంకనం పూర్తి చేయాలని సూచించారు. ఇప్పటికే ధ్రువీకరణ పొందిన తొమ్మిది ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు పునఃధ్రువీకరణ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. చౌటుప్పల్‌లో నిర్మాణంలో ఉన్న 100 పడకల ప్రాంతీయ ఆసుపత్రి భవన నిర్మాణ పనులను వేగవంతం చేసి వచ్చే వర్షాకాలానికి ముందే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే జిల్లాలో నిర్మాణంలో ఉన్న కేంద్ర వైద్య నిల్వ గిడ్డంగి భవన నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించారు. మాతృశిశు ఆరోగ్య సేవల పరంగా గర్భిణీ స్త్రీల నమోదు తక్కువగా ఉన్న వర్కట్‌పల్లి, మోటకొండూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సేవలను మెరుగుపరచాలని సూచించారు. మూడవ ఆరోగ్య పరీక్షలు తక్కువగా ఉన్న పి.ఎస్. బొమ్మలరామారం ప్రాంతంలో సేవలను పెంచాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచేందుకు చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా భువనగిరి పట్టణ ప్రాంతంలో ప్రస్తుతం 25 శాతం మాత్రమే ఉన్నందున దానిని పెంచేందుకు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సమూహ ఆరోగ్య కేంద్రాలు, ప్రాంతీయ ఆసుపత్రులు, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రుల్లో గత రెండు సంవత్సరాలకు సంబంధించిన ప్రసవాల వివరాలను సమగ్రంగా సిద్ధం చేయాలని తెలిపారు. వ్యాధి నిర్ధారణ సేవల విషయంలో అన్ని పరీక్షలు సక్రమంగా నిర్వహించబడేలా చూడాలని, క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలను పెంచేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. పరీక్షా యంత్రాలు చెడిపోతే వెంటనే మరమ్మతులు చేసి సేవల్లో అంతరాయం లేకుండా చూడాలని ఆదేశించారు. పరిపాలనా అంశాల పరంగా ఆరోగ్య సంస్థల్లో పెండింగ్‌లో ఉన్న చట్టబద్ధ కమిటీ సమావేశాలను వెంటనే నిర్వహించాలని సూచించారు. ప్రతి సమావేశానికి సమావేశ వివరాలను నమోదు చేసి తదుపరి చర్యల నివేదికలను సమర్పించాలని తెలిపారు. జిల్లాలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయడానికి పెండింగ్‌లో ఉన్న నియామకాలపై ప్రకటనలు జారీ చేయాలని, ప్రభుత్వం అనుమతి అవసరమైన ఉద్యోగాల విషయాన్ని ప్రభుత్వానికి నివేదిస్తామని చెప్పారు. అదేవిధంగా జిల్లాలోని అన్ని సమూహ ఆరోగ్య కేంద్రాల్లో గర్భంలోని శిశువు ఆరోగ్య స్థితిని తెలుసుకునే ప్రత్యేక స్కాన్ సేవలను ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. భువనగిరి ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ప్రమాద బాధితుల చికిత్స కోసం ప్రత్యేక కేంద్రం ఏర్పాటు చేయడానికి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. సిబ్బంది సంక్షేమం విషయంలో ఆశా కార్యకర్తలు, మధ్యస్థ ఆరోగ్య సేవల అధికారులు, భద్రతా సిబ్బంది, పారిశుధ్య కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. మనోహర్, జిల్లా ఆసుపత్రి సేవల సమన్వయ అధికారి డా. పాండు నాయక్, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. స్వప్న రాథోడ్, ఆలేరు సమూహ ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ డా. శ్వేతా ప్రియాంక, రామన్నపేట్ సమూహ ఆరోగ్య కేంద్రం వైద్యులు , ఇతర అధికారులు పాల్గొన్నారు.

# గంజాయి విక్రయిస్తున్న ముఠా సభ్యులు అరెస్ట్

నలుగురు రిమాండ్

నిందితుల నుంచి 50 వేల విలువైన 2 కిలోల గంజాయి

రెండు మోటార్ సైకిళ్లు, నాలుగు స్మార్ట్ ఫోన్లు స్వాధీనం.



**నల్లగొండ ప్రతినిధి, ప్రభాతవార్త మార్చి16,** అక్రమంగా గంజాయి విక్రయిస్తున్న ముఠాను నల్గొండ వన్ టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. ముఠా సభ్యుల నుంచి 50 వేల విలువగల 2 కిలోల గంజాయి, రెండు మోటార్ సైకిళ్లు, నాలుగు స్మార్ట్ మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు . సోమవారం నల్గొండ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నల్లగొండ డిఎస్పీ కె . శివరామిరెడ్డి కేసు వివరాలు వెల్లడించారు. నల్లగొండ జిల్లాలో మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు పోలీసులు ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో ఈ నెల 15 న నల్గొండ పట్టణ శివారు లోని మునుగోడు రోడ్డు గణేష్ నగర్ కాలనీ శ్మశాన వాటిక సమీపంలో కొంతమంది గంజాయి సేవిస్తూ విక్రయిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం పోలీసులకు అందింది. దీంతో డీఎస్పీ శివరామరెడ్డి నేతృత్వంలో నల్గొండ వన్ టౌన్ పోలీసులు అక్కడికి చేరుకుని ఆకస్మిక దాడి నిర్వహించారు. పోలీసుల దాడిలో నలుగురు వ్యక్తులను పోలీసులు పట్టుకున్నారు. వారిని తమ శైలిలో విచారించగా హైదరాబాద్‌లోని ధూల్‌పేట్ ప్రాంతం నుంచి గంజాయిని అక్రమంగా రవాణా చేసి చిన్న ప్యాకెట్లుగా తయారు చేసి స్థానిక యువతకు, విద్యార్థులకు విక్రయిస్తున్న నేరం అంగీకరించారు . నిందితులు మహమ్మద్ ఫుర్ఖాన్ ,కారింగుల ప్రదీప్ ,వల్కి వినోద్ కుమార్ ,బైరుగొండ నవీన్ ల నుంచి సుమారు 2 కిలోల గంజాయి, రెండు మోటార్ సైకిళ్లు, నాలుగు స్మార్ట్ ఫోన్లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు డిఎస్పీ తెలిపారు . తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై నిఘా ఉంచాలని, ఎక్కడైనా గంజాయి విక్రయాలు జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే డయల్ 100 లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు.జిల్లాలో గంజాయి సాగు, రవాణా, విక్రయాలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కాలేజీ , పాఠశాలలు, హాస్టళ్లు, నిర్మానుష ప్రాంతాలలో నిరంతర నిఘా ఏర్పాటు చేసినట్లు ఎవరైనా అక్రమ గంజాయి విక్రయించిన, సేవించిన పీడీ యాక్ట్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు .గంజాయి కేసులో చాకచక్యంగా వ్యవహరించి నిందితులను పట్టుకున్న నల్గొండ వన్ టౌన్ ఇన్‌స్పెక్టర్ ఏమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, ఎస్ఐలు కే. సతీష్, బి. లచ్చి రెడ్డి సిబ్బంది లింగారెడ్డి, శ్రీనివాస ప్రసాద్, అంజయ్య, సైదులు లను జిల్లా ఎస్పీ అభినందించినట్లు డిఎస్పీ శివరాం రెడ్డి తెలిపారు .




## మురికి కాలువలో ప్లాస్టిక్ వ్యర్థాలు

కంపుకి భరించలేక ఇబ్బంది పడుతున్న ప్రయాణికులు.

**దేవరకొండ, మార్చి 16,ప్రభాత వార్త :** నిత్యం రద్దీగా ఉండే దేవరకొండ కొత్త



బస్టాండ్ ఆవరణంలో ఉన్నటువంటి మురికి కాలువలో వాడేసిన ప్లాస్టిక్ వ్యర్థాలు విపరీతంగా వెయ్యడంతో మురుగు వాటర్ సాఫీగా వెళ్లకపోవడం వలన స్టోరేజ్ అయ్యి విపరీతమైన దుర్వాసన వస్తుందని, కంపు భరించలేక ఇబ్బంది పడుతున్నామని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజు మహిళలు,ముసలి వాళ్లు, ముఖ్యంగా స్కూల్ పిల్లలతో పాటు వందలాదిమంది ప్రయాణికులు రాకపోకలు జరిగే ఇలాంటి ప్రదేశంలో వాతావరణం ఈ విధంగా ఉండడంతో లేనిపోని ఆరోగ్య సమస్యలు వస్తాయని ప్రయాణికులు భయపడుతున్నారు. ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు జరుగుతున్న ఈ ముఖ్యమైన సమయంలో ఎంతోమంది బస్సుల కోసం వేచి ఉండే బస్టాండ్ ఆవరణంలో ఇలాగ ఉండడం ప్రజలు ఆశ్చర్యపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నిత్యం రద్దీగా ఉండే ప్రదేశాలన్నిటిని శుభ్రపరచాలని, అనారోగ్య సమస్యల బారిన పడకుండా కాపాడాలని ప్రయాణికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## అనుమానమే పెనుభూతం..

భార్యపై అతి కిరాతకంగా దాడి

కొబ్బరి బొండం కత్తితో విచక్షణ రహితంగా నరికి హత్యాయత్నం

విషమ స్థితిలో బాధితురాలు, నిమ్స్ కు తరలింపుదాడి

అనంతరం పోలీసులకు లొంగిపోయిన భర్త

**ఆత్మకూరు (ఎం),మార్చి 16 ప్రభాతవార్త:** యాదాద్రి భువనగిరి జిల్లాలోని ఆత్మకూరు మండల కేంద్రంలో అనుమానం పెనుభూతంగా మారి దారుణ ఘటన చోటుచేసుకుంది. భార్యపై అనుమానం పెంచుకున్న భర్త కొబ్బరి బొండాలు కొట్టే కత్తితో విచక్షణ రహితంగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన సంఘటన స్థానికంగా కలకలం రేపింది. పోలీసులు , స్థానికుల వివరాల ప్రకారం, ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన వెంపటి దేవి (36) , ఆమె భర్త వెంపటి మహేందర్ మధ్య గత కొన్ని రోజులుగా కుటుంబ కలహాలు కొనసాగుతున్నాయి. భార్యపై అనుమానం పెంచుకున్న మహేందర్ తీవ్ర ఆగ్రహానికి లోనై అత్తగారింటికి వెళ్లి అక్కడే కొబ్బరి బొండం కొట్టే కత్తితో భార్యపై దాడికి పాల్పడ్డాడు.ఆగ్రహావేశంతో మహేందర్ దేవిపై ఎక్కడికక్కడ కత్తితో నరికి తీవ్రంగా గాయపరిచాడు. రక్తపు మడుగులో కుప్పకూలిన బాధితురాలిని గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని బాధితురాలిని ఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అందించిన అనంతరం పరిస్థితి విషమంగా ఉండటంతో 108 అంబులెన్స్ ద్వారా హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటన అనంతరం నిందితుడు మహేందర్ పోలీసులకు లొంగిపోయినట్లు సమాచారం. బాధితురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఆత్మకూరు సీఐ హనుమంతు తెలిపారు.స్థానికుల ప్రకారం, మహేందర్ గత ఎనిమిది సంవత్సరాలుగా భార్యపై అనుమానంతో తరచూ వేధింపులకు పాల్పడుతున్నాడని, ఇటీవల వివాదాలు మరింత పెరిగినట్లు తెలుస్తోంది. ఈ దంపతులకు ఒక కుమార్తె ఉన్నట్లు సమాచారం. ఈ దారుణ ఘటనతో ఆత్మకూరు మండల కేంద్రంలో తీవ్ర కలకలం రేగింది. పోలీసులు కేసు నమోదు చేసి ఘటనపై మరింత విచారణ కొనసాగిస్తున్నారు.

## వాయిదా పడిన కట్టంగూర్ సంత వేలం

పెరిగిన తైబజార్ ఆదాయం



**కట్టంగూర్, మార్చి 16, ప్రభాతవార్త,** కట్టంగూర్ మేజర్ గ్రేడ్ 2 గ్రామ పంచాయతీ ఆధీనంలో నిర్వహించే పశువుల సంత వేలం పాట వాయిదా పడింది. పశువుల సంత తో పాటు తై బజార్ నిర్వహణకు గాను సోమవారం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం లో వేలంపాట నిర్వహించారు. సంత వేలంకు తొమ్మిది మంది ధరావత్ చెల్లించగా నిర్ణీత సమయానికి ఎవరు పాటకు రాకపోవడంతో ఈనెల 23న తిరిగి పాట నిర్వహించాలని నిర్ణయించారు. తై బజార్ వేలంపాటను కట్టంగూర్ కు చెందిన నమ్ముల యాదగిరి అత్యధికంగా రూ.2లక్షల 83 వేలకు పాడి దక్కించుకున్నారు. గతేడాది ఈ పాట రూ. 1 లక్షా 82 వేలు పలుకగా ఏడాది లక్ష రూపాయలు అధిక ధర పలికింది. ఈ వేలం పాటల్లో డివిజనల్ పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు, మండల అభివృద్ధి అధికారి పెరుమాళ్ల జ్ఞాన ప్రకాష్ రావు , మండల పంచాయతీ అధికారి స్వరూపారాణి, గ్రామ సర్పంచ్ ముక్కాముల శ్యామల శేఖర్, ఉప సర్పంచ్ గుండు రాంబాబు గౌడ్, పంచాయతీ కార్యదర్శి వడ్లకొండ అశోక్ గౌడ్, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## రంజాన్ మాసం ఆత్మశుద్ధికి, సహనానికి, దాతృత్వానికి ప్రతీక

**చిట్యాల రూరల్, మార్చి 16, ప్రభాతవార్త :** రంజాన్ మాసం ఆత్మశుద్ధికి, సహనానికి, దాతృత్వానికి ప్రతీక అని కాంగ్రెస్ పార్టీ నాయకులు, పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ దోర్నాల రామచంద్రం అన్నారు. పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలోని మస్జీదులో సోమవారం సాయంత్రం ముస్లిం సోదరులకు ఆయన ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. నమాజ్ అనంతరం ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరులకు ఆయన ఖర్జూర, వివిధ రకాల పండ్లు తినిపించి ఉపవాస దీక్షను విడిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం సోదర సోదరీమణులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు ఆచరించడం ద్వారా మనసు పవిత్రతతో పాటు సహనం, నియమ నిష్ఠలు పెంపొందుతాయని అన్నారు. ఇఫ్తార్ విందులు ముస్లిం సోదరుల మధ్య మాత్రమే కాకుండా అన్ని మతాల ప్రజల్లో స్నేహభావం, ఐక్యతను పెంపొందించే వేదికగా నిలుస్తాయని తెలిపారు. సమాజంలో పరస్పర గౌరవం, సౌభ్రాతృత్వం పెంపొందించేందుకు రంజాన్ మాసం ఎంతో ప్రాధాన్యత కలిగి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఏసిరెడ్డి బుచ్చిరెడ్డి, మండల కోఆప్షన్ మాజీ సభ్యుడు షేక్ మోహీన్, ఉపసర్పంచ్ ఆకుల కృష్ణ, మత్స్య సంఘం అధ్యక్షులు అన్నెబోయిన రమేష్, మాజీ ఉపసర్పంచ్ రాచకొండ శ్రీనివాస్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ అంతటి శ్రీనివాస్, వార్డు సభ్యులు బొడిగె బాలరాజు గౌడ్, కుంభం కిష్టయ్య, కురుమతి భిక్షపతి నాయకులు గోపగోని లింగస్వామి, కాసర్ల నరసింహ, రెడపాక యాదయ్య, కుంభం భాషయ్య, చెరుకు వెంకటేశం, దోర్నాల శివ, ముస్లిం సోదరులు ఎండి జహంగీర్, బాబా, గాలిబ్, వాజీద్, అసద్ అలీ, యూసుఫ్, సోను, సమీర్, మాజీద్, సాజీద్, ఆమేర్, గాలిబ్, ఫర్వేజ్, అదిల్, ఆబేద్, అక్బర్ పాల్గొన్నారు.



## ముసుగు వెంకటమ్మ మృతికి డాక్టర్ ప్రసన్న రాజ్ సంతాపం

**కట్టంగూర్, మార్చి 16, ప్రభాతవార్త,** మండలంలోని కలిమెర గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ కార్యకర్త ముసుకు శంకర్ తల్లి అయిన ముసుకు వెంకటమ్మ చనిపోయిన సందర్భంగా విషయాన్ని తెలుసుకున్న టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ నలగాటి ప్రసన్న రాజ్ దశ దినకర్మకు హాజరై కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రసన్న రాజ్ వెంట బీ ఆర్ఎస్ పార్టీ మండల పార్టీ మాజీ అధ్యక్షులు ఊట్కూర్ ఏడుకొండలు, నల్గొండ జిల్లా టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుండాల మల్లేష్ గౌడ్, మండల సీనియర్ నాయకులు పాదూరి శిల్పాల్ రెడ్డి, పిన్నపరెడ్డి జాన్ రెడ్డి, ఏరు గోపాలు, తండు సోమయ్య, కత్తుల శంకర్, ముసుకు శేఖర్, ముస్కు రవీందర్, ముస్కు రమేష్, ముసుకు పెద్ద శంకర్ పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణ సంఘం ఘన ఆధ్వర్యంలో సన్మానం

**కట్టంగూర్, మార్చి 16, ప్రభాతవార్త,** కట్టంగూర్ మండలం విశ్వ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఇటీవల మున్సిపల్ ఎన్నికలలో ఘన విజయం సాధించిన తిరుమలగిరి మున్సిపల్ వైస్ ఛైర్ పర్సన్ ఏమోజు గోవిందమ్మా రవీందర్ ని ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో విశ్వనాథుల జానా చారి, పెద్ద జానయ్య, వెంకటేష్, సంతోష్, ఉప్పలయ్య, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు



## గ్యాస్ ధరలు తగ్గించాలని రాస్తారోకో



**చిలుకూరు, మార్చి 16, ప్రభాతవార్త**

:ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ యుద్ధం ఆపాలని పెంచిన వంట గ్యాస్ తగ్గించాలని కోరుతూ సిపిఐ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సోమవారం మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ సెంటర్లో కోదాడ హుజూర్నగర్ రహదారిపై సిపిఐ మండల కమిటీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి మండవ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్యాస్ ధరలు పెంచడం వల్ల సామాన్య ప్రజలపై అధిక భారం పడుతుందన్నారు, కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో సిపిఐ గ్రామ కార్యదర్శిలు షేక్ సాయిబెల్లి, చిలువేరు ఆంజనేయులు, కస్తూరి సైదులు, పిల్లుట్ల కనకయ్య, రెమిడాల రాజు, కాంపాటి వెంకటయ్య, షేక్ మొహదా బేగం, అలివేలు, ముత్తారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మిచెక్కుల పంపిణీ

**చిలుకూరు, మార్చి 16, ప్రభాతవార్త :**



చిలుకూరు మండల పరిధిలోని వివిధ గ్రామాలకు ప్రభుత్వం నుండి మంజూరైన కళ్యాణ లక్ష్మి చెక్కులను సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ధ్రువ కుమార్, ఆర్ఐ శ్వేత చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కి త వెంకటేశ్వర్లు, సర్పంచ్ కొల్లు పుల్లమ్మ నాగయ్య, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడవల్లి పుల్లారావు, గన్న లక్ష్మయ్య, వార్డు సభ్యులు నూక పొంగు సతీష్, పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు

**మునగాల, మార్చి 16, ప్రభాతవార్త**

:గ్యాస్ కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు తప్పవని ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో హెచ్.పీ గ్యాస్ నిర్వహణలో కృత్రిమ కొరత సృష్టిస్తూ వినియోగదారులను ఇబ్బందులకు గురి చేసినట్లయితే చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్యాస్ వినియోగదారులు బుక్ చేసుకున్న ఆధారంగా సకాలంలో గ్యాస్ అందించాలన్నారు. గ్యాస్ వినియోగదారుల నుండి ఎలాంటి ఫిర్యాదులు వచ్చిన సహించబోమన్నారు. ఆన్లైన్ ప్రకారం ప్రతి ఒకరికి గ్యాస్ అందేలా చూడాలన్నారు.

## గృహలక్ష్మి పథకానికి పక్కింటి అడ్డంకులు

**మద్రిగూడ, మార్చి 16, ప్రభాతవార్త :**

పేదల సొంతింటి కలను నిజం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఖీగృహలక్ష్మిఖీ పథకం ఆ మహిళకు వరమైతే.. పక్కింటి వారి కక్షపూరిత చర్యలు శాపంగా మారాయి. అధికారులు ఇల్లు మంజూరు చేసినా, నాలుగు నెలలుగా నిర్మాణం సాగనివ్వకుండా అడ్డుపడుతున్నారంటూ బాధితురాలు ఈద రేణుక (భర్త: ఈద కాశయ్య) కలెక్టర్కు,ఎస్పీకి ఫిర్యాదు చేశారు.

వివరాల్లోకి వెళ్తే.. బాధితురాలు రేణుక తెలిపిన వివరాల ప్రకారం, తనకు ప్రభుత్వం నుంచి గృహలక్ష్మి పథకం ద్వారా ఇల్లు మంజూరైంది.పనుల ప్రారంభానికి అంతా సిద్ధం చేసుకున్న తరుణంలో, ఇరుగుపొరుగు వారైన ఈద వెంకటమ్మ (భర్త: ఈద రాములు) మరియు ఈద రాణి (భర్త: ఈద సుధాకర్) గత నాలుగు నెలలుగా ఇంటి నిర్మాణాన్ని అడ్డుకుంటున్నారని, ఎటువంటి కారణం లేకుండా నిర్మాణ పనులను ఆపివేయించడం, కూలీలను భయభ్రాంతులకు గురిచేయడం వంటి చర్యలకు పాల్పడుతున్నారని బాధితురాలు వాపోయింది. స్థానిక అధికారులను, పోలీసులను ఆశ్రయించినప్పటికీ తనకు ఎక్కడా న్యాయం జరగలేదని, అందుకే గత్యంతరం లేక జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీని కలిసి తన గోడును వెళ్లబోసుకున్నానని ఆమె కన్నీటి పర్యంతమయ్యారు. ప్రభుత్వం మాకు ఇల్లు ఇచ్చినా, కట్టుకోనివ్వకుండా మమ్మల్ని మానసికక్షోభకు గురిచేస్తున్నారని ఒకవైపు అప్పులు తెచ్చి నిర్మాణం మొదలుపెడితే, పక్కింటి వారు అక్రమంగా అడ్డుకుంటూ మా జీవితాలతో ఆడుకుంటున్నారు. ఉన్నతాధికారులు స్పందించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈద రేణుక వేడుకున్నారు.

## రంజాన్ తోఫా అందజేత



**నడిగూడెం, మార్చి 16, ప్రభాతవార్త :**

రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని ముస్లిం మత పెద్దలకు తాసిల్దార్ రామకృష్ణారెడ్డి సోమవారము రంజాన్ తోఫా ప్యాకెట్స్ అందజే శారు. మండలానికి 75 తోఫా ప్యాకెట్లు మంజూరు కాగా ఏడు గ్రామాల్లోని ముస్లిం మత పెద్దలకు వీటిని అందజేశారు. ప్రభుత్వపరంగా ఇఫ్తార్ విందు నిర్వహణ గాను రూ. 30000 మంజూరు కాగా చెక్కును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

## సేవారత్న పురస్కారం ప్రధానం



**నడిగూడెం, మార్చి 16, ప్రభాతవార్త:**

హైదరాబాద్ లోని రవీంద్రభారతి లో జరిగిన ఖీశ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది వేడుకలఖీలో భాగంగా నడిగూడెం మండలం రత్నవరం గ్రామానికి చెందిన ప్రముఖ న్యాయవాది, స్వేచ్ఛ ఎన్జీవో వ్యవస్థాపకులు చల్లా కోటయ్య కి ఖీసేవా రత్న పురస్కారం2026ఖీ ప్రధానం చేశారు.

శ్లోక వాఙ్మయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉగాది పండుగను పురస్కరించుకుని ఆయన సమాజానికి చేసిన విశిష్ట సేవలను గుర్తించి ఈ గౌరవాన్ని అందించారు. న్యాయవాద వృత్తితో పాటు, సామాజిక సేవా రంగంలో ఆయన చేస్తున్న కృషి అభినందనీయమని నిర్వాహకులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. పురస్కారం అందుకున్న కోటయ్యను గ్రామస్తులు అభినందించారు. మరిన్ని పురస్కారాలు అందుకోవాలని ఆకాంక్షించారు.

## సంక్షేమ పథకాలపై అవగాహన



**నడిగూడెం, మార్చి 16, ప్రభాతవార్త :**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా మండల కేంద్రమైన నడిగూడెంలో సోమవారము సాంస్కృతిక సారథి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి శ్రీకాంత్ ఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. పరిసరాల పరిశుభ్రత, గంజాయి, డ్రగ్స్ నిర్మూలనపై ప్రజలను చైతన్యపరిచారు. ఈ కార్యక్రమాల్లో ప్రజా ప్రతినిధులు అందరినీ భాగస్వామ్యం చేస్తున్నట్లు మండల పట్టణ నియోజకవర్గ కేంద్రాల్లో వివిధ శాఖల ఆధ్వర్యంలో ప్రత్యేక స్టాల్స్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసి ప్రభుత్వ పథకాలను ప్రజలకు తెలియజేస్తున్నట్లు తెలిపారు. సర్పంచ్ దున్న శ్రీనివాస్ మాట్లాడుతూ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న సాంస్కృతిక సారధి సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో టీం లీడర్ పల్లెల లక్ష్మణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లెల రాము, గంట బిక్షపతి, గద్దం ఉదయ్, పాక ఉపేందర్, శంకర్, మంజుల, నాగలక్ష్మి, మల్లమ్మ, రాధ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సమైక్య భవనానికి భూమి పూ జ

**మద్రిగూడ, మార్చి 16, ప్రభాతవార్త :**

మండలాల్లోని ఎరుగండ్లపల్లి గ్రామంలో మహిళ సమైక్య భవనం నిర్మాణానికి సర్పంచ్ వల్లముల సంతోష్ యాదవ్ సోమవారం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సమైక్య భవనం పూర్తయితే మహిళా సంఘాల సభ్యులు తమ కార్యకలాపాలు నిర్వహించుకోవడానికి సౌకర్యవంతంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తోపాటు పంచాయతీ కార్యదర్శి శ్రవణ్ కుమార్, వార్డు మెంబర్లు, పి ఐ సి ఎస్ డైరెక్టర్, వివో లు,, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు





## గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు



**నడిగూడెం, మార్చి 16, ప్రభాతవార్త :**

ఉచిత గాలికుంటు టీకాలను పశు పోషకులు సద్వినియోగం చేసుకోవాలని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్న శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రము లో సోమవారం నిర్వహించిన ఉచిత గాలికుంటు టీకాల కార్యక్రమంలో 79 పశువులకు గాలికుంటు టీకాలు వేసినట్లు తెలిపారు ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ గాలికుంటు టీకాలు వేయడం వల్ల పశువులు ఆరోగ్యంగా ఉంటాయని, సీజనల్ వ్యాధులనుండి అప్రమత్తంగా ఉండవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎలుగూరి నాగరాజు, వార్డు సభ్యులు మామిడి రామకృష్ణ, గుండు మహేంద్ర ప్రసాద్, కాసాని గోపి పశు వైద్యాధికారి డాక్టర్ అఖిల, పశువైద్య సిబ్బంది కర్ణాకర్ రెడ్డి నాగేశ్వరరావు, రమణమ్మ, మహేష్, గోవర్ధన్, తేజ, పశుపోషకులు బీరవల్లి సుధాకర్ రెడ్డి, రెడ్డిపల్లి లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## యాప్ విధానాన్ని రద్దు చేయాలి



**నడిగూడెం, మార్చి 16, ప్రభాతవార్త :**

మండల కేంద్రమైన నడిగూడెం సిపిఎం ఆఫీసులో సోమవారం సిపిఎం మండల కమిటీ సమావేశం కోరుట్ల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ మాట్లాడుతూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్న యూరియా యాప్ ని రద్దు చేసి పాత పద్ధతిలో రైతులకు సరిపడా యూరియా సప్లై చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యాప్ విధానము రైతులను ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో రైతులు యాప్ విధానం పై అవగాహన లేక నష్టపోతున్నారన్నారు. ఈ సమావేశంలో రేకతిరుపయ్య, బీరవల్లి సుధాకర్ రెడ్డి, బెల్లంకొండ హనుమయ్య, ఎస్కే సైదా హుస్సేన్, ఎస్కే మస్తాన్, సంపత్ పిచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారెంటీలు అమలులో విఫలం

**నడిగూడెం, మార్చి 16, ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీ ల అమలులో విఫలమైందని మండల బిజెపి అధ్యక్షులు బండారు వీరబాబు యాదవ్ అన్నారు. పథకాల అమలులో ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి పట్ల ప్రజల నుండి వ్యతిరేకత వచ్చిందని ఈ నేపథ్యంలో పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని అన్నారు. సోమవారం బిజెపి నాయకులు తాసిల్దార్ రామకృష్ణారెడ్డికి వినతిపత్రం అందజేశారు. 6 గ్యారంటీలు అమలు చేస్తామని ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీ నీరుగారిందని వీరబాబు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మామిడి రామకృష్ణ, మూల బిక్షం రెడ్డి, మేకల నాగరాజు, గుండోజు ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక సిబ్బందికి.వేతనాలు ఇప్పించాలని వినతిపత్రం అందజేత

**నాగార్జునసాగర్, ప్రభాతవార్త మార్చి, 16**

ఏడు నెలలుగా బకాయి పడిన వేతనాలను ఇప్పించాలని నందికొండ మున్సిపాలిటీ కార్మికులు నల్గొండ జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ కు వినతిపత్రం సమర్పించారు. కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ మరియు ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) జిల్లా కార్యదర్శి ఎండి సలీం, సహాయ కార్యదర్శులు ఎస్ కె బషీర్, లక్కపాక రాజు ల ఆధ్వర్యంలో నందికొండ మున్సిపాలిటీ కార్యాలయంలో వివిధ విభాగాలలో 42 మంది కార్మికులు వేతనాలు అందక గత ఏడు నెలలుగా తాము అనుభవిస్తున్న కష్టాల గురించి తెలియజేశారు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ స్పందించి నందికొండ మున్సిపాలిటీ సిబ్బందికి వేతనాలు చెల్లింపు అయ్యేలా



వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లుగా వారు తెలిపారు. కలెక్టర్కు వినతిపత్రం సమర్పించిన వారిలో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ మరియు ఎంప్లాయిస్ యూనియన్ నందికొండ మునిసిపాలిటీ అధ్యక్షులు చౌడపల్లి శివ, ఉపాధ్యక్షులు బత్తుల భాస్కర్,కమిటీ సభ్యులు వెంకటమ్మ, సుగుణ, కవిత, రామలక్ష్మి మ్మ తదితరులు ఉన్నారు.




## అసెంబ్లీ సమావేశంలో కల్లు గీత కార్మిక సమస్యలు ప్రస్తావించాలి



**హాలియా, ప్రభాతవార్త, మార్చి 16:**

రేపు జరగబోయే అసెంబ్లీ సమావేశంలో కళ్ళుగీత కార్మిక సమస్యల గురించి ప్రస్తావించాలని గీత కార్మిక అనుముల మండల అధ్యక్షుడు నర్సింగ్ సైదులు డిమాండ్ చేశారు. సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ కళ్ళుగీత కార్మికులకు కేటాయించిన బడ్జెట్ని వెంటనే విడుదల చేయాలనీ, పెండింగ్లో ఉన్న ఎక్స్రేషియాను గీత కార్మికులకు 50 సంవత్సరాల పింఛను 4000 రూపాయలను ప్రభుత్వం ఇవ్వాలని, ప్రతి గీత కార్మికునికి కాటమయ్య రక్షన కిట్లను పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. రేపు అసెంబ్లీ ముట్టడి భారీ ఎత్తున గీత కార్మికులను తరలిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు కాసాని సత్తయ్య, కార్యదర్శి పరమేష్, గౌరాధ్యక్షులు కట్నం యాదగిరి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## వార్డులలో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్స్

**హాలియా, ప్రభాతవార్త, మార్చి 16:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళి99 రోజుల కార్యచరణ ప్రణాళిక లో భాగంగా హాలియా పట్టణ వాసులకు మోలిక సదుపాయాలు కల్పించాలనే ఉద్దేశంతో హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్ర రెడ్డి ఆదేశాలతో మున్సిపాలిటీలోని అన్ని వార్డులలో మున్సిపల్ సిబ్బంది సోమవారం స్పెషల్ శానిటేషన్ డ్రైవ్స్ చేపట్టారు. ఈ సందర్భంగా మురికి కాలువల పూడికతీయుట మరియు రోడ్ల వెంబడి పిచ్చి మొక్కలను తొలగించారు. అదేవిధంగా సురక్షి తమైన నీరు అందించాలనే ఉద్దేశంతో అన్ని మంచినీటి ట్యాంకుల పరిశుభ్రత కార్యక్రమం చేపట్టారు. వివిధ వార్డుల్లో జెసిబి మరియు డోజర్ సహాయంతో ఎక్కువ వ్యర్థాలతో పేరుకుపోయిన ప్రదేశాలను క్లీన్ చేశారు. కార్యక్రమంలో భాగంగా హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి, 10వ వార్డు కౌన్సిలర్ సలహాదారులు పిల్లి ఆంజనేయులు 10వ వార్డులో జరుగుతున్న పనులను పర్యవేక్షి ంచి మున్సిపల్ సిబ్బందికి తగు సూచనలు తెలియజేశారు.

## సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులుగా అవుతా సైదులు

**హాలియా, ప్రభాతవార్త, మార్చి 16:**

మార్చి 14, 15 తేదీల్లో నిర్వహించిన సిఐటియు 13వ నల్లగొండ జిల్లా మహాసభల్లో అవుతా సైదులుని జిల్లా ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. ఈ సందర్భంగా అవుతా సైదులు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి నేటి వరకు వివిధ ప్రజా సంఘాల్లో పనిచేసి నేడు నాలుగోసారి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం గర్వంగా ఉందన్నారు.. నా ఎన్నికకు సహకరించిన నాయకత్వానికి, కార్మిక వర్గానికి విప్లవ అభివందనాలు తెలియజేశారు.



## బొల్లారంలో నిఘా నేత్రాల పహారా8 కమ్యూనిటీ సీసీ కెమెరాలు ప్రారంభం



**గుర్రంపోడు, మార్చి 16,ప్రభాతవార్త**

:గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా, నేరాల నియంత్రణ కోసం సాంకేతికతను అందిపుచ్చుకోవాలని పోలీస్ శాఖ పిలుపునిచ్చింది. ఇందులో భాగంగా నల్గొండ జిల్లా గుర్రంపోడు మండలం బొల్లారం గ్రామంలో వెలగపురి కర్ణాకర్ రావు ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన 8 కమ్యూనిటీ సీసీటీవీ కెమెరాలను కొండమల్లెపల్లి సీఐ నవీన్ కుమార్, గుర్రంపోడు ఎస్సై వెంకన్న సోమవారం ప్రారంభించారు.వంద మంది పోలీసులతో సమానం:ఈ సందర్భంగా సీఐ నవీన్ కుమార్ గారు మాట్లాడుతూ.. నేటి కాలంలో నేరాల పరిశోధనలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. "ఒక సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానం" అని, గ్రామంలో ఏ చిన్న అవాంఛనీయ సంఘటన జరిగినా ఈ కెమెరాల ద్వారా నిందితులను త్వరగా పట్టుకోవచ్చని పేర్కొన్నారు. ముఖ్యంగా దొంగతనాలు, అసాంఘిక కార్యకలాపాల నివారణకు ఈ నిఘా నేత్రాలు ఎంతో దోహదపడతాయని ఆయన వివరించారు.గ్రామస్తుల సహకారం అభినందనీయం:గ్రామ రక్షణ కోసం స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన బొల్లారం గ్రామస్తులను ఎస్సై వెంకన్న గారు ప్రత్యేకంగా అభినందించారు. ప్రతి గ్రామంలోనూ ఇలాగే ప్రజలు, పోలీస్ శాఖ సమన్వయంతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకుంటే నేరరహిత సమాజాన్ని నిర్మించవచ్చని ఆయన ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు, పోలీసు సిబ్బంది మరియు స్థానిక గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నిఘా వ్యవస్థను బలోపేతం చేసినందుకు గ్రామ ప్రజలు పోలీసు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వెలగపూరి రాంబాబు రావు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## డోమిస్టిక్ గ్యాస్ సిలిండర్ల వాడకంపై తహసీల్దార్ హెచ్చరిక

**జాజిరెడ్డిగూడెం మార్చి 16(ప్రభాత వార్త ):**

జాజిరెడ్డిగూడెం మండలంలో చిరు వ్యాపారులు, హోటల్ యజమానులు, ఇతర వ్యాపారస్తులు వాణిజ్య అవసరాలకు డోమిస్టిక్ గ్యాస్ సిలిండర్లు వినియోగించరాదని తహసీల్దార్ శ్రీకాంత్ హెచ్చరించారు. వాణిజ్య అవసరాలకు తప్పనిసరిగా కమర్షియల్ గ్యాస్ సిలిండర్లనే ఉపయోగించాలని సూచించారు.ఈ మేరకు మండలంలో గ్యాస్ సిలిండర్ల వినియోగంపై అధికారులు తనిఖీలు ప్రారంభించినట్లు తెలిపారు. హోటళ్లలో, ఇతర వ్యాపార కేంద్రాల్లో డోమిస్టిక్ సిలిండర్లను వాడుతున్నట్లు గుర్తిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.కాగా, మండల కేంద్రంలోని హోటళ్లలో తనిఖీలు నిర్వహించి సిలిండర్ల వినియోగంపై వివరాలు పరిశీలించినున్నట్లు తెలిపారు. నిబంధనలు పాటించని యజమానులకు నోటీసులు జారీ చేస్తామని చెప్పారు.అందరూ గ్యాస్ సిలిండర్ల వినియోగంలో ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని తహసీల్దార్ శ్రీకాంత్ సూచించారు.

## చలో హైదరాబాద్కు బయలుదేరిన అంగన్వాడీ టీచర్లు

### హెల్పర్స్ ముందస్తు అరెస్ట్

**జాజిరెడ్డిగూడెం, మార్చి 16(ప్రభాత వార్త )**



:అంగన్వాడీ టీచర్లు, హెల్పర్స్ సమస్యల పరిష్కారం కోసం హైదరాబాద్లో నిర్వహించనున్న "చలో హైదరాబాద్" కార్యక్రమానికి వెళ్లకుండా పోలీసులు అంగన్వాడీ సిబ్బందిని ముందస్తుగా అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు నిరసన వ్యక్తం చేశారు.అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సమయంలో అంగన్వాడీ సిబ్బంది సమస్యలను పరిష్కరించాలని, రూ.18,000 వేతనం ఇవ్వాలని, ఉద్యోగ విరమణ సమయంలో పెన్షన్ సదుపాయం కల్పించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. అలాగే నూతన విద్యా విధానం (వినిశ2020)ను వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని, ప్రీప్రైమరీ విద్యను అంగన్వాడీ కేంద్రాల్లోనే నిర్వహించాలని కోరుతున్నారు.ఈ నేపథ్యంలో "చలో హైదరాబాద్" కార్యక్రమానికి వెళ్లేందుకు సిద్ధమైన అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి స్టేషన్కు తరలించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ఖమ్మంపాటి ధనలక్ష్మి మ్మ,దాసరి సునంద, జిల్లా నవనీత, సవిత, సరోజ, కలమ్మ, సుశీల, సత్తెమ్మ, సైదమ్మ పాల్గొన్నారు.

## 18న ఉచిత మెగా వైద్య శిబిరం.

**త్రిపురారం,మార్చి 16. ప్రభాతవార్త:.**

త్రిపురారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఈనెల 18న ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు మండల వైద్యాధికారి డాక్టర్ చింతమళ్ళ వనిత అన్నారు. సోమవారం ఆమె మాట్లాడుతూ "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమం 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ వైద్య శిబిరంలో స్త్రీల వైద్య నిపుణులు, జనరల్ మెడిసిన్ ( ఎండి), ఎముకల వైద్యులు, దంత వైద్య నిపుణులు, కంటి వైద్య నిపుణులు, చిన్నపిల్లల వైద్యులు పాల్గొని వారికి వైద్య పరీక్షలు నిర్వహించను న్నట్లు తెలిపారు. ఆమె వెంట సి హెచ్ ఓ మాతంగి వెంకయ్య, సూపర్వైజర్ కమలమ్మ వైద్యారోగ్య సిబ్బంది పుట్టా గోపాల్ రెడ్డి,నళి నీకాంత్ ఉన్నారు. పెద్ద దేవుల పల్లి ప్రాథ మిక ఆరోగ్య కేంద్రం పరిధిలో..... మండల ంలోని పెద్దదేవులపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఈనెల 18న ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు వైద్యాధికారి డాక్టర్ టి.ప్రియాంక తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.



## ముందస్తు వ్యాధి నివారణ టీకాలు వేయించండి

**త్రిపురారం, మార్చి 16. ప్రభాతవార్త:.**

పశువులకు సోకే వివిధ రకాల జబ్బుల నివారణకు ముంద స్తపు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని మండల పశు వైద్యాధికారి డాక్టర్ చందూరి నాగేంద్ర అన్నారు. పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గ్రామాలలో చేపట్టే గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాలో భాగంగా సోమవారం మండలంలోని మాటూరు, లక్ష్మీ మ్మపురం గ్రామాలలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ట్లు తెలిపారు. ఈ సందర్భంగా అంజనపల్లి పశువైద్యులు డాక్టర్ సంకల మద్ధి శశికళతో కలిసి మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి పశువులకు సోకినప్పుడు మూతిలో, కాళ్ల గిట్టల మధ్యలో పుం డ్లు వచ్చి పాడి పశువులు నీ రసించి పాల దిగుబడి తగ్గుతుంది అన్నారు. 19 ఆవులకు 299 గేదెలకు టీకా కరణ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది కృష్ణ, ఎండి అసీం హుస్సేన్, రామ్ కోటి, గోపాలమిత్రలు అశోక్, సైదులు తదితరులున్నారు.

# మండలంలోని చెరువులను సాగు నీటితో నింపాలి..



**మునుగోడు మార్చి 16 ప్రభాత వా**

మ్డండలంలో ఉన్న చెరువులను సాగు నీటితో నింపాలని రైతులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని తహాశీల్దార్ కార్యాలయం బయట రైతులు, మహిళ రైతులు, అఖిలపక్ష నాయకులు బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్ట్ సాగునీటి సాధన కమిటీ అధ్యక్షులు గట్టుపల్లి నర్సిరెడ్డి ఆధ్వర్యంలో పెద్ద మొత్తంలో ధర్నా నిర్వహించారు. అంతకుముందు అంబేద్కర్ చౌరస్తా నుంచి రైతులు భారీ ఎత్తున ర్యాలీగా వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు ప్రాంతం ప్రధానంగా వ్యవసాయ జీవనాధారంగా ఏర్పాటు అయినదని ఒకపక్క ఫ్లోరైడ్ సమస్యతో ప్రజలు బాధపడుతుంటే మరొకపక్క భూగర్భ జలాలు అడుగంటి సాగునీరు లేక వరి పంట పొలాలు ఎండిపోయి రైతులు బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మండలానికి 10 కిలోమీటర్ల దూరంలో ఉన్న బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్ట్ నుంచి కిష్టాపురం చెరువును నింపాలని కోరారు. అక్కడ నుంచి 7ఆర్ కాలువలు నిర్మాణం పూర్తి చేసి మండలంలోని అన్ని గ్రామాల చెరువులకు నీరు అందించి రైతు పొలాలను ఎండిపోకుండా ఆదుకోవాలని అన్నారు. తదనంతరం జిల్లా పాలన, సాగునీటి శాఖ అధికారులకు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి పంపించి సమస్యకు తక్షణమే పరిష్కార మార్గం చూపాలని మండల తహాశీల్దార్ నరేష్ కు రైతులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు గురిజ రామచంద్రం,బోల్గురి నరసింహ, పోలగోని సత్యం, జాజుల అంజయ్య, బూడిద లింగయ్య, పోలగొని సైదులు, గోసుకొండ లింగయ్య, సాగర్ల మల్లేష్, బోయ లింగస్వామి, నెల్లికంటి రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# నేడు కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా



**మర్రిగూడ, మార్చి 16, ప్రభాతవార్త:**

ఆశా వర్కర్లకు కనీసం వేతనం 26,000 ఇవ్వాలని, వారి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా నాయకులు జెర్రిపోతుల ధనుంజయ అన్నారు. సోమవారం మర్రిగూడ మండల కేంద్రంలో సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మండల వైద్యాధికారి శాలినికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించడంలో పాలక ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. ఆశా వర్కర్లు ప్రజలకు సేవ చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని, ఎన్నికల డ్యూటీలు, బిఎల్ఓ డ్యూటీలు వంటి అదనపు పన్నులతో వేధిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే ఆశా వర్కర్ల లెప్రసీ సర్వే బిల్లులు పెండింగ్లో ఉన్నాయని తక్షణమే పెండింగ్ బిల్లులు చెల్లించాలని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మికులకు, రైతులకు, వ్యతిరేకంగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికులకు సమాన పని సమాన వేతనం అమలు చేయాలని ఎన్నికల ముందు ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరిస్తామని చెప్పి పాలక ప్రభుత్వాలు మోసం చేశాయని ఆయన అన్నారు. ఈనెల 20న ఎమ్మెల్యేల ఆఫీస్ వద్దకు వెళ్లి వినతి పత్రాలు, 28న చలో హైదరాబాద్ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ఆశాలు తరలివచ్చి జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మర్రిగూడ సిఐటియు మండల కన్వీనర్ ఏర్పుల పద్మ, లపంగి తబిత, అందుగుల యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# యుద్ధాన్ని వెంటనే ఆపేయాలి..



**చింతపల్లి, మార్చి16, ప్రభాతవార్త:**

ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధం, బిజెపి ప్రభుత్వ విధాన వైఫల్యంతో పెరిగిన గ్యాస్ సిలిండర్ ధరలను వ్యతిరేకిస్తూ చింతపల్లి సెంటర్లో అంబేద్కర్ విగ్రహం ముందు సిపిఐ ఆధ్వర్యంలో సోమవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. దేశవ్యాప్తంగా పెరిగిన ఎల్పిజి గ్యాస్ సిలిండర్ ధరలు, తగ్గిన గ్యాస్ సరఫరాతో ప్రజలు సతమతమవుతున్నారని సిపిఐ నాయకులు అన్నారు. ఈ సందర్భంగా పలువురు సిపిఐ నాయకులు మాట్లాడుతూ ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధం, కేంద్రంలో మోడీ సర్కారు విధాన వైఫల్యాల కారణంగా ఈ సంక్షోభం ఏర్పడిందన్నారు. అత్యంత క్రూరంగా పిల్లలు చదువుకునే పాఠశాలలపై క్షి పణి దాడులు చేసి 165 మంది చదువుకునే అమ్మాయిలు, టీచర్లను పొట్టన పెట్టుకున్నారని అన్నారు. ఇటువంటి చర్యలతో ప్రపంచవ్యాప్తంగా పెట్రోల్ డీజిల్ గ్యాస్ కొరత తీవ్రమైందిని, ఫలితంగా భారతదేశంలో గృహ అవసరాలగ్యాస్ ధరలు 60 కి పెరిగాయన్నారు. మనదేశంలో పెట్రోల్ గ్యాస్ ద్వారా కొరత లేదని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఇస్తున్న ప్రకటనలను అబద్ధమని బయట పరిస్థితి చూస్తే తేలిపోతుందని, గ్యాస్ సరఫరా తగ్గిపోయి ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. ప్రపంచ వర్ధమాన దేశాలకు ఆదర్శంగా నిలిచిన భారతదేశ విదేశాంగ విధానం ఇప్పుడు అమెరికా కనుసైగల్లో నడిచే దుస్థితి ఏర్పడడం అత్యంత విచారకరమని మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ చింతపల్లి మండల కార్యదర్శి పోలే వెంకటయ్య, సహాయ కార్యదర్శి ఉజ్జిని అంజలిరావు, మండల కార్యవర్గసభ్యులు కోడిదాల వెంకటయ్య, షేక్ శంశోద్దీన్, మండల కౌన్సిల్ సభ్యులు జోగు శ్రీరాములు, గుండ్లపల్లి ఇద్ది రాములు, ముదిగొండ లక్ష్మయ్య, ముస్కు వెంకటయ్య, కలకొండ వెంకటయ్య, బాదం మల్లేష్, గండికోట రామకృష్ణ, జక్కుల మల్లేష్, క్రిస్టఫర్, ఆంజనేయులు, వింజమూరి నరసింహ, నల్లగాసు నరసింహ, యాచారం శ్రీశైలం, ఐతపాక సైదులు, యాదయ్య, చేపూరి వెంకటేష్, మల్గం నరసింహ, మెరుగు సత్తయ్య, ఘనిపల్లి రాములు, ఘనిపల్లి జితేంద్ర, ముత్తమ్మ, లక్ష్మమ్మ, ఆదిరాల యశోద,

# ముత్యాలమ్మతల్లి జాతర మహోత్సవం..



**చింతపల్లి, మార్చి16, ప్రభాతవార్త:**

చింతపల్లి మండల పరిధిలోని కుర్మేడు ముత్యాలమ్మ తల్లి జాతర మహోత్సవం సందర్భంగా సోమవారం కార్యక్రమంలో బిఆర్ఎస్‌పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్‌నాయక్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కేతావత్ భీల్యానాయక్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎంతో కన్నులపండువగా నిర్వహించే ఈ జాతర మహోత్సవంలో పాల్గొనడం శుభ పరిణామమని, అమ్మ ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఆనందంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ చెన్నమ్మ లాలయ్య, మాజీ ఎంపిటిసి శ్వేత శ్రీశైలంగౌడ్, అండేకార్ అశోక్, సాగర్ రావు, నాదిరి రమేష్, కేతావత్ కిషన్ నాయక్, బీమయ్య, శ్రీకాంత్, నాదిరి శ్రీశైలం, జైపాల్ నాయక్, మోతిరాం, చిన్ను, తదితరులు పాల్గొన్నారు.




# ప్రభుత్వప్లాట్ల అక్రమ కబ్జాలపై దండోరా

**మర్రిగూడ మార్చి 16 ప్రభాతవార్త**

మండలంలోని ఎరుగండ్లపల్లి గ్రామంలో ప్రభుత్వ ప్లాట్లలో అక్రమ కబ్జాలకు గురై ఇతరులకు అమ్ముకుంటున్న వారిపై చర్యలు తీసుకోబడునని తక్షణం అధికారికంగా గ్రామ పంచాయతీలు నమోదు చేసుకోవాలని సోమవారం రాత్రి గ్రామపంచాయతీ సమక్షంలో దండోరా వేయించారు సర్వే నెంబర్ 724, 725 లలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ ప్లాట్ లలో కొంతమంది అనర్హులు ఆక్రమణకు పాల్పడుతూ నిరుపేదల పట్ల అమానుషంగా వ్యవహరిస్తున్న వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరుతూ గ్రామంలో దండోర వేయించారు

# పలువురిపై కేసు నమోదు

**చండూరు, మార్చి16, ప్రభాతవార్త:**

చండూర్ మున్సిపాలిటీలో ఆదివారం జాగిరి టీ స్టాల్ వద్ద జరిగిన గొడవలో దోటి కిరణ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు బెల్లంకొండ వినయ్, మోగుదాల రవిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు ఎస్ఐ శివకుమార్ తెలిపారు. దాడిలో సంగెపు నరేష్, దోటి శివ, భీమనపల్లి గణేష్, సామ రాజు, దోటి నరేష్ ఇడికూడ మోహన్, చెరుపల్లి వెంకన్నలు గాయపడినట్లు తెలిపారు.

# శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల ఆదాయం



**చండూరు, మార్చి16, ప్రభాతవార్త:**

చండూరు మండలంలో గల తుమ్మలపల్లి శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా వచ్చిన ఆదాయంను సోమవారం లెక్కించారు. మొత్తం రూ.18,08,120 వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి అంబటి నాగిరెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ కొబ్బరికాయల వేలం ద్వారా రూ.4,50,000, లడ్డు, పులిహోర ద్వారా 3,60వేల రూపాయలు, కొబ్బరి చిప్పల సేకరణ ద్వారా 65వేలు, ఫోటోలు తీయడం ద్వారా రూ.18,500లతోపాటు పూజా టికెట్ల ద్వారా 2,16,198 రూపాయలు. హుండీల ద్వారా రూ.2,81,248, స్వామి వారి కళ్యాణం కట్నాల ద్వారా రూ.2,10 ,447, స్వామివారి రథోత్సవం కట్నాల ద్వారా 2,06,727 రూపాయలు, మొత్తం కలిపి బ్రహ్మోత్సవాల ద్వారా 18,08,120. రూపాయలు వచ్చినట్లు తెలిపారు. మిశ్రమ వెండి, మిశ్రమ బంగారం రావడంతో తిరిగి హుండీలో వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీరామలింగేశ్వరస్వామి దేవాలయ కమిటీ చైర్మన్ గుండ్రెడ్డి రమ్య రామలింగారెడ్డి, తుమ్మలపల్లి గ్రామ సర్పంచ్ బోయపల్లి రాజేష్‌గౌడ్, ఆలయ ఇన్స్పెక్టర్ బి సుమతి, గ్రామ ఉపసర్పంచ్ కురుపాటి నిర్మల లక్ష్మణ్, జిపిఓ ఎస్.కె రిజ్విన్ బాబు, పంచాయతీ కార్యదర్శి ఎన్ కిరణ్ కుమార్, ఏఎస్ఐ వెంకన్న, ఆలయ ధర్మకర్తలు బోయపల్లి రాములు గౌడ్, కురుపాటి వెంకటమ్మ ముత్తయ్య, జిల్లా నరసింహ, కారువంగ తిరుపతయ్య శర్మ, కారువంగ నరసింహశర్మ, శంకర్‌శర్మ, గిరి ప్రసాద్‌శర్మ, బోయపల్లి యాదయ్య, గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్లు ఎస్.రామలింగయ్య, కే.శ్రీనివాసరావు, బి పరమేశ, కే శంకర్, సంధ్యారాణి, కే.అనుష సురేష్, పోలోజు సత్యనారాయణచారి, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

# నీటి ఎద్దడి నివారణకు చర్యలు

**మర్రిగూడ మార్చి 16 ప్రభాతవా ర్త**



వేసవిని దృష్టిలో ఉంచుకొని నీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని రాంరెడ్డిపల్లి సర్పంచ్ లపంగి నరసింహ అన్నారు సోమవారం గ్రామపంచాయతీ వద్ద గ్రామ సభ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్రాగు నీటితో పాటు స్థానిక నీటిని సైతం పొదుపుగా వాడుకోవాలని సూచించారు నేటి నీటి పొదుపే రేపటి భవిష్యత్ కార్యాచరణకు ముందు చూపవుతుందన్నారు నీటి వినియోగంలో ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నజీరా వార్డు మెంబర్లు గ్రామస్తులు పాల్గొన్నారు

# చోదకా... జర జాగ్రత్త...రంబుల్ స్ట్రిప్స్‌పై వాహనదారుల ఆందోళన

## ప్రమాదాలను తగ్గించేందుకే రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు

## గీతలపై వెళ్లేటప్పుడు బలమైన ప్రకంపనలతో

## వాహనదారులకు ఇబ్బందులు

**చిట్యాల రూరల్, మార్చి 16, ప్రభాతవార్త : హైదరాబాద్ - విజయవాడ జాతీయ రహదారి-65పై అధిక వేగంతో వాహనాలు దూసుకెళ్లడం వల్ల తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో వాహనదారుల వేగాన్ని నియంత్రించేందుకు జాతీయ రహదారి 65పై ఇటీవల రోడ్డుపై అక్కడక్కడా రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేశారు. ముఖ్యంగా యూ టర్న్‌ల వద్ద, ఫ్లైఓవర్ వంతెనల ప్రారంభ ప్రాంతాల్లో, అలాగే ప్రమాదాలు జరిగే అవకాశమున్న ప్రాంతాల్లో వీటిని ఎక్కువగా ఏర్పాటు చేశారు.**





### రంబుల్ స్ట్రిప్ ఉద్దేశ్యమిదే...

వాహన చోదకులు నిద్రమత్తులో లేదా పరధ్యానంగా ఉన్నప్పుడు వారిని అప్రమత్తం చేయడానికి రహదారిపై ఏర్పాటు చేసే గీతలను రంబుల్ స్ట్రిప్స్ అంటారు. వాహనం వీటి మీదుగా వెళ్లేటప్పుడు శబ్దం, ప్రకంపనలు ఏర్పడి చోదకులు తమ వాహనం లైన్ దాటి పక్కకు వెళ్తుందని వెంటనే అప్రమత్తం చేస్తుంది. దీంతో వాహనాల అధిక వేగం తగ్గి ప్రమాదాలు తగ్గే అవకాశం ఉంటుంది. వర్షం లేదా రాత్రి సమయంలో కూడా రహదారి గుర్తించడానికి ఇవి సహాయపడతాయి. అందుకే కూడళ్లు, యూ టర్న్‌లు, ప్రజలు రహదారి దాటే ప్రాంతాలు, రద్దీ ప్రాంతాల్లో వీటిని ఏర్పాటు చేశారు.

### బలంగా కంపిస్తున్న వాహనాలు..

### వాహనదారులకు ఇక్కట్లు..

వీటి ఉద్దేశం మంచిదే అయినా వాహనదారులకు పలు ఇబ్బందులు ఎదురవుతున్నాయని పలువురు అంటున్నారు. గీతలపై వాహనం వెళ్లేటప్పుడు ఎక్కువ శబ్దం రావడంతో పాటు బలమైన ప్రకంపనలు ఏర్పడుతున్నాయని చెబుతున్నారు. దీంతో వాహనాల భాగాలు దెబ్బతినే ప్రమాదం ఉండటంతో పాటు త్వరగా మరమ్మతులకు వచ్చే పరిస్థితి ఉందని వాహన మెకానిక్‌లు తెలిపారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. అలాగే వీటివల్ల వాహనదారులకు వెన్నెముక సమస్యలు, నడుంనొప్పి, భుజాలు, ఒళ్లు నొప్పులు వంటి సమస్యలు వస్తున్నాయని వాపోతున్నారు. కొన్ని సందర్భాలలో వాహనాలు ఊగిసలాడుతూ అదుపు తప్పే పరిస్థితులు ఏర్పడుతున్నాయని చెబుతున్నారు. ఏదేమైనా రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేయడం మంచిదే అయినప్పటికీ వాటి ఎత్తును కొంత తగ్గించాలని ఎన్‌హెచ్‌ఏఐ అధికారులను వాహనదారులు కోరుతున్నారు.

### రంబుల్ స్ట్రిప్స్ ఎత్తును కొంత తగ్గించాలి

**బత్తుల మల్లేష్ గౌడ్ వాహనదారుడు, గుండ్రాంపల్లి**



రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేయడం వల్ల రహదారి ప్రమాదాలు తగ్గే అవకాశం ఉంది. అయితే కొన్ని చోట్ల వాటి ఎత్తు ఎక్కువగా ఉండటంతో వాహనాలు వెళ్లేటప్పుడు తీవ్ర ప్రకంపనలు వస్తున్నాయి. ముఖ్యంగా ద్విచక్ర వాహన దారులకు అసౌకర్యం కలుగుతుంది. వాటి ఎత్తును కొంత తగ్గించి సరిచేస్తే ప్రమాదాలను నివారించడంతో పాటు వాహన దారులకు కూడా ఇబ్బందులు తగ్గించే అవకాశం ఉంటుంది. ఈవిషయంపై ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.

# ఐదవ రోజు కొనసాగుతున్న నకిరేకల్ మార్కెట్ కమిటీ దడువాయి మహాధర్నా

**నకిరేకల్ ప్రభాతవార్త మార్చి 16**



నకిరేకల్ మార్కెట్లో పని కల్పించాలని కోరుతూ దడువాయి కార్మిక సంఘం ఆధ్వర్యంలో 5వ రోజు ధర్నా నిర్వహిస్తున్నారు. వ్యవసాయ మార్కెట్లో పని లేక కొన్నాళ్లుగా రోడ్డున పడుతున్న దడువాయి కార్మికులు నిమ్మ మార్కెట్లో దడువాయలు చేయవలసిన పని ప్రైవేటు వ్యక్తులతో చేయిస్తున్నారు మార్కెటింగ్ యాక్ట్ 1963 బై 1969 మరియు బైలాన్ నెంబర్ 33/3 రూల్ నెంబర్ 57 ప్రకారం లైసెన్స్ కలిగి ఉన్న దడువాయి మార్కెట్లో జరిగే క్రయవిక్రయాలు దగ్గరుండి తూకం వేసి తక్కు పట్టి రాసి ఇటు రైతుకు అటు కమిషన్ దారులకు న్యాయం చేస్తూ మార్కెట్ ఆదాయం పెంచడంలో వారధిగా ఉంటున్న మాకు ఉపాధి లేకుండా చేస్తున్నారు కాబట్టి నిమ్మకాయ మార్కెట్లో పని కల్పించాలని మరియు అదే విధంగా యాసింగ్ వానకాలం పిఏసిఎస్ లో ఐకెపిలో కొనుగోలు చేస్తున్న బయటి సెంటర్లో కూడా అవకాశం కల్పించవలసిందిగా స్థానిక ఎమ్మెల్యే ని మరియు మార్కెట్ కమిటీ చైర్మన్ మార్కెట్ కార్యదర్శి అధికారులకు విన్నవించుకుంటున్నాము న్యాయమైన మా యొక్క సమస్యను పరిష్కరించే వరకు మహాధర్నా కొనసాగిస్తాము ఈ ధర్నాకు మద్దతు తెలిపిన బొజ్జ చిన్న వెంకులు సిపిఎం జిల్లా నాయకులు. రాచకొండ వెంకన్న సిపిఎం జిల్లా నాయకులు. ఒంటెపాక వెంకటేశ్వర్లు సిఐటియు జిల్లా నాయకులు. మర్రి వెంకటయ్య ఎక్స్ ఎంపీపీ నకిరేకల్. ఒంటె పాక కృష్ణ కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు. ఏర్పుల తాజేశ్వర్ సిపిఎం నాయకులు .బండమీది ఎల్లయ్య సిపిఎం నాయకులు. మార్కెట్ కమిటీ దడువాయి అధ్యక్షులు వి. లక్ష్మయ్య. ఉపాధ్యక్షులు ఎం నరసింహ. కోశాధికారి కే .వెంకన్న. సభ్యులు శంకరయ్య సిహెచ్. వెంకన్న ఎం వెంకన్న. వి పాండు. ఎస్ ధీరజ్ .ఆర్ కృష్ణ. వి సైదులు. జి. ఐలయ్య జి శంకర్ .కే .వెంకన్న జి యాదగిరి .వి రవి .తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తికి ఘన స్వాగతం

**నార్కట్‌పల్లి, ప్రభాతవార్త మార్చి 16**

తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నగేష్ భీంపాక ను నార్కట్‌పల్లి మండల తహసీల్దార్ (ఎంఆర్ఓ) ఎల్. వెంకటేశ్వరరావు మర్యాదపూర్వకంగా స్వాగతించారు. సోమవారం నార్కట్‌పల్లి పరిధిలోని వివేరా హోటల్ వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో న్యాయమూర్తిని కలుసుకుని పుష్పగుచ్ఛం అందించి ఆత్మీయంగా ఆహ్వానించారు. భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయాన్ని సందర్శించడానికి వెళ్తున్న న్యాయమూర్తి దంపతులకు నార్కట్పల్లి వివేరా హోటల్లో ఘన స్వాగతం లభించింది. వారు అక్కడే కొంతసేపు బస చేశారు. ఈ సందర్భంగా న్యాయ మూర్తి ప్రాంతీయ విషయాలపై అధికారులతో స్వల్పంగా చర్చించారు. కార్యక్రమంలో చిట్యాల సిఐ నాగరాజు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ కె.వి తరుణ్,




న్యాయస్థాన సిబ్బంది, స్థానిక అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




# ఆలయ నిర్మాణానికి రూ.50వేల విరాళం

**నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 16**



చిన్న నారాయణపురం గ్రామ సమీపంలోని గుట్టపై మూడు గుండ్ల మధ్య స్వయంభుగా వెలిసి భక్తుల కోరికలను తీర్చుతూ కొలువుదీరిన శ్రీ శంభు లింగేశ్వర స్వామి వారి దేవాలయ నిర్మాణానికి భక్తులు ఉదారంగా విరాళం అందించారు. నార్కట్‌పల్లి వాస్తవ్యులు అన్నదమ్ములు బాణాల సత్తిరెడ్డి, మాధవరెడ్డి, భాస్కర్ రెడ్డి లు తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థంగా స్వామివారి దేవాలయ నిర్మాణానికి తమ వంతు సహాయంగా రూ.50,000 విరాళాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా దేవాలయ నిర్మాణానికి సహకరించిన దాతలు మరియు వారి కుటుంబ సభ్యులకు దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, ఆలయ అర్చకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. భక్తుల సహకారంతో ఆలయ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని వారు తెలిపారు.

# ఎస్ఎఫ్ఐ బహిరంగ సభ పోస్టర్ ఆవిష్కరణ..

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త మార్చి 16**



ఈనెల 17న భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో జరగనున్న తెలంగాణ రాష్ట్ర యూనివర్సిటీల కన్వెన్షన్ బహిరంగ సభకు సంబంధించిన పోస్టర్‌ను మహాత్మా గాంధీ యూనివర్సిటీలో ఎస్ఎఫ్ఐ నాయకులు కరీమ్ రవికుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల హక్కుల సాధన కోసం ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాటం చేస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం మరియు వాటి పరిష్కారం కోసం పోరాటాన్ని బలపరచడమే ఈ కన్వెన్షన్ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలోని అనేక విశ్వ విద్యాలయాల్లో విద్యా వ్యవస్థ పలు సమస్యలతో సతమత మవుతోందని ఆయన అన్నారు. ఫీజుల పెంపు, హాస్టల్ సౌకర్యాల లోపం, మెస్ చార్జీల పెరుగుదల, ఖాళీగా ఉన్న బోధనా సిబ్బంది పోస్టులు, సరైన గ్రంథాలయాలు మరియు ప్రయోగశాలల లేమి వంటి సమస్యలు విద్యార్థులను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయని చెప్పారు. ఈ సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఉన్నత విద్యా వ్యవస్థను బలోపేతం చేయడం, పేద మరియు మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం విద్యార్థి సంఘాలు ఐక్యంగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మార్చి 17న నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర యూనివర్సిటీల కన్వెన్షన్ బహిరంగ సభకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. విద్యార్థుల ఐక్యతతోనే సమస్యలకు శాశ్వత పరిష్కారం సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ యూనివర్సిటీ నాయకులు సంపత్ సౌమ్య అమూల్య స్వాతిక తదితరులు పాల్గొన్నారు మరియు విద్యార్థులు పాల్గొని బహిరంగ సభను విజయవంతం చేయాలని సంకల్పం వ్యక్తం చేశారు.

# దివ్యాంగులు, వృద్ధులకు ప్రతి నెల చివరి శనివారం ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమం

మార్చి 28 నుండి ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమం ప్రారంభిస్తున్నాం

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త మార్చి 16** ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో కలిసి ప్రజల వద్ద నుండి పిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ తర్వాత జిల్లా అధికారులతో వివిధ అంశాల పై జిల్లా అధికారుల సమీక్షించారు. అభివృద్ధి కార్యక్రమాలను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ముందుకు వెళ్లాలని, ఈ వారంలో సామూహిక ఇందిరమ్మ గృహప్రవేశాలకు చర్యలు తీసుకోవాలని, ఉపాధి హామీ పథకం కింద ఇంకా మొదలు పెట్టని పనులపై నివేదిక సమర్పించాలి, వైద్య ఆరోగ్య శాఖ ద్వారా ఆసుపత్రులు, స్కానింగ్ సెంటర్లు రెగ్యులర్గా తనిఖీలు నిర్వహించి నివేదిక సమర్పించాలని, పదవ తరగతి పరీక్షలు సవ్యంగా జరిగేలా మండల ప్రత్యేక అధికారులు చూడాలి. రంజాన్ నేపథ్యంలో ప్రభుత్వం తరపున రంజాన్ తోఫాల పంపిణీ, ఇఫ్తార్ ఏర్పాటుకు సంబంధిత శాసనసభ్యుల సమ్మతి తో ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ నెల 22, 23 తర్వాత రబీ ధాన్యం కొనుగోలుకు చర్యలు తీసుకుంటున్నందున మిల్లుల టాగింగ్ ,గ్రామ పంచాయతీల వారీగా ఏర్పాటు చేసే ధాన్యం కొనుగోలు కేంద్రాలను మరోసారి పరి శీలించి ఏర్పాట్లకు చర్యలు తీసుకోవాలన్నారు. జనవరి, ఫిబ్రవరి మాసాలలో మండల ప్రత్యేక అధికారులు హాస్టళ్ల తనిఖీ సందర్భంగా గుర్తించినఅంశాలన్నింటిని నివేదిక సమర్పించాలన్నారు. ప్రజా పాలన ప్రగతిప్రణాళిక అమలులో భాగంగా ఈనెల 6 నుండి 15 వరకు పరిశుభ్రత ,ఫైళ్ల పరిష్కారం చేయడం జరిగిందని, ఇందుకు సంబంధించి జిల్లా అధికారులందరూ వివరాలను స్ప్రెడ్ షీట్లో నివేదిక సమర్పించాలన్నారు. ఏప్రిల్ 2 న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభ నిర్వహించనున్న దృష్ట్యా ప్రతి అధికారి వారి శాఖ ద్వారా అమలు చేస్తున్న పథకాలకు సంబంధించి గ్రామపంచాయతీ వారిగా లబ్ధి పొందిన లబ్ధిదారుల వివరాలను



ఎంపీడీవోలకు నివేదికలను సమర్పించాలని,ఈ నివేదికలను గ్రామసభలలో చదివి వినిపించాలని ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్లు బయో మైనింగుకు చర్యలు తీసుకోవాలని, బయో మైనింగ్ కింద పనులు ప్రారంభించేందుకు ఇది వరకే ఏజెన్సీలను నిర్ణయించడం జరిగిందని, ఏజెన్సీలకు అవసరమైన స్థలం, నీరు, ఇతర సదుపాయాలను ఈ వారంలోగా కల్పించాలన్నారు. నగర అభివృద్ధికి గతంలో ప్రభుత్వం ప్రతి మున్సిపాలిటీ 15 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, ఇందుకు సంబంధించి పనుల వారిగా టెండర్లు పిలిచి పనులు ప్రారంభమయ్యేలా చూడాలన్నారు. అన్ని శాఖల అధికారులు ఈ వేస్ట్ కింద తీసివేసిన ఈ వేస్ట్ వివరాలను, అలాగే ఫైల్ మేనేజ్మెంట్ కు సంబంధించి క్లోజ్ చేసిన ఫైళ్ల నివేదిక ఇవ్వాలన్నారు.ఈ సోమవారం రెవెన్యూకు 60 ఫిర్యా దులు జిల్లా అధికారులు 45 ఫిర్యాదులు వచ్చాయి మిర్యాల గూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, దేవరకొండ, చండూరు ఆర్డీవోలు రమణారెడ్డి, శ్రీదేవి, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించారు.

# కేజీబీవీ సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం రాజశేఖర్ రెడ్డి






**నల్గొండ టౌన్ ఫిబ్రవరి 16 ప్రభాత వార్త:** తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కేజీబీవీ, సమగ్ర శిక్ష విఆర్ఎస్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికై మూడు దశల పోరాటంలో భాగంగా సోమవారం నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం. రాజశేఖర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ.. వారి ఆవేదనను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడానికి టియస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో 3 దశల ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించి నోటీసు ఇవ్వడం జరిగిందని అన్నారు. దానిలో భాగంగా మొదటి దశగా పాఠశాలలో భోజన విరామ సమయంలో నిరసనలు తెలియజేశామన్నారు. అయినప్పటికీ ప్రభుత్వం నుండి స్పందన లేక పోవుటచే నేడు జిల్లా కేంద్రాల్లో నిరసనలు తెలియజేసి ఈ మెమోరాండాన్ని కలెక్టర్ సమర్పిస్తున్నాము. కావున ఇప్పటికైన ప్రభుత్వం సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతున్నాము తెలిపారు. రాష్ట్ర కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం మాట్లాడుతూ.. సుప్రీంకోర్టు తీర్పు మేరకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాల్సి ఉన్న కేజీబీవీ సమగ్ర శిక్ష ఉద్యోగులతో వెట్టిచాకిరి చేయిస్తూ కనీస వేతనం కూడా ఇవ్వడం లేదని అన్నారు. కేర్ టేకర్లను నియమించకుండా అన్ని పనులు బోధించే వారి తోనే చేపిస్తున్నారు. దీనివల్ల బోధన కుంటుపడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పూర్వ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి శాసనమండలిలో పలుసార్లు కేజీబీవీ, సమగ్ర శిక్ష విఆర్ఎస్ ఉద్యోగుల సమస్యలను ప్రస్తావించగా ప్రభుత్వం సానుకూలంగా స్పందించి సమస్య పరిష్కారానికి హామీ ఇచ్చినప్పటికీ ఇప్పుడు నెరవేర్చడం లేదని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర కోశాధికారి ఎడ్ల సైదులు జిల్లా ఉపాధ్యక్షులు నర్రా శేఖర్ రెడ్డి జిల్లా కార్యదర్శులు గేర నరసిం, నలపరాజు వెంకన్న, కొమ్రరాజు సైదులు, కేజీబీవీ జిల్లా కన్వీనర్ సుశీల, సీఆర్పిల సంఘం జిల్లా అధ్యక్షుడు కృష్ణ, మధుసూదన్, రవీందర్, రవీందర్ బాబు వివిధ మండలాల బాధ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అమెరికా సామ్రాజ్యవాదం నశించాలి

## సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు : పల్లా నరసింహారెడ్డి.

**దేవరకొండ,మార్చి 16, ప్రభాత వార్త :** అమెరికా సామ్రాజ్యవాదం నశించాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహారెడ్డి అన్నారు. ఇరాన్ పై అమెరికా,ఇజ్రాయిల్ యుద్ధాన్ని వ్యతిరేకిస్తూ దేవరకొండ పట్టణంలో సిపిఐ ఆధ్వర్యంలో సోమవారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లా నరసింహారెడ్డి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా పెరిగిన ఎల్పిజి గ్యాస్ సిలిండర్ ధరలు, తగ్గిన గ్యాస్ సరఫరాతో ప్రజలు సతమతమవుతుంటే, ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధం కేంద్రంలో మోడీ సర్కార్ విధాన వైఫల్యాలే కారణం అని అన్నారు. ఇరాన్ తమపై దాడి చేయకుండా ముందస్తు దాడి చేస్తున్నామనే పొంతన లేని సాకుతో ఇజ్రాయిల్, ఇరాన్ నాయకత్వాన్ని మార్చాలని కుటిల నీతితో అమెరికా ఆ దేశం పై ఫిబ్రవరి 28న ఇరాన్ దేశంపై బాంబుల వర్షం కురిపించి అత్యంత క్రూరంగా పిల్లలు చదువుకునే పాఠశాలలపై దాడులు చేసి 165 మంది అమ్మాయిలు, టీచర్లను పొట్టన పెట్టుకున్నారని మండిపడ్డారు. అదిపత్యం కోసం డోనాల్డ్ ట్రంప్ నాయకత్వంలో అమెరికా అంతర్జాతీయ చట్టాలను, దేశాల సార్వభౌమాధికారాలను, ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తుందని తెలిపారు, ఐక్యరాజ్యసమితిని నిర్వీర్యం చేసి అడ్డగోలుగా ఇతర దేశాలపై యుద్ధాలకు కాలు దువ్వుతోందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి సుదర్శన్ రెడ్డి, సహాయ కార్యదర్శి నూనె రామస్వామి, పట్టణ కార్యదర్శి వలమల్ల ఆంజనేయులు, మండల కార్యవర్గ సభ్యులు పల్లా రంగారెడ్డి, నీల వెంకటయ్య, కిన్నెర యాదయ్య, జూలూరి జ్యోతిబస్, జక్క మాధవరెడ్డి, ఎండి మైనోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.







# ప్రజా సమస్యల ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త మార్చి 16




నల్గొండ జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పోలీస్ గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ప్రజల వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన సుమారు 30 మంది బాధితులు తమ సమస్యలను జిల్లా ఎస్పీకి ప్రత్యక్షంగా వివరించారు.గ్రీవెన్స్ డే సందర్భంగా భూ వివాదాలు, కుటుంబ కలహాలు, ఆస్తి తగాదాలు, మోసాలకు సంబంధించిన ఫిర్యాదులు సహా పలు అంశాలపై ప్రజలు వినతిపత్రాలు సమర్పించారు. ప్రజలు తెలిపిన సమస్యలను జిల్లా ఎస్పీ విని, సంబంధిత పోలీస్ అధికారులకు వెంటనే పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు న్యాయం జరిగే విధంగా ప్రతి ఫిర్యాదును సమగ్రంగా విచారించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు సూచించారు. పోలీస్ శాఖ ప్రజలకు మరింత చేరువ కావాలనే ఉద్దేశంతో ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ గ్రీవెన్స్ డే నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

# నల్లగొండ అర్బన్ రెసిడెన్షియల్ బోయవాడ పాఠశాలలో చెట్లు నరికివేత

నల్గొండ టౌన్ ఫిబ్రవరి 16 ప్రభాత వార్త:





పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అని బడిలో చదువుకున్నాం కాని ఇప్పుడు అదే బడులలో ఆదివారం చూసి యదేచ్ఛగా చెట్లను నరికి వేసిన తీరు విస్మయానికి గురిచేస్తుంది. నల్గొండ పట్టణంలోని అర్బన్ రెసిడెన్షియల్ బోయవాడ పాఠశాలలో ఆదివారం చెట్లు నరికేసిన వైనం బయటపడింది. పాఠశాల స్పెషల్ ఆఫీసర్ ను ప్రశ్నించగా తమ ప్రమేయం లేకుండానే ఇది జరిగిందని వివరణ ఇచ్చారు.స్కూల్ ఆవరణలో పిల్లలకు నిల్వ నీడ లేకుండా చేశారని వంట మాస్టర్ ఆవేదన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకొని ఫారెస్ట్ అధికారులు పాఠశాలకు చేరుకొని విచారణ చేపట్టి చెట్ల మొదల్లో చెట్లు చనిపోవడానికి మందు చల్లినట్టు ఆనవాళ్ల సేకరించారు.స్కూల్ లో భోజనం ఏర్పాటుకు నీడ లేక తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నామని స్కూల్ వంట మాస్టర్ ఆవేదన వ్యక్తం చేశారు.త్రాగు నీరు ఎండకి వేడెక్కి పిల్లలు తాగలేకపోతున్నారని అన్నారు.పూర్తి విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల నాయకుల డిమాండ్ చేస్తున్నారు.

## నేర రహిత సమాజ స్థాపనే లక్ష్యం

**బీబీనగర్, మార్చి 16 ప్రభాతవార్త:**

నేర రహిత సమాజం కోసం ప్రతి గ్రామంలో మతపరమైన ప్రదేశాలు, ఇతర కీలక ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, ఒక్క సీసీ కెమెరా 100 మందితో సమానమని, నేర రహిత సమాజ స్థాపనే లక్ష్యమని డి.ఎస్.పి రవీందర్ సర్పంచులకు సూచించారు. మండల కేంద్రంలో సర్పంచులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేర రహిత సమాజాన్ని నిర్మించే లక్ష్యంతో ముందుకు సాగాలని అన్నారు. తమ గ్రామాల్లోని సంఘ విద్రోహ శక్తులు, అల్లరి మూకల గురించి ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని తెలిపారు. నిఘా వ్యవస్థను కాపాడటానికి పోలీసులు ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. సీసీ కెమెరాల వల్ల ఎన్నో ఉపయోగాలు




ఉన్నాయని అన్నారు. సానుకూలంగా స్పందించిన సర్పంచులు తమ గ్రామాల్లో సిసి కెమెరాలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ఎంపీడీవో వై. శ్రీనివాస్ రెడ్డి, సీఐ ఎం. ప్రభాకర్ రెడ్డి, ఎస్ఐ ఎన్. రమేష్ సర్పంచులు పంజాల శ్రీనివాస్ గౌడ్, బొర్ర రమేష్, దండెం అనిత ప్రభాకర్, కొమిరే శ్రీకాంత్, నకిర్త హేమలత గణేష్ ముదిరాజ్, ఉపసర్పంచులు గోలి నర్సింహారెడ్డి, మొరుగాడి చంద్రమోళి గౌడ్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ భ్రమరాంబ, కేతమ్మ మల్లికార్జున స్వామిల కళ్యాణం

**బీబీనగర్, మార్చి 16 ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని బ్రాహ్మణపల్లి రోడ్డులో గల మల్లన్న దేవాలయంలో సోమవారం శ్రీ భ్రమరాంబ కేతమ్మ మల్లికార్జున స్వామి, ఎల్లమ్మ మునిరాజ్ కళ్యాణ మహోత్సవం ఆలయ కమిటీ అంగరంగ వైభవంగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి, సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్ లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాజీ ఎంపీపీ, జడ్పిటిసి గోలి ప్రణీత పింగల్ రెడ్డి ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి అక్బర్, మాజీ ఎంపిటిసి గోలి నరేందర్ రెడ్డి, కాసుల సత్యనారాయణ గౌడ్, కాసుల ఆంజనేయులు గౌడ్, ఉప సర్పంచ్ గోలి నర్సింహారెడ్డి, వార్డు సభ్యులు ఆకుల రాజ్యలక్ష్మి రవీందర్, కాసుల వరలక్ష్మి మహేష్ గౌడ్, పంజాల ప్రవీణ్ గౌడ్, పాశం కవిత మైపాల్, రోడ్డ యమున, మంగ అశోక్,



కట్ట వినోద్, సోమ శివకుమార్, నెల్లుట్ల శ్రీశైలం, పిట్టల శ్యామల శ్రీనివాస్ ముదిరాజ్, బుర్రి సుదర్శన్, సన్నిబోయిన ప్రసాద్, వీరేశం, మల్లేష్, పింగల్ అన్న సేవాదళ్ గౌరవ అధ్యక్షులు కాసుల రఘునందన్ గౌడ్, అధ్యక్షులు ఎండి. మోహిన్, తుమ్మల నరసింహారెడ్డి, దేవరుప్పుల శ్రీధర్, ఓవల్ దాస్ మహేష్, ఉప్పలంచి శ్రీకాంత్ గౌడ్, పంజాల వేణు గౌడ్, సదానంద గౌడ్, బింగి చంద్రశేఖర్, పొట్ట శరత్, ఎండి జాంగిర్, మనోజ్, ఆకుల భరత్ కుమార్, నితిన్, ఊటుకూరు నాని తదితరులు పాల్గొన్నారు.

## రుద్రవెల్లి మూసీ బ్రిడ్జికి రాష్ట్ర బడ్జెట్ లో నిధులు కేటాయించాలి

**బీబీనగర్, మార్చి 16 ప్రభాతవార్త:**

దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న రుద్రవెల్లి మూసీ బ్రిడ్జికి రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో నిధులు కేటాయించి బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తిచేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ భగత్ కు సిపిఎం నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పనులు చేపట్టి అర్ధాంతరంగా వదిలేసిన మూసీ బ్రిడ్జి నిర్మాణం పనులు పూర్తి చేయుటకు అధికారంలోకి వచ్చి మూడవ బడ్జెట్ ప్రవేశపెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం కావలసిన నిధులు కేటాయించాలని అన్నారు. హైదరాబాద్ లో తేలికపాటి వర్షాలు పడితే చాలు బీబీనగర్ నుండి పోచంపల్లికి వెళ్లేందుకు రాకపోకలు బంద్ అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రహదారి బంద్



కావడంతో చుట్టూ తిరిగి తమ గమ్యస్థానాలకు చేరుకోవాల్సి వస్తుందని అన్నారు. ప్రజల రవాణా సౌకర్యార్థం కోసం తక్షణమే బడ్జెట్ లో నిధులు కేటాయించి మూసీ బ్రిడ్జి పనులను పూర్తి చేసి ఈ ప్రాంత ప్రజల అవస్థలను తీర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే, ఎంపీలు బాధ్యత వహించి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి నిధులు కేటాయింపచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బండారు శ్రవణ్ కుమార్, నాయకులు లోకదాసు పవన్, కుమ్మరి మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## రామన్నపేట ప్రభుత్వాసుపత్రిని 100 పడకల స్థాయికి పెంచాలి

**రామన్నపేట, మార్చి 16ప్రభాతవార్త:**

రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రి 100 పడకలకు పెంచి 40 కోట్ల తో బడ్జెట్ అసెంబ్లీ సమావేశంలో విడుదల చేయాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న నిరవధిక నిరాహార దీక్షకు పూనుకున్న మండల కమిటీ సభ్యులను ఆంజనేయులు పూలమాలలు వేసి వారి దీక్షకు మద్దతుగా సోమవారం ఒకరోజు సంఘీభావం లో పాల్గొన్నారు .ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ సభ్యుడు గాజుల ఆంజనేయులు జిల్లా ఉపాధ్యక్షుడు బావండ్లపల్లి బాలరాజు మాట్లాడుతూ ప్రతిరోజు రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి 400 మంది ఒపి ద్వారా వైద్యం కోసం వచ్చేవారు 30 పడకల ఆసుపత్రి ఉండడం వలన వారికి వైద్యము అందడం లేదని, ప్రతి విషయాన్నికి నల్లగొండకు, హైదరాబాదుకు రాస్తున్నారు కావున ప్రభుత్వం ఆలోచించి బడ్జెట్లో 40 కోట్లు



కేటాయించి ఆస్పత్రిని 100 పడకలుగా పెంచి డాక్టర్లను నియమించాలని డిమాండ్ చేశారు నిరాహార దీక్ష చేస్తున్న సిపిఎం మండల కమిటీ సభ్యులకు మద్దతు తెలుపుతూ కల్లుగీత కార్మిక సంఘం సభ్యులు పూర్తిగా దీక్షలు విజయవంతం కావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ అధ్యక్షుడు కునూరు మల్లేశం, కోశాధికారి మునుకుంట్ల లెనిన్, పల్లె సత్యం, తోర్పునూరిశ్రీనివాస్ ,గుండాల ప్రసాద్ ,కునూరు గణేష్అంతటి సత్తయ్య, బావండ్లపల్లి సత్యం ,అంతటి నరసింహ ,తాళ్లపల్లి జితేందర్ ,గుడిసె మల్లేశం ,గంగాదేవి ఆంజనేయులు పాల్గొన్నారు

## ప్రజా వైద్యం పట్ల ప్రభుత్వ నిరక్ష్యం తగదు

**రామన్నపేట, మార్చి 16 ప్రభాతవా**

రామన్నపేట ప్రభుత్వాసుపత్రిని వంద పడకలుగా మార్చి అసెంబ్లీ సమావేశాల్లో 40 కోట్లు నిధుల కేటాయించి పరిసర ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండీ జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం మండల కమిటి ఆధ్వర్యంలో నిర్వహించిన నిరవధిక నిరాహార దీక్షలు సోమవారం స్థానిక ప్రభుత్వాసుపత్రి ఎదుట ప్రారంభించారు.ఈ ప్రభుత్వాసుపత్రి ప్రధమ చికిత్స, పోస్టుమార్టంలకే పరిమితమైంది తప్ప పేదలకు వైద్యం ఉండడం లేదని వాపోయారు. ప్రతిరోజు 400 మంది అవుట్ పేషెంట్లు వైద్యం కోసం వస్తారని, రోగుల సంఖ్యకు అనుగుణంగా డాక్టర్లు లేకపోవడంతో ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించాల్సి వస్తుందని, పరిసర ప్రాంత ప్రజలకు వైద్యం అందని ద్రాక్షలా మారింది ఆక్షేపించారు..సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వనం



ఉపేందర్, బల్గూరి అంజయ్య మండల కార్యదర్శి వర్గ సభ్యులు బోయిని ఆనంద్,కల్లూరి నగేష్, జంపాల అండాలు మండల నాయకులు గన్నేబోయిన విజయభాస్కర్,నీల అయిలయ్య, ఎండీ రషీద్,గాదె నరేందర్, ఆవనగంటి నగేష్, బొడిగె రజిత, తొలుపునూరి శ్రీనివాస్,మేడి గణేష్, శాఖ కార్యదర్శులు మునికుంట్ల లెనిన్,తాళ్లపల్లి జితేందర్, పులిబిక్షం, గుండాల ప్రసాద్, గోగు లింగస్వామి, కొమ్ము అంజమ్మ,కూనూరు మల్లేశం,గన్నేబోయిన శ్రీనివాస్, ఆవనగంటి రవీందర్




## యుద్ధం వల్ల ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం

**మోత్కూర్, మార్చి 16 ప్రభాతవార్త:**



ప్రపంచంలో జరుగుతున్న యుద్ధాలు మానవాళికి తీవ్ర వినాశనాన్ని తెస్తాయని, అన్ని దేశాలు యుద్ధాన్ని వ్యతిరేకించి ప్రపంచ శాంతి స్థాపనకు కృషి చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి అన్నారు. సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో యుద్ధం వద్దు ప్రపంచ శాంతి కావాలి అనే నినాదంతో నిరసన కార్యక్రమం నిర్వహించారు అమెరికా ప్రోత్సాహంతో ఇజ్రాయిల్ దేశం ఇరాన్‌పై క్షిపణులు, బాంబులతో దాడులు జరుపుతోందని ఆరోపించారు. ఈ దాడుల్లో విమానాశ్రయాలు, పాఠశాలలు వంటి పౌర ప్రాంతాలు లక్ష్యంగా మారడంతో మహిళలు, విద్యార్థులు సహా అనేక మంది నిరపరాధులు ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి అన్నెపు వెంకట్, గీత పనివార్ల సంఘం జిల్లా అధ్యక్షుడు చాపల అంజయ్య, ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు జంగ నరసయ్య, మండల కార్యదర్శి తొంట తిరుపయ్య, పట్టణ కార్యదర్శి బోయిని ఉప్పలయ్య, తాడూరు లక్ష్మీనరసయ్య, పెండెం వెంకటేశ్వర్లు, కడమంచి వీరస్వామి, గొలుసుల యాదగిరి, పిట్టల చంద్రయ్య, బోడ సోమనర్సయ్య, నిల్గొండ అశోక్, అన్నపురెడ్డి వెంకన్న, ఆలకుంట్ల వెంకన్న, బోడ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

## రాబోయే వర్షకాలం నాటికి మొక్కలు సిద్ధం

**బీబీనగర్, మార్చి 16 ప్రభాతవార్త:**

రాబోయే వర్షాకాలం నాటికి మొక్కలను సిద్ధం చేయనున్నట్లు సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బీబీనగర్ పరిధిలోని నర్సరీలను సోమవారం ఆయన సందర్శించి పర్యవేక్షించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యత తో కూడిన మొక్కలను పెంచేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోలి నర్సింహారెడ్డి వార్డు సభ్యులు మంగ అశోక్, ఆకుల రాజ్యలక్ష్మి రవీందర్, కాసుల వరలక్ష్మి మహేష్ గౌడ్, పంజాల ప్రవీణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఆసుపత్రికి వాటర్ కూలర్ బహుకరన

**బీబీనగర్, మార్చి 16 ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోల్ల శ్యామ్ గౌడ్ జన్మదినం సందర్భంగా వాటర్ కూలర్ ను బహుకరించారు. ఆస్పత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి, సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్, మాజీ జెడ్పిటిసి సంధి గారి బస్వయ్య, మాజీ ఎంపీటీసీ గోలి నరేందర్ రెడ్డి, ఉపసర్పంచ్ గోలి నర్సింహారెడ్డి, కాసుల ఆంజనేయులు గౌడ్, బసవయ్య గౌడ్, పింగల్ అన్న సేవాదళ్ గౌరవాధ్యక్షులు కాసుల రఘునందన్ గౌడ్, అధ్యక్షులు ఎండి మోహిన్, తుమ్మల నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు. మండలంలోని రాఘవాపురం గ్రామంలో శ్యామ్ గౌడ్ జన్మదినం సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు, పరీక్ష ప్యాడ్స్, కంపాస్ బాక్స్, పెన్నులు పంపిణీ చేశారు. పాఠశాలలో సొంత నిధులతో మరుగుదొడ్ల నిర్మాణం చేయిస్తానని హామీ ఇచ్చారు. గ్రామపంచాయతీ సిబ్బందికి దుస్తులను పంపిణీ చేశారు. గ్రామంలోని మహిళలు స్వాశక్తితో అభివృద్ధి చెందాలని వారికి అవసరమైన కుట్టుమిషన్ సామాగ్రిని బహుకరించారు. అంతకుముందు అక్కన్న మాదన్న ఆలయాలను ప్రత్యేక పూజలు నిర్వహించారు కార్యక్రమంలో సర్పంచ్ సిద్ధగోని శ్రీకాంత్ గౌడ్, ఉప సర్పంచ్ సిలివేరు కవిత మహేష్, వార్డు సభ్యులు తోర్పునూరి రవి గౌడ్, న్యాలపట్ల అజయ్ గౌడ్,రక్తని పూర్ణిమ కుమార్, కృష్ణ అంబటి చంద్రయ్య, మేకల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ వార్త



## ఇందిరమ్మ రాజ్యంలో గ్రామాల అభివృద్ధి

**మాడుగులపల్లి, మార్చి 16ప్రభాతవార్త**

ఇందిరమ్మ రాజ్యం లోనే, పల్లెల్లు అభివృద్ధి సాధ్యమని,పల్లెలే, దేశానికి పట్టు కొమ్మలని గురప్ప గూడెం సర్పంచ్ పందిరి మారయ్య అన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పల్లెలను అభివృద్ధి పరచాలన్న, పేదలందరికి, ఇండ్లు ఇవ్వాలన్న, గ్రామాలలో అంతర్గత సీ సీ రోడ్లు,మురుగు కాలువల నిర్మాణం వంటి మౌలిక సౌకర్యాలు కల్పించి గ్రామాలను, పట్టణాలకు దీటుగా అభివృద్ధి పరచాలన్నా.. అది కేవలం కాంగ్రెస్ హయాంలోనే, ఇందిరమ్మ రాజ్యం లోనే సాధ్యమోతుందని. గురప్ప గూడెం, సుందర్ నగర్ గ్రామంలో పది లక్షల ఎన్ఆర్ జిఎస్ నిధులతో 230 మీటర్ల



సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. వారి వెంట ఉప సర్పంచ్ కరుణాకర్ రెడ్డి , మాజీ సర్పంచ్ కట్టా కృష్ణా రెడ్డి, సెక్రటరీ వణాకర్, వార్డు సభ్యులు, లింగయ్య, ముత్తమ్మ, అన్నపూర్ణ, వెంకట్ రెడ్డి తదితరులున్నారు.

## గౌరెల్లిభద్రాచలం రోడ్డు భూ బాధితులకు సరియైన నష్టపరిహారం చెల్లించాలి

**వలిగొండ మార్చి 16 ప్రభాతవార్త**




:గౌరెల్లి భద్రాచలం రోడ్డు భూ బాధితులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం బహిరంగ మార్కెట్ ఆధారం చేసుకుని మూడు రెట్ల పరిహారాన్ని చెల్లించాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి,టిఆర్ఎస్ మండల అధ్యక్షులు తుమ్మల వెంకటరెడ్డి,మాజీ జెడ్పిటిసి మొగుళ్ళ శ్రీనివాస్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం గౌరెల్లి భద్రాచలం భూ బాధితుల సంఘం ఆధ్వర్యంలో స్థానిక రాజీవ్ గాంధీ చౌరస్తా వద్ద నల్గొండ భువనగిరి రహదారి పక్కన నిర్వహించిన నిరసన దీక్షలో వారు మద్దతిచ్చి మాట్లాడుతూ గౌరెల్లిభద్రాచలం రోడ్డు నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులందరూ చిన్నాకారు రైతులని వారి అనుమతి లేకుండా ప్రభుత్వం షార్ట్ లైట్ సర్వేల ద్వారా బలవంతంగా భూములు గుంజుకునే ప్రయత్నం చేస్తుందని, వెంటనే ప్రభుత్వం ఈ ఆలోచనకు స్వస్తి చెప్పాలని,రైతులతో గ్రామ సభలు నిర్వహించి 2013 భూ సేకరణ చట్టం ప్రకారం బహిరంగ మార్కెట్ విలువ ఆధారం చేసుకుని మూడు రెట్ల పరిహారాన్ని చెల్లించి వారి అనుమతితో సర్వే నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే మండలంలోని ఒకవైపు రీజినల్ రింగ్ రోడ్ పేరుతో రైతులు పెద్ద ఎత్తున తమ భూములు కోల్పోతుండగా మరొకవైపు గౌరెల్లి భద్రాచలం పేరుతో సంగం గ్రామం నుండి పొద్దుటూరు,ఏదుల్లగూడెం రేపాక పరిధిలోని దాసిరెడ్డిగూడెం,మల్లెపల్లి లోతుకుంట, గ్రామాల్లో రైతుల భూములతో పాటు నివాస గృహాలను కూడా కోల్పోతున్నారని,వీరి పట్ల ప్రభుత్వం మొండిగా నిరక్ష ్యంగా వ్యవహరించకుండా వారికి పరిహారాన్ని అందించి రోడ్డు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం ఇదే రకంగా నిరక్ష ్య వైఖరితో నిర్బంధంగా భూములను దోచుకునే ప్రయత్నం చేస్తే చూస్తూ ఊరుకోమని భవిష్యత్తులో పెద్ద ఎత్తున రైతులను రైతు కుటుంబాలను సమీకరించి పోరాటాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భూనిర్వాసితుల సంఘం నాయకులు మల్గ రవీందర్, వలిగొండ మాజీ సర్పంచ్ పలుసం రమేష్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య,రైతు సంఘం జిల్లా నాయకులు చీర్క శ్రీశైలం రెడ్డి,టేకుల సోమారం సర్పంచ్ పడమటి మమత, దాసిరెడ్డిగూడెం సర్పంచ్ రాపోలు గోపి, లింగరాజు పల్లి సర్పంచ్ బొడిగె లింగస్వామి,సిపిఎం మండల కమిటీ సభ్యులు భీమనబోయిన జంగయ్య,కొండే కిష్టయ్య,మంగ బాలయ్య ,భూనిర్వాసితులు వెంకట్ రెడ్డి, నారి రమేష్, మల్గ నరేష్,అప్పిడివెంకట్ రెడ్డి,మల్గ అయ్యన్న, నాగులు, తదితర రైతులు పాల్గొన్నారు.

## ఆదర్శ గ్రామాల తయారీకి ప్రణాళిక బద్ధంగా పనిచేయండి

**మిర్యాలగూడ, మార్చి 16. ప్రభాతవార్త:.**

ప్రజలు ఎంతో నమ్మకంతో గెలిపించిన సర్పంచులు సర్పంచి పదవిని ప్రజాసేవగా భావించి ప్రజా భాగస్వామ్యంతో ప్రభుత్వ ప్రాధామ్యా ల మేరకు నిధుల లభ్యతను బట్టి ప్రాధాన్యత క్రమంలో సేవా దృక్పథంతో పనిచేసి గ్రామాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని మండల ప్రత్యేక అధికారి జూలకంటి వెంకట్ రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో నూతన సర్పంచులు, వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాబోయే వేసవి ని దృష్టిలో ఉంచుకొని గ్రామాలలో తాగునీటి ఎద్దడి నివారణకు అన్ని మంచినీటి వనరులకు అవసరమైన మరమ్మతులు, అవసరమున్న చోట అద్దె ప్రాతిపదికన బోర్లను వినియోగించుకోవడంతోపాటు అందుబాటులో ఉన్న గ్రామ పంచాయతీ నిధులను వినియోగించుకొని అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టే గ్రామపంచాయతీ భవనాలు, గ్రామ సమాఖ్య భవనాలు, అంగన్వాడి



భవనాలు, సిమెంటు రోడ్లు, వ్యక్తిగత మరుగుదొడ్లు తదితర శాశ్వత నిర్మాణాలను వెంటనే ప్రారంభించి ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచి ఉగాది పండుగకు చివరి దశలో నిర్మాణంలో ఇండ్లను పూర్తి చేసి సామూహిక గృహప్రవేశాలకు లబ్ధిదారులను ప్రోత్స హించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శేషగిరి శర్మ, ఎంపీఓ మాతంగి రమేష్, ఏ ఈ లు వరలక్షి ్మ, భవాని, సర్పంచులు బెడుదూరి వెంకటరెడ్డి, కృష్ణయ్య, భాష నాయక్, కొనకంచి చంద్రశేఖర రావు, శ్రీహరి నాయక్, సూర్య నాయక్, కొండా అరుణ సోమయ్య, పంచాయతీ కార్యదర్శులు నూకల రవీందర్ రెడ్డి, మాధవరెడ్డి, బంటు మహేష్, పాక రాజశేఖర్ యాదవ్, లింగంపల్లి వెంకన్న, జగదీష్, బంటు సైదులు, సతీష్, బంటు రేవతి, పందిరి సుచరిత, ఉపాధి హామీ సిబ్బంది తదితరులున్నారు.

## జిల్లా కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి

**భువనగిరి రూరల్ మార్చి 16 ప్రభాతవార్త**

అసెంబ్లీ ఎన్నికలలో రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలో భాగంగా జిల్లా కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని, అసెంబ్లీ సమావేశాల్లో తీర్మానం చేసి నిధులు కేటాయించె విధంగా నిర్ణయాలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియ రాజు డిమాండ్ చేశారు.సోమవారం జిల్లా కేంద్రం లోని సుందరయ్య భవనంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సమావేశం లో సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం, బీఎస్పీ రాష్ట్ర నాయకులు బట్టు రామచంద్రయ్య, బీసీ సంఘం రాష్ట్ర నాయకులు రాందేవ్ బాబా హాజరై మాట్లాడారు.ప్రభుత్వ డిగ్రీ కళాశాల కోసం ప్రజాసంఘాలందరినీ కలుపుకొని బలమైన పోరాటాలు నిర్వహించాలని, పాలక ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచాలని పోరాటాల ద్వారానే డిగ్రీ కళాశాల సాధ్యమవుతుందని రౌండ్ టేబుల్ సమావేశంలో నిర్ణయించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ వెంటనే జిల్లా కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తామని రేవంత్ రెడ్డి హామీ ఇవ్వడం జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి రెండు సంవత్సరాలు ముగిసినప్పటికీ డిగ్రీ కళాశాల ఊసే లేదని అన్నారు. గత ఆరు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్నటువంటి 85 వేల స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ ప్రభుత్వం విడుదల చేయకుండా కాలయాప న చేయడం తగదని అన్నారు.ఇప్పటికైనా జిల్లాలో ఉన్నటువంటి ఎమ్మెల్యేలు, మంత్రులు స్పందించి జిల్లా కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు అసెంబ్లీ సమావేశాలలో బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేసారు.లేనియెడల జిల్లాలో ఎక్కడికక్కడ ఎమ్మెల్యేలను అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు వేముల నాగరాజు,సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మాయ కృష్ణ ,పిఎన్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి అన్నంపట్ల కృష్ణ, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ధరావత్ జగన్ నాయక్, నాయకులు భాస్కర్ నాయక్, అమిత్ పాషా,సుందరయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## గంగదేవమ్మ తల్లికి ప్రత్యేక పూజలు.



**మిర్యాలగూడ,మార్చి 16. ప్రభాత వార్త:.**

గ్రామాలలో కుల సంప్రదాయాల ప్రకారం నిర్వహించే గ్రామ దేవతల పండుగల వేడుకలు ఐక్యత భావాన్ని పెంపొందిస్తాయని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బి ఎల్ ఆర్), ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ లు అన్నారు. మిర్యాలగూడ మండలంలోని ఉమ్మడి కాల్వ పల్లి గ్రామంలో యాదవ సంఘం అధ్యక్షులు కొత్త శ్రీనివాస్ యాదవ్ సోమవారం నిర్వహించిన గంగ దేవమ్మ జాతర కార్యక్రమంలో వారు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి యాదవ సోదరులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. ఈ వేడుక సందర్భంగా గ్రామంలో పండగ వాతావరణం నెలకొని బంధుమిత్రుల రాకతో గ్రామం కళకళలాడింది. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాయం ఉపేందర్ రెడ్డి, మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, కాల్వపల్లి తండా సర్పంచి దీరావత్ లింగా నాయక్, మాజీ సర్పంచ్ జంగిలి లింగయ్య యాదవ్, పెద్దగొల్ల ఉగ్గిడి వెంకటయ్య యాదవ్, దామా సైదులు, రామకృష్ణారావు, అంజయ్య, లింగయ్య, వెంకటయ్య లక్షీ ్మనర్సు, మల్సూరు, వినోద్, శ్రీనివాస్ తదితరులున్నారు.

## గ్యాస్ ధరలు నియంత్రించడంలో బీజేపీ విఫలం

**మిర్యాలగూడ, మార్చి 16 ప్రభాతవార్త**



గ్యాస్ ధరలు నియంత్రించడంతో పాటు కొరత నియంత్రించడంలో బీజేపీ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు ఆరోపించారు. పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ దాడులను ఖండిస్తూ సోమవారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయం దగ్గర ధర్నా చేసి మాట్లాడారు. ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ యుద్ధం చేస్తున్నా బీజేపీ నిరక్ష ్యవైఖరి కారణం అన్నారు.ఈ దాడిలో వేలాది మంది అమాయక ప్రజలు చనిపోతున్నారని పేర్కొన్నారు. యుద్ధము వలన దేశంలో చమురు గ్యాస్ సహా నిత్యవసర సరుకులకు కొరత ఏర్పడి ధరలు పెరుగుతున్నట్లు పేర్కొన్నారు. ఈ ధర్నాలో మండల కార్యదర్శి అంజన్న, రామలింగం, కనకయ్య ఎస్కే షమీం, మట్టయ్య, జగన్, నగేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## పేదల సంక్షేమం దిశగా ప్రజాపాలన

**మిర్యాలగూడ, మార్చి 16 ప్రభాతవార్త**

పేద ప్రజల అభివృద్ధి సంక్షేమం దిశగా ప్రజాపాలన సాగిస్తున్నట్లు ఇందిరమ్మ కాలనీ 6 వార్డ్ కౌన్సిలర్ ఆడోతు అశోక్ నాయక్ అన్నారు. సోమవారం పట్టణ ప్రగతిప్రణాళిక లో భాగంగా ఇందిరమ్మ కాలనీ బస్తీ దవాఖానాలో 243 మందికి ఉచిత ఆరోగ్య శిభిరం నిర్వహించి ఆరోగ్య పరీక్షలు జరిపారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణు గోపాల్ రెడ్డి డాక్టర్ నిపుణ్, డాక్టర్ సంజయ్, విహెచ్పిఎస్ రాష్ట్ర నాయకులు హైమద్ ఖాన్, కొట్టాల ఆంజనేయులు, శ్రీనివాస్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు



# పెరిగిన గ్యాస్ ధరలు తగ్గించాలని ఖాళీ సిలిండర్లతో నిరసన



**నేరేడుచర్ల మార్చి 16 ప్రభాతవార్త** పెంచిన గ్యాస్ ధరలు తగ్గించడంతో పాటు గ్యాస్ సరఫరాను మెరుగు పరచాలని నిత్య జీవితావసర వస్తువుల ధరలు తగ్గించాలని సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు. సోమవారం నేరేడుచర్లలో యుద్ధం వల్ల వస్తున్న నష్టాన్ని అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఖాళీ సిలిండర్ల తో స్థానిక నిరసన ప్రదర్శన చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా పెరిగిన వంట గ్యాస్ సిలిండర్ ధరలు తగ్గిన గ్యాస్ సరఫరా తో ప్రజలు సతమత మవుతున్నారని విచారం వ్యక్తం చేశారు. ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధమే కారణమని రష్యాతో ఆయిల్ కొనుక్కు నేందుకు భారతదేశానికి అమెరికా అనుమతిని ఇవ్వడము సిగ్గుచేటయిన విషయమని అన్నారు. తక్షణం కేంద్ర ప్రభుత్వం నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. గత నెల 28వ తేదీన ఏకపక్షంగా ఇరాన్ దేశం పై బ్బాబులు వర్షం కురిపించి అత్యంత అమానుషంగా పిల్లలు చదువుకునే పాఠశాలపై క్షిపణి దాడి చేసి 165 మంది అమాయకులైన పసిపిల్లలను పొట్టన పెట్టుకున్న ట్రంపును ఐక్యరాజ్యసమితి అభ్నిశ సించాలని, ప్రపంచ దేశాలపై తన ఆధిపత్యాన్ని చెలాయించేందుకు మోడీ చేస్తున్న ప్రయత్నం వల్లనే మూడో ప్రపంచ యుద్ధం వచ్చే పరిస్థితి దాపు రించిందని ఆరోపించారు. ప్రపంచంలోనే అత్యధిక చమురు నిల్వలున్న దేశము గా పేరుగాంచిన వెనిజులా పై దాడి చేసి ఆ దేశ అధ్యక్షుడిని ఆయన సతీమణి ని బంధించారని ఈ విధంగా ప్రపంచ పోలీసుగా వ్యవహరిస్తున్న అమెరికా దేశం ముందు మన మోడీ ప్రభుత్వం సాగిలపడిన విధానాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో మండల సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ లక్ష్మి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్రరాజు వెంకట్, ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షుడు పరికి భరత్ సిపిఐ నాయకులు బత్తిని శ్రీనివాస్ గౌడ్ మేకపోతుల వీరయ్య ఉల్లెందుల దుర్గయ్య అన్నప సోమయ్య వంగాల వెంకట రెడ్డి సత్యవతి లక్ష్మమ్మ ఎస్కే ఫాతిమా శ్రీలక్ష్మి నాగమ్మ సావిత్రి పాల్గొన్నారు

# పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి

రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ



**హుజూర్ నగర్ టౌన్, మార్చి 16, ప్రభాత వార్త :** దేశంలో పెంచిన గ్యాస్ ధరలను కేంద్ర ప్రభుత్వం వెంటనే తగ్గించా లని రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ డిమాండ్ చేశారు. సోమవారం హుజూర్ నగర్ పట్టణం లో గ్యాస్ ధరల పెంపును నిరసిస్తూ కట్టెల పొయ్యి పై వంట చేసి సిపిఐ అనుబంధ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పశ్యపద్మ మాట్లాడుతూ సామాన్య ప్రజలపై భారం పడేలా పెంచిన గ్యాస్ ధరలను వెంటనే రద్దు చేయాలని కోరారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలో వచ్చిన దగ్గర్నుంచి నిత్యావసర వస్తువుల ధరలు, గ్యాస్, పెట్రోల్ ధరలు పెరుగుతూనే ఉన్నాయే తప్ప తగ్గడం లేదని విమర్శించారు సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి కంబాల శ్రీని వాస్, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి దేవరం మల్లేశ్వరి, నాయకులు చేన్నగాని సైదులు, సోమగాని కృష్ణ, యల్లావుల రమేష్, కందుల వెంకటేశ్వ ర్లు, జక్కుల రమేష్, జడ వెంకన్న, మామిడి నరస య్య, ఇందిరాల వెంకటేశ్వర్లు, చక్రాల స్టాలిన్, పొనుగుపాటి వాసుదేవరావు, ప్రసాద్, మోహన్ రావు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలు, కార్మికులకు ఇండ్లు ఇవ్వాలి

**హుజూర్ నగర్ టౌన్, మార్చి 16, ప్రభాతవార్త :**



హుజూర్ నగర్ పట్టణంలో ఉన్న నిరుపేదలు కార్మికులకు అందరికీ సింగిల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని ఫణిగిరి గట్టు ఆదర్శ కాలనీ ఇండ్ల సాధన సమితి అధ్యక్షుడు ఎలక సోమ య్య గౌడ్ అన్నారు. పట్టణ పరిధిలో ఉన్న ఫణిగిరి రామస్వామి గట్టు వద్ద నిర్మించిన 2,160 సింగిల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ కోసం రూపొందించి న జాబితాలో అన్యాయం జరిగిన విషయమై నిరుపేదలు కార్మికులతో కలిసి సోమవారం ధర్నా నిర్వహించి అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ బండ కవిత కు అందించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ దశాబ్ద కాలంగా పేదలు సొంత ఇండ్ల కోసం దరఖాస్తుల మీద దర ఖాస్తులు పెట్టి ఎదురు చూస్తున్నారని 2,160 ఇండ్ల కు కేవలం 805 మందిని మాత్రమే అర్హులుగా ఎంపిక చేశారని, ఇందులో అర్హులుగా పేర్కొన్న చాలా మంది స్థానికులు కారని, అందరికీ సొంత ఆస్తులు ఉన్నాయని ఈ విషయం లో అలాంటి వారిని గుర్తించడంలో రెవిన్యూ అధికారులు పూర్తిగా వైఫల్యం చెందారని విమర్శించారు. ఈ ఇండ్ల పంపిణీ విషయంలో ప్రతి వార్డులో స్థానికులతో, కౌన్సిలర్, పార్టీలతో కలిపి కమిటీలను ఏర్పాటు చేసి సమగ్ర జాబి తా రూపొందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మందడి విశాల, నంది పాటి సైదులు, ఎస్ కే ముస్తఫా, ఉమా రామారావు, నిరుపేద లు పాల్గొన్నారు.

# హుజూర్ నగర్ మున్సిపాలిటీని అన్నీ రంగాల్లో అభివృద్ధికి కృషి

**హుజూర్ నగర్ టౌన్, మార్చి16,ప్రభాత వార్త :**

రాష్ట్ర మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో హుజూర్ నగర్ మున్సిపాలిటీని అన్నీ రంగాల్లో అభివృద్ధి పథంలో ముందు ఉంచు తామని మున్సిపల్ చైర్మన్ దొంత గాని శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున్ రావులు అన్నారు. సోమవారం పట్టణం లోని పూసల కమ్యూనిటీ హాల్లో 27 వ వార్డు స్థానిక ప్రజలు మున్సి పాలిటీ కి నూతనంగా ఎన్నికైన చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున రావు, 17 వార్డ్ కౌన్సిలర్ బెల్లం కొండ సంధ్యా అమర్, 26 వార్డ్ కౌన్సిలర్ బెల్లంకొండ లలిత శ్రీనివా సులను సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులలో మౌలిక సదుపాయాల కల్పనకు మున్సిపా లిటీ పాలకవర్గం కృషి చేస్తుందన్నా రు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో పట్టణంలో అర్హులైన ప్రతి ఒక్కరికి డబల్ బెడ్ రూమ్ ఇళ్లను అందించేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్ర మంలో బెల్లంకొండ యశోద, బెల్లంకొండ రమేష్, నాగరాణి, బెల్లంకొండ ఎల్లయ్య, యరగాని సురేష్, హిమబిందు, మట్టమ్మ, ఉపేందర్, ఉమా, చెన్నూరి శ్రీను, పద్మ,వెంకటమ్మ, చంద్రారెడ్డి గోవిం దమ్మ, వెంకటేశ్వర్లు, సుబ్బారా వు, వెంకన్న ,బిక్షపతి, నాగరాజు, వీరయ్య, సరిత, తదితరులు పాల్గొన్నారు.






# మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి సర్పంచ్ నీమానాయక్ కృతజ్ఞతలు

పాలకీడు మార్చి,16, ప్రభాతవార్త



పాలకవీడు మండలం శూన్యం పహాడ్ గ్రామంలో భారీ నీటిపారుదల పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో ఎన్ ఆర్ ఈ జి ఎస్ నిధులతో మంజూరైన రూ. 20. లక్షల రూపాయలతో, సీసీ రోడ్ నిర్మాణ పనులను సర్పంచుల మండల పోరం అధ్యక్షులు రామవత్ నీమా నాయక్ స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అలుపెరుగని పోరాట యోధుడు అభివృద్ధికి మారు పేరు ఉత్తమ్ కుమార్ రెడ్డి అని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ సపవత్ నాగు గ్రామ పార్టీ అధ్యక్షుడు కేశ్యా, మాజీ సర్పంచ్ బీక్య, మాజీ ఉప సర్పంచ్లు సపావత్ రాము , చీన, బంగ్య, వార్డు సభ్యులు దేశ్యా , రమేష్, మక్త్రీ, నీలా, సక్రు, చందు, చందర్ రావు, సీనియర్ నాయకులు కేష్య ,గ్రామ ఉప అధ్యక్షులు అబ్రహం, వాస్య , రతన్, మీత్య, బాలు , బొడ్క, నంద, కృష్ణ, శ్రీను, మాలు, కళ్యాణ్, ధ శ్రు, చందర్ సింగ్, శంకర్ బాబు , మహేష్, పృథ్వి, శివ, హంక్య అఖిల్, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

పాలకీడు మార్చి 16, ప్రభాతవార్త




పాలకవీడు మండలం రాఘవాపురం గ్రామంలో లయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించబడింది. ఇట్టి శిబిరాన్ని సూర్యాపేట జమ్మిగడ్డ లయన్స్ క్లబ్ కంటి ఆసుపత్రి నుండి వచ్చిన అనుభవజ్ఞులైన కంటి వైద్యులు నిర్వహించి గ్రామ ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలు చేశారు. అవసరమైన వారికి ఉచిత కంటి శస్త్రచికిత్సలు కూడా చేయనున్నట్లు వైద్యులు తెలిపారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు గుండ్రెడ్డి సైదిరెడ్డి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత ప్రజలకు మంచి వైద్య సేవలు అందించడం లక్ష్యంగా లయన్స్ క్లబ్ తరచుగా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు. ముఖ్యంగా మారుమూల గ్రామాలలో నివసించే పేద ప్రజలు ఈ అవ కాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వెంకటేశ్వర్లు,లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కంటి పరీక్షలు చేయించుకున్నారు.

# బూరుగడ్డ దేవాలయంలో బహిరంగ వేలం

**హుజూర్ నగర్ రూరల్, మార్చి16, ప్రభాతవార్త:** మండలంలోని బూరుగడ్డ గ్రామంలోని శ్రీ ఆదివరాహ లక్ష్మీ నరసింహ వేణుగోపాల స్వామివారి దేవస్థానంలో పూజా సామాగ్రి విక్రయ స్టాల్ ఏర్పాటు చేసుకొనేందుకు బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో ఎంపీ లక్ష్మణరావు సోమవారం ప్రకటనలో తెలిపారు. కొబ్బరికాయలు , పూజా సామాగ్రి, పూలు పండ్లు విక్రయించటానికి , కొబ్బరి చిప్పలు సేకరించుకునేందుకు ఈ నెల17 న దేవాలయ ప్రాంగణంలో ఉదయం 11 గంటలకు బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఒక సంవత్సరం కాలపరిమితి తో నిర్వహించనున్న వేలం పాటలో ఆసక్తి ఉన్నవారు వేలంపాటలో పాల్గొనాలని ప్రకటనలో పేర్కొన్నారు .

# గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

**ఆలేరు, మార్చి 16, ప్రభాతవార్త:**
ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలో నిర్వహణ విధానం, రికార్డుల నిర్వహణను పరిశీలించారు. సిబ్బంది హాజరు వివరాలను చూసి గ్రామ ప్రజలకు సమయానికి సేవలు అందించే విధంగా పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గ్రామ పంచాయతీల అభివృద్ధికి ఇంటి పన్ను వసూలు ఎంతో ముఖ్యమని తెలిపారు. గ్రామంలోని ప్రతి ఇంటి నుంచి పన్ను వసూలను మార్చి 31వ తేదీ లోపు వంద శాతం



పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గడువులోపు పన్ను వసూలు పూర్తి చేయకపోతే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామ పంచాయతీ అభివృద్ధి పనులు సమర్థవంతంగా కొనసాగాలంటే ఆదాయ వనరులు పెరగడం అవసరమని పేర్కొన్నారు. అలాగే నర్సరీలను సందర్శించి మొక్కల పెంపకం, సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో ఎక్కువ సంఖ్యలో మొక్కలు పెంచి నాటే కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ప్రతి రోజు పాఠశాలలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించాలని అధికారులకు సూచించారు. భోజనం పరిశుభ్రంగా, రుచికరంగా ఉండేలా చూసి పిల్లలకు పోషకాహారంతో కూడిన భోజనం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో కొలనుపాక గ్రామ సర్పంచ్ బెదరపోయిన యాకమ్మ వెంకటేష్, ఉపసర్పంచ్ గొట్టం విజేందర్ రెడ్డి, సెక్రటరీ భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నిషేధిత జాబితాలో ఇండ్లను వెంటనే తొలగించాలి

**రాజాపేట మార్చి 16 ప్రభాతవార్త**
రిజిస్ట్రేషన్ల చట్టం 22తి పి ఓ టి యాక్ట్ 1908 లో భాగంగా రాజాపేట మండలం రఘునాథపురం గ్రామంలో సర్వే నెం. 276,277,278,308,245, 250 లో ఉన్న దాదాపు 239 నివాస గృహాలను ఎలాంటి క్రయవిక్రయాలు జరపకుండా నిషేధిత ఆస్తుల జాబితా ( ప్రొహిబిటెడ్ ప్రాపర్టీస్ )లో చేర్చారని వెంటనే తొలగించాలని సర్పంచ్ పల్లె సంతోష్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపు 70 సంవత్సరాల క్రితం స్థలాలను కొనుగోలు చేసి లక్షల రూపాయలు వెచ్చించి భవనాలను నిర్మించుకోవడం జరిగిందని



ఈరోజు అకస్మాత్తుగా అవన్నీ కూడా ప్రభుత్వ స్థలాలని వాటిని ఎవరు కూడా క్రయవిక్రయాలు జరపకుండా అవసరానికి ఏ ఒక్క బ్యాంకు కూడా లోన్స్ మంజూరు చేయకుండా నిషేధించడాన్ని తీవ్రంగా ఖండించారు. తద్వారా ఆ ఇంటికి ఎలాంటి విలువ లేకుండా వారందరూ కూడా నష్టపోయేటువంటి అవకాశం ఉందని, వెంటనే వాటిని నిషేధిత జాబితా నుండి తొలగించాలని లేనిపక్షంలో బాధితుల తరపున టీఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుందని అవసరమైతే త్వరలోనే బాధితులందరినీ కలుపుకొని ఎమ్మార్వో, జిల్లా కలెక్టర్ని కూడా కలిసి న్యాయం జరిగేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు కొండం రాజు మాజీ సర్పంచ్ రామిళ్ళ నరేందర్ వార్డ్ మెంబర్లు తుంగ అక్షయ్ కుమార్ తుంగ సతీష్ పార్టీ సీనియర్ నాయకులు నల్ల అశోక్ కలకుంట్ల పోచయ్య బింగి బాలరాజు ఆర్కే ప్రభాకర్ కటకం వెంకటేశం ఉప్పల సిద్దిలింగం శెట్టి శ్రీరాములు బత్తిని పరుశురాం ఉపాధ్యక్షులు బత్యం కనకరాజు బొద్దుల శ్రీకాంత్ బొట్టు భాను సంగిశెట్టి అనిల్ కటకం పృథ్వీరాజ్ ఎడ్ల శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అమలు చేయకపోతే పతనం ఖాయం

**ఆలేరు ,మార్చి 16 ప్రభాతవార్త**
6 గ్యారంటీలు అమలు చేయకపోతే కాంగ్రెస్ ప్రభుత్వం పతనం ఖాయమని బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు బుల్లెట్ మాధురి, మండల అధ్యక్షుడు పూజారి కుమారస్వామి గౌడ్, పట్టణ అధ్యక్షుడు నంద గంగేష్ డిమాండ్ చేశారు. సోమవారం బిజెపి పార్టీ ఆలేరు మండల పట్టణ కమిటీ శాఖ ఆధ్వర్యంలో ఆలేరు తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ ఉపేందర్ కు వినతి పత్రం అందజేశారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఆచరణ సాధ్యం కానీ హామీలతో అధికారంలోకి వచ్చి ఇప్పటివరకు ఏ ఒక్క హామీ అమలు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు రైతు రుణమాఫీ పూర్తిగా చేయలేదని రైతు భరోసా ఇవ్వడం లేదని



నాణ్యమైన విద్యుత్ను అందించకపోవడంతో రైతన్నలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. యువతకు నిరుద్యోగ భృతి ఉపాధి అవకాశాలు లేక నిరుద్యోగ యువత రోడ్డున పడుతున్నారని తెలిపారు. మహిళలకు 2500 రూపాయలు అదేవిధంగా స్కూటీ తులం బంగారం అందిస్తామని ఇప్పటివరకు ఇవ్వలేదు. ఇప్పటివరకు ప్రజలకు ఏ ఒక్క సంక్షేమ పథకాలు అందరం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కమిట్కూరి కృష్ణ, జిల్లా కౌన్సిల్ మెంబర్లు భోగ శ్రీనివాస్, వడ్డేమాన్ నరేందర్, కౌన్సిలర్ పాశికంటి సంపత్, మండల పట్టణ ప్రధాన కార్యదర్శులు అమరేందర్, సుంకరి సృజన్, ఏలుగల వెంకటేష్, జిల్లా నాయకులు మాల్ రెడ్డి నరసింహారెడ్డి, ఎలగందుల సురేష్, మాధవి, చిలు గురి నర్సిరెడ్డి, పూల హనుమంతు, కంతుల శంకర్, వద్దేపల్లి కిషన్, కళ్లెపు రాజు, శాంతి రెడ్డి, తెరల రాజేశ్వర్, పెరపు ఆనంద్, కుండె గణేష్, గుర్రపు నరసింహులు, బందెల విష్ణు, ఐలి సందీప్, పరమని స్వామి, చాంద్రజు శ్రీనివాస్, గిరిబోయిన పరిశరాములు, ఎలాగందుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇరాన్‌పై ఇజ్రాయిల్ అమెరికా దేశాలు యుద్ధం ఆపాలి

**మోటకొండూర్, మార్చి 16, ప్రభాత వార్త:**
మండల కేంద్రంలో రెడ్డిగట్టి శేషయ్య నగర్ లో భారత కమ్యూనిస్టు పార్టీ సి పి ఐ మండల సమితి ఆధ్వర్యంలో ఇరాన్ పై ఇజ్రాయిల్ అమెరికా దేశాలు యుద్ధము ఆపాలి అని నిరసన తెలియజేశారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ ట్రంపు మోడీ ఒప్పందాలు భారతదేశానికి వచ్చే ప్రమాదాలు అనే అంశంపై మాట్లాడుతూ ఇరాన్ పై యుద్ధంతో దేశంలో గ్యాస్ కొరత ఏర్పడుతుందని ఎగుమతులు దిగుమతులు నిలిచిపోయాయని కాబోయే రోజులలో ముడి సరుకులు చమురు పెట్రోల్ డీజిల్ దొరక్కుండా



పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఇప్పటికే కేంద్రము గ్యాస్ ధరలు పెంచి దేశంలోని పేద ప్రజలకు సామాన్యులపై నేను భారం మోపిందని అన్నారు మోదీ ప్రభుత్వముదేశ ప్రయోజనాల కన్నా ఇరాన్ పై యుద్ధానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి ఆలేటి బాలరాజు, మండల కార్యవర్గ సభ్యులు బీరకాయల మల్లేష్ మంచాల రాధమ్మ, పసుల నరసింహ, ఏఐవైఎఫ్ మండల సహాయ కార్యదర్శి గొట్టిపాముల సునీల్, రేగు యాదయ్య, బొడిగె సుదర్శన్, సుధాగాని వెంకన్న, రేగు పాండు, బొట్ల యాదయ్య, బీరకాయల నరసయ్య, బీరకాయల పోషయ, బీరకాయ ధనంజయ, జివిలికపల్లి నాగరాజు, పల్లె శ్రీను, నల్ల రాములు, బీరకాయల లలిత, పాండు, పాల్గొన్నారు.




## అగ్ని ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన

**ఆలేరు, మార్చి 16, ప్రభాతవార్త :**



ఆలేరు మండలం కొలనుపాక పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో అగ్ని ప్రమాదాలపై ప్రదర్శన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అగ్ని ప్రమాదాలు ఎలా జరుగుతాయి, వాటిని ఎలా నివారించాలి, ప్రమాదాల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సిబ్బంది ప్రదర్శనతో వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆకుల వేణుగోపాల్, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ అబ్దుల్ హమీద్, అగ్నిమాపక సిబ్బంది మల్లికార్జున్, హరీష్ రెడ్డి, కరుణాకర్, శ్రీనివాస్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్యాస్ కొరత తీర్చాలని సిపిఐ నిరసన



**రాజాపేట మార్చి 16 ప్రభాతవార్త**
:భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో సోమవారం రాజాపేట లో జాతిపిత మహాత్మా గాంధీ చౌరస్తాలో గ్యాస్ కొరత తీర్చాలని నిరసన తెలిపారు. రైతు సంఘం రాష్ట్ర నాయకులు కొల్లూరి రాజయ్య మాట్లాడుతూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీరుకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం చేపట్టారు. ప్రపంచంలో అమెరికా అనేది పెద్దన్న పాత్ర పోషించాలని కానీ ప్రపంచం మీద దాడులు చేస్తూ సామ్రాజ్యవాదాన్ని విస్తరించడానికి ఇరాన్ పైన దౌర్జన్యంగా అనుబాంబుల పేరుతోటి దాడులు చేస్తా ఉన్నారన్నారు.ఇటువంటి దాడులను ప్రపంచవ్యాప్తంగా ఖండిస్తున్నాం అని ఐక్యరాజ్యసమితి కూడా యుద్ధాన్ని ఆపమని శాంతియుతంగా పరిష్కారం చేసుకుందాం అన్నా గాని వినకుండా బాంబులు మిస్సైల్లతోటి గల్ఫ్ ప్రాంతంలో దాడులు చేయడం ట్రంపు విధానాలను ఖండిస్తున్నామన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు చిగుర్ల లింగం, జిల్లా కౌన్సిల్ సభ్యులు మూలపోచయ్య, ఇంజ హేమలత, రైతు సంఘం నాయకులు ఒగ్గు కరుణాకర్, మహిళా సంఘం నాయకురాలు చంద్రకళ ,చల్లూరు గ్రామ శాఖ నాయకుడు నరసింహ, బొందుగుల కమ్యూనిస్టు పార్టీ నాయకుడు గొల్లూరి రాములు ,కార్మిక సంఘం నాయకులు తరిగొప్పుల సిద్దులు, హమాలీ సంఘం అధ్యక్షులు దయ్యాల సిద్దులు, ఉచ్చేంతల బాలయ్య, మూల హరినాద్, నంద మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ తోఫా అందజేత.

**రాజాపేట మార్చి 16 ప్రభాతవార్త**



ముస్లిం సోదరులకు ..బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత, ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సహకారంతో ముస్లిం సోదరుల కుటుంబాలకు సోమవారం రంజాన్ తోఫా కిట్ పంపిణీ కార్యక్రమం మండలంలోని సోమారం గ్రామంలో గ్రామ సర్పంచ్ గొలుసుల అనూష యాకూబ్,ఆధ్వర్యంలో పంపిణీ కార్యక్రమం చేపట్టారు.ముస్లిం కుటుంబ సభ్యులు మహమ్మద్ బషీర్,అంక్షావలి,జహంగీర్,బీర్ల ఐలయ్య కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జంగా శ్రీకాంత్,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బొమ్మకంటి జంపయ్య గౌడ్,మహిళా సంఘం గ్రామ అధ్యక్షురాలు పుప్పాల పద్మ,వార్డ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు. జంగ యాదగిరి, గిరిరాజు స్వామి,బురద సురేష్, బండ నరేష్,తవిటి బాలరాజ్,చౌదరిపల్లి శ్రీనివాస్,తమ్ముడి వంశీధర్,జంగ శేఖర్,పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే సామేలుదిష్టి బొమ్మ దహనం

తిరుమలగిరి మార్చి 16 ప్రభాతవార్త.

ఇటీవల గాంధీ భవన్ లో జరిగిన కార్యక్రమం లో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు చేసిన వాఖ్యలు తీవ్ర ధుమారాన్ని తలెత్తాయి. సోమవారం తిరుమలగిరి మండల కేంద్రంలో తుంగతుర్తి బీజేపీ ఇంచార్జి కడియం రాంచందయ్య ఆధ్వర్యంలో బిజిపి శ్రేణులు తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు దిష్టి బొమ్మను దహనం చేసి రోడ్డు పై బయటాయించారు. మందుల సామేలు డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. దీంతో రోడ్డు పై భారీగా వాహనాలు నిలిచాయి. ఈ సందర్భంగా కడియం రాంచంద్రయ్య, కడియం కళ్యాణ్ లు మాట్లాడుతూ ఎమ్మెల్యే సామేలు బ్రాహ్మణులను కించపరిచే విధంగా చేసిన వాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం అని వారు అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మందుల సామెల్ను వెంటనే భరతరప్ చేయాలనీ డిమాండ్ చేశారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ పై మాట్లాడే అర్హత నీకు లేదని, మరో ఛత్రపతి శివాజి లాంటి బండి సంజయ్ ను ఇష్టనుసారంగా మాట్లాడడన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అని అన్నారు. త్వరలో నీ గ్రామం ధర్మారం లో నీ ఇంటిని ముట్టడిస్తాం అని హెచ్చరించారు. బండి సంజయ్ పై మాట్లాడే స్థాయి నీది



కాదని అన్నారు. మందుల సామేలు కన్వార్ట్ క్రిస్టియన్ కనుక హిందువుల పై అనుచిత వాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు . బండి సంజయ్ పై మరో మరు మాట్లాడితే ఖాబార్ధార్ అని హెచ్చరించారు. హిందువులంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు. పోలీసులు బీజేపీ నాయకులను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించాలి. ఈ కార్యక్రమం లో రాష్ట్ర నాయకులు కడియం కళ్యాణ్, జిల్లా ఉపాధ్యక్షులు మేడబోయిన యాదగిరి, జిల్లా మీడియా ఇంచార్జి ఎల్సొజు దీన్ దయాల్, మండల అధ్యక్షులు బంగారప్ప,టౌన్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, నర్సింహా రెడ్డి, కరుణాకర్, హరీష్, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలో ప్రజాపాలన ప్రగతి కార్యక్రమం

తిరుమలగిరి మార్చి 16 ప్రభాతవార్త

.99రోజుల కార్యక్రమం ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం నాడు 14 వార్డ్ లో ఉన్నటువంటి మురికి కాలువలను క్లీన్ చేసి మరియు పిచ్చి మొక్కలను తొలగించడం, జరిగింది అనంతరం స్వీపింగ్ చేయించారు ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ రఘు నందన్ రెడ్డి , మాట్లాడుతూ తిరుమలగిరి మున్సిపాలిటీలో ఉన్న వార్డు అన్ని క్లీన్ చేయించి చెత్తాచెదారం లేకుండా ఉండాలన్నారు ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రజాప్రతినిధులు ఎప్పటికప్పుడు పరిరక్షి ంచాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ గోవిందమ్మ రవీందర్ వార్డ్ కౌన్సిలర్ గీత బాబు , పలు వార్డ్



కౌన్సిలర్స్ , సంకిపల్లి జ్యోతి నరోత్తం రెడ్డి భూక్య యాకుబ్ వార్డు సభ్యులు, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది సానిటరీ ఇన్స్పెక్టర్ శోభ, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ అఖిల, వార్డ్ ఆఫీసర్స్ సందీప్, నికిత, సోమయ్య, మన్సూర్ మెప్మ సిబ్బంది సంధ్య లక్షి ్మ ,విజయ ,పద్మ, మాణిక్యమ్మ, జ్యోతి, మనిషా, పూర్ణచందర్, విమల ,రేణుక , సుకన్య తదితరులు పాల్గొన్నారు.

# పల్లెలు దేశానికి పట్టుకొమ్మలు

తుంగతుర్తి . మార్చి 16. ప్రభాతవార్త

,మనం అభివృద్ధి చెందుతేనే దేశం అభివృద్ధి చెందుతుందని సూర్యాపేట జిల్లా ఎస్పి నరసింహ అన్నారు. సోమవారం మండల పరిధిలోని ఆన్నారం గ్రామంలో జరిగిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా పోలీస్ ప్రజా భరోసా ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ స్థానికంగా ఉన్న చిన్న చిన్న సమస్యలను గ్రామస్థాయిలో నే పరిష్కరించుకోవాలని, సమస్యలను పరిష్కరించకపోతే అవి ప్రమాదంగా మారతాయని అన్నారు . తప్పుడు నేరాలకు పాల్పడవద్దని కోరారు .ఉద్యోగ ఉపాధి కల్పనలో యువతకు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. పోలీస్ ఉద్యోగాలకు సిద్ధమవుతున్న యువతకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శిక్షణ ఇస్తామని అన్నారు .పౌరులు సత్ప్రవర్తనతో నడుచుకోవాలని సూచించారు.పోలీస్ ప్రజా భరోసా ద్వారా నేర రహిత సమాజ నిర్మాణం



కోసం ప్రజలను చైతన్య పరుస్తున్నామని అన్నారు. .మహిళల, బాలల పరిరక్షణకు చట్టాలు బలోపేతం చేయబడ్డాయని, మహిళలను వేధింపులకు గురి చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు .100 కు ఫోన్ చేస్తే పోలీస్ లు బాధితుల వద్దకు వెళ్లి ఫిర్యాదు స్వీకరించి ,బాధితుల వద్దనే కేసు నమోదు చేస్తారని అన్నారు .ఈ కార్యక్రమంలో సూర్యాపేట డిఎస్పి ప్రసన్నకుమార్ సర్పంచ్ కుంచాల శ్రీనివాసరెడ్డి ,సిఐ నరసింహారావు, ఎస్సైలు క్రాంతి కుమార్ ,వీరన్న ,నాగరాజు ,పోలీస్ కళాబృందం ,పోలీస్ సిబ్బంది వార్డ్ మెంబర్లు గ్రామ పెద్దలు ,యువత తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ పైప్‌లైన్ ఎయిర్ వాల్వ్ లీకేజీ

..మోతె, మార్చి 16 ప్రభాతవార్త



..మండలంలోని మామిళ్లగూడెం – హుస్సేన్‌బాధ గ్రామాల మధ్య గుండా వెళ్లే మిషన్ భగీరథ ప్రధాన పైప్‌లైన్‌లో ఎయిర్ వాల్వ్ వద్ద లీకేజీ ఏర్పడడంతో తాగునీరు భారీగా వృథా అవుతోంది. కొన్ని రోజులుగా పైప్‌లైన్ నుంచి నీరు నిరంతరం బయటకు పొంగిపడుతూ రోజుకు వేల లీటర్ల నీరు వృథా అవుతుంది.వేసవి కాలం ప్రారంభమవుతున్న సమయంలో తాగునీటి కొరత తలెత్తే అవకాశం ఉండగా ఇలా నీరు వృథా కావడం పట్ల గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి లీకేజీని మరమ్మతు చేసి తాగునీటి వృథాను అరికట్టాలని ఆయా గ్రామస్థులు కోరుతున్నారు.

# పేదింటి ఆడపడుచులను ఆదుకోవడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

మోతె, మార్చి 16 ప్రభాతవార్త.



..పేదింటి ఆడపడుచులను ఆదుకోవడమే ప్రజా ప్రభుత్వ లక్ష ్యమని మోతె మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి అన్నారు. కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి ఆదేశాల మేరకు మోతె మండలం లోని నర్సింహాపురం గ్రామానికి చెందిన చౌడం జ్యోతికి రూ.1,00,116 విలువైన కల్యాణ లక్షి ్మ చెక్కును ఆదివారం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద కుటుంబాల ఆడపడుచులకు వివాహ సమయంలో ఆర్థిక సహాయం అందించేందుకు ప్రభుత్వం కల్యాణ లక్షి ్మ పథకాన్ని అమలు చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పులి ఈదయ్య గౌడ్, నర్సింహాపురం గ్రామ శాఖ అధ్యక్షుడు తుమ్మేటి అశోక్ రెడ్డి, గ్రామ ఉపసర్పంచ్ బొల్లం యలమంచి యాదవ్, వార్డ్ మెంబర్ దొడ్డి రవి, ప్రసాద్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట వార్త



# వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన సర్పంచ్

తిరుమలగిరి మార్చి 16 ప్రభాతవార్త.



తిరుమలగిరి మండలంలోని రాఘవపురం గ్రామపంచాయతీలో ధరావత్ రమేష్ నాయక్ నూతన వాటర్ ప్లాంట్ ను నిర్మించుకోగా ఆ ప్లాంటును ఆ గ్రామ సర్పంచ్ ధరావత్ చిరంజీవి నాయక్ సోమవారం నాడు ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ వాటర్ ప్లాంట్ ను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో సెక్రెటరీ సరిత ఫీల్డ్ ఆఫీసర్ వెంకన్న ఉప సర్పంచ్ గూగులోత్ మంజుల రమేష్ గారు వార్డ్ నెంబరు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల చట్టపర పరిష్కారానికి తక్షణ కృషి.

సూర్యాపేట, మార్చి 16, ప్రభాతవార్త:



పోలీసు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పి నరసింహ జిల్లా పోలీస్ కార్యాలయంనందు,పిర్యాదుదారులతో మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన పిర్యాదుదారుల నుండి పిర్యాదులు స్వీకరించారు. ప్రజల సమస్యల పరిష్కారానికై సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా తక్షణ ఆదేశాలు, సూచనలు చేసి సమస్యల పరిష్కారానికి అవసరమైన దిశానిర్దేశం చేశారు. ప్రజల సమస్యలపై త్వరితగతిన చట్టపరమైన చర్యలు తీసుకుని బాధితులకు బరోసా కల్పించాలి అన్నారు.ఎలాంటి సమస్యలు ఉన్న ప్రజలు పైరవీలు లేకుండా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా, నిర్భయంగా పోలీస్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. చట్టబద్ధమైన విధానంలోనే ప్రజలకు న్యాయం జరుగుతుందని, శాంతి భద్రతలను కాపాడుతూ ప్రజలకు మరింత చేరువగా ఉండడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష ్యమని తెలిపారు.

# వినియోగదారుల మన్ననలు పొందాలి



సూర్యాపేట టౌన్, మార్చి 16, ప్రభాతవార్త

:శ్రీ వర్షిత జ్యూస్ పాయింట్ ను ఏర్పాటు చేయడం అభినందనీయ మని మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు.జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ సమీపంలోని ఆకారపు సుదర్శన్ విగ్రహం ఎదురుగా నిర్వహకులు బెల్లంకొండ సాయికుమార్ గౌడ్,అనూష ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ వర్షిత జ్యూస్ పాయింట్ ను సోమవారం ప్రారంభించి మాట్లాడారు. వేసవి కాలంలో నాణ్యమైన జ్యూస్ ను అందించి వినియోగదారుల మన్ననలను పొందాలని ఆకాంక్షి ంచారు.కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, కౌన్సిలర్ లు గుణగంటి హేమ సతీష్ గౌడ్,నామ అరుణ, కాంగ్రెస్ నాయకులు ముదిరెడ్డి రమణారెడ్డి, రాచకొండ శ్రీనివాస్, జూలకంటి నాగరాజు, సురేష్ రెడ్డి, బెల్లంకొండ వెంకన్న,సైదమ్మ, బెల్లం కొండ శ్యామ్ ప్రసాద్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, భిక్షం, నర్సింగ్ అనీల్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఇరాన్ పై యుద్ధం ఆపాలి

**సంస్థాన్ నారాయణపురం, మార్చి 16 ప్రభాతవార్త**

ఇరాన్ దేశంపై అమెరికా ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధాన్ని వెంటనే ఆపాలని, యుద్ధం వల్ల సామాన్య ప్రజలపై ఆర్థిక భారం పెరుగుతుందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చన గోని గాలయ్య అన్నారు. సోమవారం నారాయణపురం మండల కేంద్రంలో సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యుద్ధం వల్ల ఇరాన్ లోని చమురు ,గ్యాస్ ఇతర ఆయిల్ నిక్షేపాలు ఇతర దేశాలకు ఉత్పత్తి నిలిచిపోవడం మూలంగా మనదేశంలో వంటగ్యాస్ ధర పెరుగుతుందని మరియు రాబోయే రోజుల్లో పెట్రోల్ డీజిల్ ధరలు కూడా పెరిగే అవకాశం ఉందని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చెప్పినట్లు మన దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పని చేస్తున్నదని ఆయన



విమర్శించారు.. కార్యక్రమంలో మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, జిల్లా సమితి సభ్యులు చిలువేరు అంజయ్య , కలకొండ సంజీవ రైతు సంఘం నాయకులు తోకల రాంరెడ్డి పల్లె మల్లారెడ్డి నల్లవెల్లి ముత్యాలు సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు పొట్ట శంకరయ్య సుర్వి నరసింహ మహ్మదాబాద్ సర్పంచ్ ముత్యాల అంజయ్య భీమనపల్లి గాలయ్య ఈద మల్లయ్య బైకని రాజు దుబ్బాక కిషన్ పందుల యాదగిరి ఎర్రోళ్ల లింగయ్య, పల్లె గోపాల్ రెడ్డి, గడ్డం యాదగిరి, కె. నాను తదితరులు పాల్గొన్నారు.




## దుబ్బాక పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన పరిపాలన దినోత్సవం



**రామన్నపేట, మార్చి 16 ప్రభాతవార్త**

మండలంలోని దుబ్బాక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సోమవారం విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. విద్యార్థినీ, విద్యార్థులు తాము ఎంచుకున్న పాత్రలను పోషిస్తూ చూపరులను ఆకట్టుకున్నారు. విద్యాశాఖ మంత్రిగా జి. అక్షయ, స్థానిక శాసనసభ్యులుగా కంబాలపల్లి నిత్యశ్రీ,, జిల్లా విద్యాశాఖ అధికారిగా దాసరి కాలేబ్, తాసిల్దార్ గా మధిగట్ల నిహారిక, మండల విద్యాశాఖ అధికారిగా జి .శ్రీ నిత్య, గ్రామ సర్పంచ్ గా సింగారపు హర్షవర్ధన్ లు తమ తమ పాత్రలను పోషించి ఆకట్టుకున్నారు. అనంతరం జరిగిన సమావేశంలో కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు దొడ్డి స్వామి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కొలను లలిత లు మాట్లాడుతూ ప్రస్తుత విద్యార్థులైన మీరు భవిష్యత్తులో గొప్ప పౌరులుగా ఎదిగి దేశానికి, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని, అందుకే విద్య ను గొప్ప పునాదిగా వేసుకొని విద్యార్థులందరూ ఉన్నత స్థితికి చేరాలని సూచించారు. ఈ సమావేశంలో విజేతలైన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచి గట్టు నరసింహ, ఉప సర్పంచ్ గుండాల రమేష్, ఏ ఏ .పి .సి చైర్మన్ తుమ్మల పల్లవి, ఉపాధ్యాయులు పి. రేణుక డి. ధనమ్మ, సి.హెచ్ రవి, వాలంటీర్లు సుష్మిత, లక్ష్మీ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు

## శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో స్వామి వారి ఒడిబియ్యంతో భక్తులకు అన్న సంతర్పణ

**చౌటుప్పల్, మార్చి 16 ప్రభాతవార్త**

చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని వలిగొండ రోడ్డులో గల శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో సోమవారం శ్రీ వెంకటేశ్వర స్వామికి చక్రస్థానం తనంతరం దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో స్వామి వారి ఒడిబియ్యాన్ని వండి భక్తులకు అన్నసంతార్పణ చేశారు. అదివారం శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి వారల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా దేవస్థాన కమిటీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గోశిక వినయ్, కౌన్సిలర్లు బత్తుల వాణి విప్లవ్ గౌడ్, ఊదరి యాదయ్య, కోయ్యడ శేఖర్, బత్తుల జయమ్మ దాసు, గడ్డం ఇందిర రాజారత్నం,పల్లె లావణ్య సురేందర్ రెడ్డి,చింతల ఉమామహేశ్వరి సాయిలు, పోలపల్లి లక్ష్మీ ముత్తయ్య,సిఊడుగు జ్యోతి రమేష్, పిల్లలమర్రి మధుసూదన్, దేవాలయ కమిటీ అద్యక్షుడు నాగిళ్ల రామచంద్రం, ఉపాధ్యక్షులు చింతల ప్రభాకర్ రెడ్డి, ఊదరి శ్యామ్ సుందర్, ప్రధాన



కార్యదర్శి ఊదరి శంకర్, కోశాధికారి ఎలకరాజు నాగరాజు(మల్లేష్), ఉపాధ్యక్షులు శ్రీనివాస్, తోర్పునూరి నరసింహ గౌడ్, ఆరుట్ల లింగస్వామి, తొర్పునూరి మల్లేష్ గౌడ్, గట్టు పవన్, నకరకంటి శ్రీశైలం, ఊదరి మారయ్య, చెవగోని మహేష్, జక్కర్తి శేఖర్, నల్ల పర్వతాలు, ఉయ్యాల పల్లవి,గంగిరెడ్డి నాగలక్ష్మి , బత్తుల శ్రీశైలం గౌడ్, మంచికంటి భాస్కర్, గుజ్జుల సురేందర్ రెడ్డి, అన్నెమోని గోవిందరాజు, ధర్మకర్తల మండలి బత్తుల విప్లవ గౌడ్, కాసుల వెంకటేష్, బాల్యం వెంకటాచలపతి, నల్ల గణేష్, ఆలయ అర్చకులు సంతోష్ కుమార్ శాస్త్రి భక్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆస్పత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించాలి

**చౌటుప్పల్, మార్చి 16ప్రభాతవార్త**

ఆసుపత్రి కి వచ్చే రోగులకు వైద్యాధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండి మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. సోమవారం చౌటుప్పల్ లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను తనిఖీ చేశారు. కలెక్టర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లోని ప్రతి విభాగాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు.ఆసుపత్రి లో వైద్యులు మరియు సిబ్బంది ఎంత మంది విధులు నిర్వహిస్తున్నారని, సంబంధిత అధికారులు అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోజు ఉదయం ఎంత మంది విధులు నిర్వహిస్తున్నారని , రాత్రి వేళలో కూడా ఎంతమంది సిబ్బంది విధులు నిర్వహిస్తుంటారని ఆరా తీశారు. ఎమర్జెన్సీ కేసులు వచ్చినపుడు ఇక్కడే వైద్యం అందిస్తారా , లేక బయటకు పంపిస్తారా అని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోజు ఓపి కి ఎంతమంది వస్తున్నారని ఓ.పి రిజిస్టర్ ను పరిశీలించారు. గత నెలలో ఈ ఆసుపత్రి లో ఎన్ని సాధారణ ప్రసవాలు జరిగాయని తెలుసుకున్నారు. కలెక్టర్ ఆసుపత్రి లోని వార్డులను తిరుగుతూ, పేషెంట్ల వద్ద కు వెళ్లి వారి ఆరోగ్యం పరిస్థితు లను గురించి అడిగి తెలుసుకున్నారు. వైద్యులు, సిబ్బంది సమయానికి అందుబాటులో ఉండి చికిత్సలు అందిస్తున్నారా అని పేషంట్ ను అడిగి తెలుసుకున్నారు. ఫార్మసి రూమ్ లో మందుల స్టాక్ రిజిస్టర్ ను,



మందులను పరిశీలించారు. అవసరమైన ఔషధాలు అన్ని అందుబాటులో ఉన్నాయా అని ఆరా తీశారు. గడువు ముగిసిన మందులను చెక్ చేయాలన్నారు. పేషెంట్లకు ఇచ్చే మందులను ఒకటికి రెండుసార్లు చెక్ చేసి ఇవ్వాలన్నారు. ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న బాలింతలతో కలెక్టర్ మాట్లాడారు. డెలివరీ సమయంలో డాక్టర్లు ఎలా చూసుకున్నారని, పుట్టిన బిడ్డ కి వ్యాక్సిన్ వేశారా అని అడిగారు. వాక్సిన్ ను అందుబాటులో ఉంచాలన్నారు. రోజు మంచి భోజనం పెడుతున్నారా భోజనం రుచి కరంగా వుంటుందా అని పేషెంట్లను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ మొగుదాల పావని రమేష్ గౌడ్, డా. అలివేలు, వైద్యులు సిబ్బంది సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కేజీబీవీ,సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**భువనగిరి రూరల్ మార్చి 16 ప్రభాతవార్త**



కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో,యుఆర్ఎస్ లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కారించాలని టిఎస్ యూటిఎఫ్ రాష్ట్ర కమిటీ సూచనతో సోమవారం జిల్లా కలెక్టరేట్ ముందు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ముక్కెర్ల యాదయ్య మెతుకు సైదులు, కేజీబీవీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ లక్ష్మీ ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,మూడు దశల పోరాటాలలో భాగంగా కేజీబీవీ, యుఆర్ఎస్ సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని, 29 రోజుల సమ్మె కాలానికి వేతనాన్ని వెంటనే విడుదల చేయాలని, మినిమం టైం స్కేలు వర్తింపజేయాలని, కేజీబీవీ మహిళా ఉపాధ్యాయులకు చైల్డ్ కేర్ లీవ్ మంజూరు చేస్తూ, నైట్ డ్యూటీలను మినహాయింపు చేసి కేర్ టేకర్లను నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈనెల 20 తారీకు లోపు ప్రభుత్వం స్పందించనట్లయితే చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఏ వెంకటాచారి , కేజీబీవీ జిల్లా కన్వీనర్ కే కవిత, యుఆర్ఎస్ నాయకులు యాకయ్య, ఎస్ ఎస్ ఏ నాయకులు నాగార్జున, పాండు, స్వామి, టీఎస్ యుటిఎఫ్ నాయకులు సుదర్శన్ రెడ్డి, డి వెంకన్న, డి రవి, అంజయ్య, ఎల్లయ్య, సోమయ్య,వెంకటేష్, నరసింహ, వివిధ విభాగాల ఉపాధ్యాయులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## గ్యాస్ బుకింగ్ సర్వర్ సమస్యలు

**వినియోగదారులకు ఇబ్బందులు,**

**వ్యాపారులకు హెచ్చరికలు**

**జాజిరెడ్డిగూడెం, మార్చి 16 (ప్రభాత వార్త):**

మండలంలో గ్యాస్ బుకింగ్ విషయంలో సర్వర్ సమస్యలతో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్యాస్ బుక్ చేయడానికి ప్రయత్నిస్తే సర్వర్ బిజీగా వస్తుండటం, బుకింగ్ చేసినప్పటికీ ఓటీపీ రావడం లేదని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గ్యాస్ ఏజెన్సీల వద్ద స్టాక్ ఉన్నప్పటికీ బుకింగ్ చేసి ఓటీపీ చెబితేనే డెలివరీ చేస్తామని చెప్పడంతో వినియోగదారులు గ్యాస్ కోసం పడిగాపులు కాచాల్సి వస్తోంది. ఈ సమస్యల వల్ల గ్యాస్ సిలిండర్ పొందడం ఆలస్యం అవుతోందని ప్రజలు చెబుతున్నారు.ఇదిలా ఉండగా మండలంలోని చిరు వ్యాపారస్తులు, హోటల్ యజమానులు కూడా గ్యాస్ కొరతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వ్యాపారం నడపడానికి గ్యాస్ అందుబాటులో లేక



కొందరు షాపులు మూసివేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.మరోవైపు చిరు వ్యాపారస్తులు ఇంట్లో ఉపయోగించే డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లతోనే జీవనం గడపాల్సి వస్తున్నా, వాటిని వాణిజ్య అవసరాలకు వాడితే చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరిస్తుండటంతో వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సర్వర్ సమస్యలను వెంటనే పరిష్కరించి గ్యాస్ సరఫరాను సక్రమంగా చేయాలని వినియోగదారులు కోరుతున్నారు.

## కోతుల కుక్కల బెడదను నివారించాలి

**వలిగొండ మార్చి 16 ప్రభాతవార్త:**

బిజెపి మండల అధ్యక్షుడు బొల్లా సుదర్శన్ ఆధ్వర్యంలో వలిగొండ పట్టణంలో కోతులు,కుక్కలు బెడద నుండి ప్రజలకు విముక్తి కలిగించాలని, అదేవిధంగా పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రిలో రేబిస్ వాక్సిన్ అందుబాటులో ఉంచాలని, 24 గంటలు వైద్య సదుపాయం కల్పించాలని స్థానిక సర్పంచ్ కుంభం వెంకటపాపిరెడ్డి కి వినతిపత్రం అందించారు బందారపు లింగస్వామి, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చు శ్రీనివాస్, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి గంగదరి దయాకర్,బీజేపీ వార్డు సభ్యులు మైసోళ్ల రామనర్సు, దంతురి అరుణ్ ,బీజేపీ మండల కార్యదర్శులు కీర్తి వెంకటేష్, మైసోళ్ల మత్స్యగిరి,బీజేవైయం అసెంబ్లీ కన్వీనర్ బుంగమట్ల మహేష్,బీజేపీ నాయకులు పాతకోట నరేష్,ఎర్రబోలు జంగయ్య, సోమ శ్రవణ్ కుమార్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## నానో యూరియాతో ఖర్చు తక్కువ అధిక దిగుబడి

**.... కెవికె శాస్త్రవేత్త నరేష్**



**నేరేడుచర్ల మార్చి 16 ప్రభాతవార్త** నానో యూరియా వినియోగంతో వ్యవసాయంలో ఖర్చు తక్కువ అధిక దిగుబడి సాధించవచ్చని గడ్డిపల్లి కె వి కే సీనియర్ శాస్త్రవేత్త డి నరేష్ అన్నారు,సోమవారం మండల పరిధిలోని దిర్శించర్ల రైతు వేదికలో మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో డిఏపి వాడకం వాటి ఉపయోగాలపై రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఇఫ్ కో జిల్లా మేనేజర్ వెంకటేశ్వర్లు తో కలిసి మాట్లాడుతూ సాంప్రదాయ యూరియా బస్తాల కంటే తక్కువ ధర రవాణా సులభం పర్యావరణహితం కలిగిన నానో యూరియా 500 ఎంఎల్ బాటిల్ 50 కిలోల యూరియా బస్తాతో సమానంగా పని చేస్తుందని తెలిపారు. పంటలకు అవసరమైన నైట్రోజన్ ను సమర్ధవంతంగా అందించి నేల ఆరోగ్యాన్ని కాపాడుతుందన్నారు. అలాగే వరి పైరులో సస్యరక్షణ చర్యలు, వెద చల్లడం పద్ధతి మరియు డ్రమ్ సీడ్ పద్ధతి, తెగుళ్ల తదితర విషయాలపై అవగాహన కలిగించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జావేద్, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు అన్వేష్, సంధ్య మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా అమర జీవి జయంతి

నేరేడుచర్ల మార్చి 16 ప్రభాతవార్త



అమరజీవి పొట్టి శ్రీరాములు 125 జయంతిని నేరేడుచర్లలో సోమవారం వాసవి వనిత క్లబ్బుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు , ఈ సందర్భంగా వాసవిక్లబ్ అధ్యక్షుడు నీల రామ్మూర్తి మాట్లాడుతూ తమిళనాడు రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ కలిసి ఉన్నప్పుడు తెలుగు ప్రజలను అవమాన పరుస్తూ ఉంటే తట్టుకోలేక ప్రత్యేక రాష్ట్రం కావాలని 58 రోజులు నిరాహార దీక్ష చేసి ప్రాణ త్యాగం చేసి తెలుగు రాష్ట్రాన్ని సాధించిన మహా నాయకుడు అని అన్నారు ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ కార్యదర్శి చెరుకు రాము కోశాధికారి చారుగుండ్ల వెంకటేశ్వర్లు వనిత క్లబ్ కార్యదర్శి జగిని శ్రీవాణి రాచకొండ శ్రీనివాసరావు కందిబండ శ్రీనివాసరావు కొత్త లక్ష్మణ్ జూలూరు అశోక్ ఊటుకూరు నటరాజ్ ఉప్పల పుల్లయ్య పాల్వాయి గోపాలకృష్ణ పోలిశెట్టి వెంకటేశ్వర్లు తడకమళ్ళ పరమేశం కన్నగుండ్ల శ్రీనివాస్ తాళ్లూరు శ్రీనివాస్ నీల శ్రీనివాస్ గుంటూరు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీస్వయంభూ శివలింగమునకు ఏకాదశ రుద్రాభిషేకములు



**మేళ్ళచెర్వు మార్చి 16 ప్రభాతవార్త:** స్థానిక శ్రీఇష్టకామేశ్వరీ సమేత శ్రీ స్వయంభూ శంభులింగేశ్వరస్వామివారి ఆలయములో ప్రదోషవ్రతం సోమవారం సంధర్భముగా శ్రీ న్వ య ం భ ూ శి వ లి ం గ ము న కు మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాబి షేకములు, బిల్వాఅర్చనలు, పంచామృత అభిషేక ములు,నందీశ్వరునికి విశేష అర్చనలు, ఆరాధనలు, మహాలింగార్చన, హారతులు, దైవనామస్మరణ భజనలు, గుడిసేవలు, అన్నప్రసాద వితరణ, విశేష అర్చనలు, ఆరాధనలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో చైర్మన్ వెండ్లి లచ్చయ్య, కార్యనిర్వహణాధికారి నాగేళ్ళ శంభిరెడ్డి, కొంకపాక శివ విష్ణువర్ధన శర్మ, శివ ధనుంజయ శర్మ, సాయిమహేశ్ శర్మ, కూన్రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డి, ధర్మకర్తలు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై రైతు సోదరులకు శిక్షణ

పాలకీడు మార్చి 16, ప్రభాతవార్త

పాలకీడు మండల రైతులకు కోమటికుంట గ్రామపంచాయతీ కార్యాలయం నందు రైతు సోదరులకు ప్రకృతి వ్యవసాయం పై శిక్షణ మరియు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సహజ



వ్యవసాయం అనేది రసాయన ఎరువులు, పురుగుమందులు వాడకుండా ప్రకృతి సిద్ధమైన పద్ధతుల్లో స్థానిక వనరులతో ( గోవు ఆధారత) చేసే లాభదాయక సాగు విధానం సుభాష్ పాలేకర్, ప్రాచుర్యంలోకి తెచ్చిన ఈ విధానం నేల సారాన్ని పెంచి తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడిని అందిస్తుందని కెవికె గడ్డిపల్లి సీనియర్ శాస్త్రవేత్త నరేష్, వివరించారు. అదేవిధంగా జీవామృతం, ఘనజీవామృతం నీమాస్త్రం, ఆచాధన(మల్చింగ్ ). వంటి తయారీ విధానాన్ని మరియు వాటి యొక్క ప్రయోజనాలను వివరించడం జరిగింది. సహజ వ్యవసాయం వలన తక్కువ పెట్టుబడి, నాణ్యమైన ఆహారం, నీటి పొదుపు మరియు నేల సంరక్షణ జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులకు పలు సలహాలు మరియు సూచనలు అదేవిధంగా పంట మార్పిడి గురించి కూడా సూచించడం జరిగినది. ఈ కార్యక్రమంలో బి కళ్యాణ్ చక్రవర్తి మండల వ్యవసాయ అధికారి,ఇఫ్కో ఉమ్మడి జిల్లా మేనేజర్ వెంకటేశ్వర్లు, పి గోపి వ్యవసాయ విస్తరణ అధికారి, కోమటికుంట గ్రామపంచాయతీ సర్పంచ్ వడిత్యా సునీత, పంచాయతీ కార్యదర్శి నాగలక్ష్మి, మరియు రైతులు పాల్గొనడం జరిగింది.

## నూతన పంచాంగమును ఆవిష్కరించిన రాష్ట్ర అధ్యక్షులు ఫణికుమార్ శర్మ

మేళ్ళచెర్వు మార్చి 16 ప్రభాతవార్త:



స్థానిక శ్రీకస్తూరి వెంకటేశ్వర కళ్యాణమండపములో సోమవారం బ్రాహ్మణ అర్చక సంఘ ఆధ్వర్యములో పరాభవ నామ నూతన సంవత్సర పంచాంగమును రాష్ట్ర అర్చక, బ్రాహ్మణ సంఘ అధ్యక్షులు అన్నంబట్ల ఫణికుమార్శర్మ హర్షధ్వానాలమధ్య ఆవిష్కరించారు. సకాలంలో వర్షాలు కురవాలని, పాడీ పంటలు పుష్కలంగా లభించాలని ప్రార్థించారు. పరాభవనామ సంవత్సరములో రాజు భాధ్యతలను గురువు, మంత్రి భాధ్యతలను కుజుడు, సేనాధిపతి చంద్రుడు, సస్యాధిపతి శుక్రుడు, ధాన్యాధిపతి బుదుడు, అర్ఘాధిపతి రవి, మేఘాధిపతి చంద్రుడు, నీరసాదిపతిగా శుక్రుడు బాధ్యతలను నిర్వహిస్తారని వివరించారు. ఈ కార్యక్రమాలలో రాష్ట్ర, జిల్లా వెద్దలు దౌలతాబాద్ వాసుదేవశర్మ, పోతులపాటి రామలింగేశ్వరశర్మ, నందనం హరికిషనశర్మ, కొంకపాక రాధాకృష్ణమూర్తి శర్మ, విష్ణువర్ధన్శర్మ, ధనుంజయశర్మ, ప్రసాద్శర్మ, భానుకిరణ్శర్మ, వీరశర్మ తో పాటు పెద్ద సంఖ్యలో వేదపండితులు, బ్రాహ్మణోత్తములు, దేవాలయాల అర్చకులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

**నేరేడుచర్ల మార్చి16 ప్రభాతవార్త** నేరేడుచర్ల లోని పెద్ద మసీదులోహుజూర్ నగర్ నియోజక వర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ సరికొప్పుల నాగేశ్వర రావు ఆధ్వర్యం లో సోమవారం సాయంత్రం ఇఫ్తార్ విందు ఇచ్చారు,ఈ సందర్భంగా సరికొప్పుల నాగేశ్వర రావు మాట్లాడుతూ రంజాన్ పవిత్ర మాసం లో ఎంతో నియమ నిష్ఠల తో ఉపవాస దీక్ష చేస్తున్న ముస్లిం సోదరులకు ఇఫ్తార్ ఇవ్వడం చాలా ఆనందంగా ఉంది అని హిందూ ముస్లింలు ఐక్యతతో ముందుకు సాగాలి అని, అలాంటి అప్పుడే సమాజం లో బలంగా ముందుకు వెళ్తాం అని రంజాన్ మాసం అంటే ఓపిక, ప్రేమ, సహనం ఇవి అన్ని పాటిస్తూ ముస్లిం సోదరులు ఈ దీక్షను కొనసాగిస్తారని తెలిపారు, ఈ కార్యక్రమం లో కొమ్మురాజు శ్రీను, సాయి చరణ్, అనిల్ నాయుడు,ప్రసాద్, అర్జున్, ఇబ్రహీం, గౌస్, ఇస్యక్, ఖాజా, అక్బర్, రహీం, ముస్లిం పెద్దలు,ముస్లిం సోదరులు, జన సైనికులు పాల్గొన్నారు

## బాధితుల ఇంటివద్ద నుంచే కేసు నమోదు

**యఫ్.ఐ.ఆర్. కాపీ అందజేత**



**మేళ్ళచెర్వు మార్చి 16 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన మేళ్ళ చెరువులో సోమవరాం పాతకక్షలు, పాత గొడవలు మనస్సులో పెట్టుకొని మొర్రిమేకల మల్లమ్మపై మొర్రిమేకల వీరయ్య, సోమమ్మ దాడిచేసారు. వెంటనే సమాచారం తెలుసుకున్న యస్.ఐ. పరమేశ్, బాధితురాలి ఇంటి వద్దకు చేరుకోని సంఘటనా స్థలాన్ని పరిశీలించి, వివరాలు తెలుసుకోని, మల్లమ్మ నుంచి ఫిర్యాధు తీసుకోని, వీరయ్య, సోమమ్మపై కేసులు నమోదు చేసారు. మల్లమ్మకు యఫ్.ఐ.ఆర్. కాఫీలను అందచేసారు. బాధితులకు సత్వరమే సేవలు అందిస్తూ, బాధిత కుటుంబాలకు అండగా ఉంటున్నామని యస్.ఐ. పరమేశ్ వివరించారు.

## యం.యల్.ఏ. సామేలు వాఖ్యలకు నిరసనగాఅర్చక, బ్రాహ్మణ సంఘాల ధర్నా

మేళ్ళచెర్వు మార్చి 16 ప్రభాతవార్త:



స్థానిక తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో సోమవారం అర్చక, బ్రాహ్మణ సంఘాల ఆధ్వర్యములో ధర్నా, నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఇటీవల తుంగతుర్తి యం.యల్.ఏ. సామేలు, వేదపండితులు, బ్రాహ్మణులు, అర్చకుల పట్ల అసభ్యంగా మాట్లాడినందుకు తీవ్రంగా ఖండిస్తున్నామని, సామేలుపై చట్టపరమైన చర్యలు తీసుకోఖ్వాలని, అర్చక సంఘాల బాధ్యులు డిమాండ్ చేసారు. తహశీల్దార్ నూకల రాజేంధర్రెడ్డి, యస్.ఐ. పరమేశ్రకు వినతి పత్రాలు అంద చేసారు. ఈ కార్యక్రమాలలో రాష్ట్ర, జిల్లా, మండల అర్చక, బ్రాహ్మణ సంఘాల పెద్దలు అధిక సంఖ్యలో వేదపండితులు, అర్చకులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ మోడల్ కాలనీలో ఇండ్లు అందిస్తాం

**లబ్ధిదారుల డ్రాఫ్ట్ మాత్రమే విడుదల చేశాం**
**జాబితా పై అభ్యంతరాలు ఉంటే తెలపాలి**
**ఆర్డీవో వి.శ్రీనివాసులు**



**హుజూర్ నగర్ టౌన్, మార్చి16, ప్రభాతవార్త :** హుజూర్ నగర్ పట్టణంలో అర్హులైన పేదలందరికీ మోడల్ కాలనీలో సింగిల్ బెడ్ రూమ్ అందిస్తామని ఆర్డిఓ శ్రీని వాసులు తెలిపారు. సోమవారం పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం లో ఇందిరమ్మ ఇండ్ల పై జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. మోడల్ కాలనీ ఇండ్లకు సంబంధించి దరఖాస్తు చేసుకున్న వారందరి పేర్లు పరిశీలిస్తామని అన్నారు. రెవెన్యూ అధికారులు శనివారం విడుదల చేసిన డ్రాఫ్ట్ జాబితాను పై ఏమైనా అభ్యంత రాలు స్వీకరిస్తామని తెలిపారు. మొదట అధికారులు విడుదల చేసిన జాబితా ఫైనల్ జాబితా కాదన్నారు. ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులు స్వీకరిస్తున్నామని తెలిపారు వారం రోజులపాటు అభ్యంత రాలు స్వీకరించి వాటిని పరిశీలించి ఫైనల్ జాబితాను మళ్ళీ విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. జాబితాలో ఎవరైనా అనర్హుల పేర్లు ఉంటే ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు. మున్సిపల్ చైర్మన్ దొంతగారి శ్రీనివాస్ మాట్లాడుతూ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో పట్టణంలోని పేదలకు కార్మికులకు ఇల్లు అందించేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున రావు, తహ సిల్దార్ బండ కవిత కమిషనర్ బి శ్రీనివాస్, వివిధ వార్డులకు చెందిన కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## నాణ్యమైన వైద్య సేవలందించాలి..

ఘనంగా వేద కిడ్నీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రారంభోత్సవం

ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి.

సూర్యాపేట,మార్చి 16 (ప్రభాత వార్త) :



నాణ్యమైన వైద్య సేవలు అందించాలని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని విద్యానగర్ చౌరస్తాలో ప్రముఖ వ్యాపారవేత్త గుర్రం సత్యనారాయణ రెడ్డి మేనేజింగ్ డైరెక్టర్ గా నెలకొల్పిన వేద కిడ్నీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ప్రారంభించి మాట్లాడారు. జిల్లా కేంద్రం ఏర్పాటుతో సూర్యాపేట విద్య, వైద్య, వ్యాపార హబ్‌గా మారిందన్నారు. పేదలకు సుదూర ప్రాంతాలకు వెళ్లకుండా అన్ని వసతులతో ఆసుపత్రి ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అతి తక్కువ ఖర్చుతో అత్యాధునిక వసతులతో మెరుగైన సేవలందించి పేరు తెచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, ఉప్పల ఆనంద్, దాట్లర్ల సాయి కుమార్



రెడ్డి, ప్రవళిక రెడ్డి, మాజీ జెడ్పిటిసి జీడీబిక్షం, తదితరులు పాల్గొన్నారు.

### మెరుగైన సేవలందించాలి.

ఏఐసిసి సభ్యులు సర్వోత్తమ్ రెడ్డి.

రోగులకు మెరుగైన సేవలందించాలని ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత, రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్, ప్రముఖ వ్యాపార వేత్త సంకినేని కృష్ణారావులు అన్నారు. విద్యానగర్ చౌరస్తాలో ఉన్న వేద కిడ్నీ స్పెషాలిటీ ఆసుపత్రిలో పలు సర్జరీలకు సంబంధించిన థియేటర్ రూమ్ లను ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొండపల్లి దిలీప్ రెడ్డి, అయూబ్ ఖాన్, గునగంటి హేమ సతీష్, చింతమల్ల రమేష్, ధరావత్ వీరన్న నాయక్, రాచకొండ శ్రీను, రాంబాబు, అబ్దుల్ రహీం, వాసుదేవ రావు, నాగెల్లి అరుణ్ కుమార్ తో పాటు జిల్లాలోని ప్రముఖ వ్యాపారవేత్తలు, రాజకీయ నాయకులు పెద్ద ఎత్తున ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కార్యాలయాల ఫైల్స్ సక్రమంగా క్రమపద్ధతిలోఉండాలి



సూర్యాపేట, మార్చి16, ప్రభాతవార్త:

సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా ,"సి" సెక్షన్, జిల్లా కోశాధికారి కార్యాలయం, జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయం, ఎన్ఐసి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కార్యాలయం, జిల్లా పంచాయతీ అధికారి, హౌసింగ్ కార్యాలయం, తదితర ప్రభుత్వ కార్యాలయా లను సోమవారం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆకస్మికంగా తనిఖీ చేసి కార్యాలయాలు పరిశుభ్రంగా ఉన్నాయా అని పరిశీలించారు ఫైల్స్, పిఆర్ రిజిస్టర్, హాజరు పట్టికను పరిశీలించి అన్ని సక్రమంగా ఉన్నాయో లేదో అని తనిఖీ చేశారు, అన్ని కార్యాలయాల ఫైల్స్ సక్రమంగా క్రమ పద్ధతిలో ఉండాలని, కార్యాలయాలు పరిశుభ్రంగా ఎలాంటి చెత్తాచెదారం లేకుండా ఉండాలని, హాజరు, పి ఆర్ రిజిస్టర్లు, కార్యాలయాల ఫైల్స్ సక్రమంగా నిర్వహించాలని ప్రతి కార్యాలయ సిబ్బంది సమయపాలన పాటించాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట ఏవో సుదర్శన్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వసతి గృహాల్లో రుచికరమైన ఆహారంను అందించాలి

చౌటుప్పల్, మార్చ్ 16 (ప్రభాత వార్త)

పాఠశాలలో చదివే విద్యార్థులకు మెనూ ప్రకారం మంచి రుచికరమైన ఆహారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. సోమవారం చౌటుప్పల్ మండలం అంకిరెడ్డిగూడెంలోని మైనారిటీ వెల్ఫేర్ పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పాఠశాలలో ఎంతమంది విద్యార్థులు చదువుతున్నారని, విద్యార్థులకు బోధించేందుకు ఎంతమంది టీచర్లు ఉన్నారని అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకం ఏర్పాట్లను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన మరియు రుచికరమైన ఆహారం అందించాలని, ఎప్పటికప్పుడు తాజాగా ఉన్న కూరగాయలు మాత్రమే వంటకు ఉపయోగించాలన్నారు. విద్యార్థులకు భోజనం వడ్డించే ముందు అధికారులు తప్పనిసరిగా రుచి చూసిన తర్వాతనే విద్యార్థులకు వడ్డించాలన్నారు. పాఠశాల వంటగదిని పరిశీలించి విద్యార్థులకు వండుతున్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థుల డార్మిటరీ హాల్ ను కలెక్టర్ పరిశీలించి గదిలో సీలింగ్ ఫ్యాన్లు అన్ని పని చేస్తున్నాయా అని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. మరుగుదొడ్లను పరిశీలించగా టాయిలెట్స్ పరిశుభ్రంగా లేవని,తలుపులు కూడా సరిగా లేవని వెంటనే మరమ్మతులు చేయించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అనంతరం 10వ తరగతి విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షలు జరుగుతున్నందున కష్టపడి చదివి మంచి ఉత్తీర్ణత ఫలితాలు



సాధించాలని,వెనుకబడిన సబ్జెక్టుల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి చదవాలని విద్యార్థులకు కలెక్టర్ సూచనలు చేశారు. పరీక్షలు వ్రాసే సమయంలో భయాందోళనకు గురి కాకుండా మంచి ప్రశాంత వాతావరణంలో పరీక్షలు వ్రాయాలన్నారు. 10 వ తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించడం ద్వారా భవిష్యత్ లో ఉన్నత చదువులకు వెళ్ళవచ్చని అన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి మంచి మార్కులతో పాస్ అవ్వాలని కలెక్టర్ విద్యార్థులకు తెలిపారు. ఈ సందర్భంగా 10వ తరగతి పరీక్ష వ్రాసే విద్యార్థులకు కలెక్టర్ ఆల్ ది బెస్ట్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ ప్రిన్సిపాల్ చెన్నూరు బాలకిషన్, డిప్యూటీ వార్డెన్ మాజిద్ ఖాన్, సంబంధిత అధికారులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ కార్మికుల 'చలో హైదరాబాద్' పిలుపు

గుండాల, మార్చి 16 ప్రభాతవార్త:

గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న కార్మికుల హక్కుల సాధన కోసం నిర్వహిస్తున్న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గుండాల మండలంలోని గ్రామ పంచాయతీ సిబ్బంది నిర్ణయించారు. ఈ నేపథ్యంలో మంగళవారం మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న కార్మికులు విధులకు హాజరు కావడం సాధ్యం కాదని, ఒక రోజు సెలవు మంజూరు చేయాలని మండల పంచాయతీ అధికారి ఎండి సలీంకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు ఇటుకల పరశురాములు మాట్లాడుతూ గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న సిబ్బందికి ప్రభుత్వం ప్రకటించిన కనీస వేతనం అమలు చేయాలని, పని ఒత్తిడిని తగ్గించాలని డిమాండ్ చేశారు. తమ న్యాయమైన హక్కుల సాధన కోసం ప్రతి కార్మికుడు హైదరాబాద్‌లోని ఇంద్రాపార్క్ వద్ద జరిగే ధర్నాలో పాల్గొని ఉద్యమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అదే విధంగా మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేసి, ప్రతి ఉద్యోగికి అతని పనికి తగ్గ విధులను మాత్రమే అప్పగించాలని తెలిపారు. ప్రతినెలా గ్రీన్ ఛానల్ ద్వారా జీతాలు చెల్లించడంతో పాటు అర్హులైన కార్మికులను రెగ్యులర్ చేయాలని ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం చేపడుతున్న ఈ ఉద్యమంలో మండలంలోని గ్రామ పంచాయతీ సిబ్బంది పెద్దఎత్తున పాల్గొననున్నట్లు సంఘం నాయకులు తెలిపారు.

# 28న జాతీయ లోక్ అదాలత్

అత్యధిక కేసులు పరిష్కరించేలా అధికారులు సహకరించాలి

భువనగిరి రూరల్ మార్చి 16 ప్రభాతవార్త

జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో సంస్థ కార్యదర్శి వి. మాధవి లత ఆధ్వర్యంలో జూనియర్ సివిల్ జడ్జి కోర్టును సందర్శించి బార్ అసోసియేషన్ అధ్యక్షులు, న్యాయవాదులు, పోలీసులతో కోర్టు హాలులో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మార్చి 28 న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ లో అత్యధిక కేసులు పరిష్కారానికై తగిన చర్యలు తీసుకోవాలని, యాదాద్రి కోర్టు పరిధిలో అత్యధిక కేసులు పెండింగులో ఉన్నందున అధిక మొత్తములో రాజీ పడదగు కేసులును పరిష్కరించేలా న్యాయవాదులు, పోలీసు యంత్రాంగం ప్రత్యేక టీములను ఏర్పాటు చేసి రాజీకి ఆమోదయోగ్యమైన అన్ని కేసులలో లోక్ అదాలత్ నోటీసులు అందించేసి ఇరుపక్షాల మధ్య రాజీ కుదిరించవచ్చని, ఈ వెసులుబాటును కక్షి దారులు సద్వినియోగం చేసుకునేలా చూడాలని అన్నారు. కోర్టు పరిధిలోని ప్రతి కక్షి దారునికి సమాచారం అందించాలని సూచించారు. ఈ సమావేశములో యాదాద్రి జూనియర్ సివిల్ జడ్జి కె. చండీశ్వరి దేవి, ఎ పి పి ఒ అవినాష్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీహరి, ఉపాధ్యక్షులు పెంట రమేష్, కార్యదర్శి కృష్ణయ్య, న్యాయవాదులు స్వామి, మీడియేషన్ న్యాయవాది రాజిరెడ్డి మరియు ఇతర న్యాయవాదులు , రాజపేట ఎస్. ఐ లింగారెడ్డి, యాదగిరిగుట్ట ఎస్. ఐ లు కృష్ణ స్వామి, లక్ష్మారెడ్డి, ట్రాఫిక్ ఎస్. ఐ. దేవేందర్, కోర్టు కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.



## రైతులు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను సద్వినియోగం చేసుకోవాలి.

తుంగతుర్తి . మార్చి 16. ప్రభాతవార్త

గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎ డి డాక్టర్ వెంకన్న అన్నారు. సోమవారం మండల పరిధిలోని అన్నారం గ్రామంలో గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని ఆకస్మికంగా సందర్శించి మాట్లాడుతూ రైతులు గాలికుంటు వ్యాధి నివారణకు ఇచ్చే ఉచిత టీకాలను ఉపయోగించుకోవాలని అన్నారు. ప్రస్తుతం గాలికుంటు వ్యాధి టీకాలను పశువులకు వేయగానే ఓటీపీ ప్రతి రైతుకి వస్తుందని ఆ ఓటిపి పశువైద్యశిబ్బందికి తెలిపిన తర్వాతనే వ్యాక్సినేషన్ పూర్తి అవుతుందని అన్నారు . ప్రతి రైతు గాలికుంటు వ్యాధి పై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఇలా ఓటిపి ద్వారా వ్యాక్సినేషన్ చేయడం వలన ప్రతి రైతుకు ఎన్ని పశువులు ఉన్నాయో కూడా ఖచ్చితంగా తెలుస్తుందని అన్నారు. గ్రామంలో 22 ఆవులకి 86 గేదెలకి టీకాలు వేసినట్లు తెలిపారు . ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి డాక్టర్ నరేష్ ,సిబ్బంది రాజశేఖర్ ,రవి ,లింగయ్య ,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 31తేది లోపు వంద శాతం ఇంటి పన్నును వసూల్ చేయాలి

## ....స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు

రాజాపేట, మార్చి 16 ప్రభాతవార్త



మార్చి 31తేది లోపు వంద శాతం ఇంటి పన్నును వసూల్ చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు సూచించారు. సోమవారం రాజాపేట మండలం లోని దూది వెంకటా పురం, రేణికుంట గ్రామం లో వివిధ కార్యక్రమాలలో పాల్గొన్నారు..రాజాపేట మండలం దూదివెంకటాపురం గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కార్యక్రమాలలో ప్రజల భాగస్వామ్యం చాలా ముఖ్యమని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారులకు చేరేలా గ్రామస్థులు సహకరించాలని కోరారు. గ్రామ సమస్యలను గ్రామ సభలోనే చర్చించి పరిష్కరించన్నారు. గ్రామ అభివృద్ధి కోసం అధికారులు, ప్రజలు కలిసి పనిచేయాలని ఆయన పేర్కొన్నారు. రేణికుంట గ్రామం లో మండల పరిషత్ ప్రైమరీ స్కూల్ ను సందర్శించారు. అక్కడ విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, నాణ్యమైన భోజనం అందించాలన్నారు . పిల్లలకు పరిశుభ్రంగా, పోషకాహారంతో కూడిన ఆహారం అందించాల్సిన అవసరం ఉందని పాఠశాల సిబ్బందికి సూచించారు. మంచి నీటి సౌకర్యాన్ని పరిశీలించారు. విద్యార్థుల ఆరోగ్యం మరియు చదువుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆయన ఉపాధ్యాయులకు సూచించారు. నర్సరీని సందర్శించి అక్కడ మొక్కల పెంపకం, సంరక్షణ గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. మొక్కలను సక్రమంగా పెంచి గ్రామాలలో విస్తృతంగా నాటే కార్యక్రమాలు చేపట్టాలని చెప్పారు. పర్యావరణ పరిరక్షణలో మొక్కల పెంపకం కీలక పాత్ర పోషిస్తుందని, ప్రతి ఒక్కరూ చెట్లను నాటడంతో పాటు వాటిని సంరక్షించాల్సిన బాధ్యత ఉందని తెలిపారు. గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని అదనపు కలెక్టర్ సందర్శించారు. సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్‌ను పరిశీలించారు. సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు . గ్రామ ప్రజలకు అవసరమైన సేవలను త్వరితగతిన అందించాలన్నారు .మార్చి 31తేది లోపు వంద శాతం ఇంటి పన్ను ను వసూల్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ సెక్రెటరీ కిషన్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఘనం గా సముద్రాల రవి జన్మదిన వేడుకలు...

ఆలేరు, మార్చి 16,ప్రభాతవార్త :



ఆలేరు పట్టణ ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి సముద్రాల రవి జన్మదిన ఘనం నిర్వహించరూ. ఈ సందర్భంగా ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, కైలాసపురం వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ వ్యవస్థాపకులు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి శుభాకాంక్షలు తెలిపారు. యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి వారి లడ్డూ ప్రసాదాన్ని అందజేసి, శాలువాతో సత్కరించి ఆశీర్వదించారు. అలాగే కైలాసపురం అమ్మవారి మెమెంటోను సముద్రాల రవి అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను ఇప్పించాలి



ఆలేరు,, మార్చి 16, ప్రభాతవార్త :

పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను ఇప్పించాలని శ్రీనివాసపురం సర్పంచ్ వడ్ల శోభన్ బాబు అన్నారు. సోమవారం ఆలేరు మండలం శ్రీనివాసపురం గ్రామంలో జాతీయ గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కొలనుపాక పశు వైద్యశాల పశు వైద్య పశు గణాంక అధికారి పెండెం శ్రీనివాస్ మాట్లాడుతూ. గ్రామంలో 45 రోజులపాటు అన్ని పశువులకు ఉచితంగా రైతుల బావుల వద్ద టీకాలు ఇవ్వడం జరుగుతుందని, 100 పశువులకు గాలికుంటు టీకాలు ఇప్పించుకోవాలని అన్నారు. గ్రామంలో అన్ని ఆవులకు, గేదెలకు గాలికుంటు రాకుండా ముందస్తు టీకాలు ప్రతి పాడి రైతు తప్పనిసరిగా వేయించుకోవాలని, తమ పశు సంపదను గాలికుంటు వ్యాధి నుండి రక్షించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు గిరిపోయిన పరుశురాం ,వడ్ల స్వామి వడ్ల నాగయ్య ,చౌదబోయిన చక్రం, భాస్కర్, మహేష్, వరలక్ష్మి, మనీషా పాల్గొన్నారు

## పారిశుద్ధ్య కార్మికులను సన్మానించిన సర్పంచ్



తుర్కపల్లి, మార్చి 16 ప్రభాతవార్త

తుర్కపల్లి మండలం తిరుమలపురం గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులను సర్పంచ్ దోనికేన రేణుక వెంకటేష్ యాదవ్ సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో ప్రతిరోజు పారిశుద్ధ్య పనుల్లో నిమగ్నమై గ్రామానికి సేవలను అందిస్తున్న కార్మికులను సన్మానించడం సంతోషంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నూకల శ్రీనివాస్ యాదవ్, వార్డు సభ్యులు వంగ కరుణాకర్ రెడ్డి, గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు

## చెల్మిడి దంపతుల ఇఫ్తార్ విందు

రాజాపేట, మార్చి 16 ప్రభాతవార్త



రంజాన్ పండుగ పురస్కరించుకొని రాజాపేట లోని ముస్లిం సోదరులకు సోమవారం సాయంత్రం రాజపేట వార్డు సభ్యురాలు చెలిమిడి రేవతి వెంకటేష్ దంపతులు ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షులు ఎర్రగోకుల జశ్వంత్, పిఎ ఎస్ సి ఎస్ మాజీ వైస్ చైర్మన్ కాకర్ల ఉపేందర్ ,రాజపేట పట్టణ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బెడిద వీరేశం, గొల్లపల్లి సాయి, ఎండి ఉస్మాన్, ఎండి గోరిమియా, ఎండి తాయాబలి, మహమ్మద్ మద్దూం, ఎండి జహంగీర్, హైమద్,ఎండి కాజా తదితరులున్నారు.

## పుత్ర కామేష్టి యాగాన్ని విజయవంతం చేయాలి

తుర్కపల్లి, మార్చి 16 ప్రభాతవార్త



ఏప్రిల్ 6వ తేదీన నిర్వహిస్తున్న పుత్ర కామేష్టి యాగాన్ని విజయవంతం చేయాలని శ్రీ పాండురంగ ఆశ్రమం నిర్వాహకులు అప్పల సత్యనారాయణ శర్మ అన్నారు. సోమవారం తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో పుత్ర కామేష్టి యాగము కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంతానం కలగక చాలామంది దంపతులు అనేక రకాల ఇబ్బందులు పడుతున్నారని, ఈ పుత్ర కామేష్టి యాగం వలన సంతానం కలుగుతుందని ఏప్రిల్ 6న నిర్వహిస్తున్న యాగంలో పాల్గొనాలని కోరారు.

## గ్యాస్ ధరలు తగ్గించాలి.



తుర్కపల్లి, మార్చి 16 ప్రభాతవార్త

గ్యాస్ ధరలను నిత్యవసర వస్తువుల ధరలను తగ్గించాలని సిపిఐ మండల కార్యదర్శి సిల్వేరు దుర్గయ్య అన్నారు. సోమవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేసి డిప్యూటీ తాసిల్దార్ కల్పన కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇరాన్ పై జరుగుతున్న యుద్ధాలపై అమెరికా సామ్రాజ్యవాదం నశించాలని ,భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ చొరవ తీసుకొని శాంతి మార్గానికి బాటలు వేయాలని, పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని, సామాన్య ప్రజలకు గ్యాస్ను సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల మాజీ కార్యదర్శి కలకుంట్ల సత్యనారాయణ ,నాయకులు గుంటుపల్లి సత్తయ్య ,బొట్ల భూమయ్య, పకీర నాయక్, కటకం మల్లేష్, శ్రీశైలం పాల్గొన్నారు

## బెల్టు షాపులను తక్షణమే మూసివేయాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త:

గ్రామాల్లో బెల్టు షాపులను తక్షణమే మూసివేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం నేషనల్ కోఆర్డినేటర్ ఆకుల స్వామి వివేక్ పటేల్ డిమాండ్ చేశారు. కాల్వశ్రీరాంపూర్, పెద్దపల్లి మండలాల్లోని కిరాణ షాపుల్లో విచ్చలవిడిగా మద్యం విక్రయిస్తున్నారని, దీనివల్ల యువత మద్యానికి బానిసలై చదువుకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి



తుర్కపల్లి, మార్చి 16 ప్రభాతవార్త

గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కే .రమేష్ అన్నారు. సోమవారం తుర్కపల్లి మండలం వెంకటాపురం గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ కర్రే మాధవి కరుణాకర్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రమేష్ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న గేదలు, ఆవులకు గాలికుంటు వ్యాధి రాకుండా ముందస్తుగా ఇప్పించాలని అన్నారు. గ్రామంలో 182 పశువులకు టీకాలను పంపిణీ చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ రామచంద్రారెడ్డి, డాక్టర్ రామారావు ,జిఎం మహేష్, హర్ష, ఎల్ ఎస్ ఏ శేఖర్, వెటర్నరీ అసిస్టెంట్లు శంషుద్దీన్ ,రాఘవేంద్ర, రైతులు గుంటి మహేష్, స్వప్న పాల్గొన్నారు

## రాష్ట్ర బడ్జెట్‌లో విద్యకు 30శాతం నిధులు కేటాయించాలి : ఎస్ఎఫ్ఐ.

**దేవరకొండ, మార్చి 16,ప్రభాత వార్త :**
భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో దేవరకొండ పట్టణ కేంద్ర సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్ మాట్లాడుతూ ఈ నెల 20వ తేదీన అసెంబ్లీలో ప్రవేశ పెట్టె రాష్ట్ర బడ్జెట్‌లో విద్యా రంగానికి 30 నిధులు కేటాయించాలని అన్నారు. విద్య అనేది సమాజ అభివృద్ధికి, దేశ భవిష్యత్తుకు మూలస్తంభం అయినప్పటికీ ప్రభుత్వా లు విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేసారు. రాష్ట్రంలో పాఠశాలల నుంచి యూనివర్సిటీల వరకు మోలిక సదుపాయాల కొరత తీవ్రంగా ఉందని,అనేక విద్యాసంస్థల్లో భవనాలు, తరగతి గదులు, ల్యాబరేటరీలు, లైబ్రరీలు, హాస్టళ్లు సరిపడా లేక విద్యా ర్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.ఉపాధ్యాయుల పోస్టులు భారీగా ఖాళీగా ఉండటంతో విద్యా ప్రమాణాలు దెబ్బ తింటున్నాయని అన్నారు. ఇంజినీరింగ్, డిగ్రీ, పీజీ చదువుతున్న విద్యార్థు లకు సంబంధించిన ఫీజు రీయింబర్స్‌మెంట్,స్కాలర్‌షిప్ బకాయిలు 8,500 కోట్ల రూపాయలు పెండింగ్‌లో ఉన్నాయని, ఇవి వెంటనే విడుదల చేయాలని,వాటిని బడ్జెట్లో చేర్చి తక్షణం బకాయిలు విడుదల చేయాలని, వీటిపై స్పష్టమైన ప్రకటన చేయాలని ఎస్ఎఫ్ఐ కమిటీ డిమాండ్ చేశారు.ప్రభుత్వం విద్యను వ్యయంగా కాకుండా పెట్టుబడిగా భావించి రాష్ట్ర బడ్జెట్‌లో కనీసం 30




శాతం నిధులు విద్యారంగానికి కేటాయించాలి అని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుందన్నారు.గత బడ్జెట్‌లో విద్యకు కేవలం 7.56 శాతం నిధులు మాత్రమే కేటాయించడం వల్ల యూనివర్సిటీల్లో మోలిక సదుపాయాల కొరత,సిబ్బంది కొరత,హాస్టల్ సమస్యలు పెరిగిపోయాయని ఎస్ఎఫ్ఐ తెలిపింది.ఈ సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం విద్యార్థులపై అదనపు భారం మోపడం సరైనది కాదన్నారు అదేవిధంగా యూనివర్సిటీల్లో టీచింగ్ పోస్టులు భారీగా ఖాళీగా ఉన్నాయని,వాటిని తక్షణమే భర్తీ చేయాలని కోరింది.రాబోయే బడ్జెట్‌లో విద్యారంగానికి సరిపడా నిధులు కేటాయించకపోతే రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులను సంఘటితం చేసి ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్య క్రమంలో మోర రోహన్,నాగిళ్ల కార్తీక్, ఆంబోతు గణేష్ ,ముసుకు గణేష్ , ముదిగొండ రాఖిల్ ,ఉరే లక్ష్మీ ప్రశాంత్,మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## స్వంత నిధులతో బస్‌షెల్టర్ నిర్మాణ పనులకు శంకుస్థాపన

**హుజూర్ నగర్ రూరల్, మార్చి16, ప్రభాతవార్త:**



ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలన్ని నెరవేర్చి అమరవరాన్ని మండలంలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతాం అని సర్పంచ్ శిరీష వీరనాగిరెడ్డి అన్నారు. సోమవారం అమరవరం గ్రామంలో తన సొంత నిధులు రూ 6 లక్షల తో చేపట్టిన మినరల్ వాటర్ ప్లాంట్, బస్‌షెల్టర్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీల పనులు చేపట్టి అన్ని మోళిక వసుతుల కల్పించి గ్రామాన్ని అభివృద్ధి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ కర్నాటి వీరనాగిరెడ్డి, మాజీ పిఏసియస్ వైస్ ఛైర్మన్ ఉస్తెల శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీటీసీ సింగతల వెంకటరెడ్డి , ఉస్తెల సైదిరెడ్డి, కాకునూరి నర్సిరెడ్డి,కొత్తపల్లి శ్రీనివాస్, కదిర సైదిరెడ్డి , వార్డు మెంబర్ కొప్పుల నర్సింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాలకవర్గ సభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## శ్రీ రామాంజనేయ టెంట్ హౌస్" ప్రారంభోత్సవం

**నార్కట్‌పల్లి, ప్రభాతవార్త మార్చి 16**



నార్కట్‌పల్లి పట్టణంలో "శ్రీ రామాంజనేయ టెంట్ హౌస్ డెకరేషన్స్"ను ఘనంగా ప్రారంభించారు. స్థానిక 3వ వార్డు సభ్యుడు పాలకూరి రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ టెంట్ హౌస్‌ను సోమవారం స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు, పట్టణ ప్రజల సమక్షంలో ప్రారంభించారు.ఈ సందర్భంగా పాలకూరి రమేష్ మాట్లాడుతూ, నార్కట్‌పల్లి పట్టణం మరియు మండల ప్రజలు తమ ఇళ్లలో జరిగే చిన్నా-పెద్ద శుభకార్యాలు, పండుగలు, వేడుకలకు తక్కువ ధరకే నాణ్యమైన టెంట్ సామాగ్రి మరియు డెకరేషన్ సేవలు అందించాలనే ఉద్దేశంతో "శ్రీ రామాంజనేయ టెంట్ హౌస్ డెకరేషన్స్"ను ప్రారంభించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీల ఫోరమ్ జిల్లా అధ్యక్షుడు పాశం శ్రీనివాస్ రెడ్డి, నార్కట్‌పల్లి సర్పంచ్ జెర్రిపోతుల భరత్ గౌడ్, ఉపసర్పంచ్ సామ శిరీష ప్రవీణ్ రెడ్డి, 1వ వార్డు సభ్యుడు వడ్డేగోని రామలింగం గౌడ్, 4వ వార్డు సభ్యుడు ఐలయ్య, 7వ వార్డు సభ్యుడు జిల్లా మహేష్, 5వ వార్డు సభ్యుడు మంద గిరి, బషీర్, పుల్లంల యాదగిరి గౌడ్, ఐత రాజు వెంకన్న, రవి తదితరులు పాల్గొన్నారు. స్థానిక నాయకులు, అభిమానులు పాలకూరి రమేష్ గౌడ్‌కు అభినందనలు తెలియజేస్తూ, వార్డు సభ్యుడిగా ప్రజలకు సేవలందిస్తూనే వ్యాపార రంగంలో కూడా విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## కులవృత్తిదారుల సమస్యలపై ఈవోకు వినతి

**నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 16**



నార్కట్‌పల్లి మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన చెర్వుగట్టు శ్రీ శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానం ఈవోను ఎల్లారెడ్డిగూడెం సర్పంచ్ ఎల్లందుల లింగస్వామి (కిట్టు) సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, చెర్వుగట్టు పుణ్యక్షేత్రంలో తమ గ్రామానికి చెందిన చాకలి, మంగలి, కుమ్మరి, మాదిగ కులవృత్తుల వారు తాతముత్తాతల కాలం నుంచి స్వామి వారికి సేవలు అందిస్తున్నారని తెలిపారు. గతంలో దేవస్థానం తరఫున వారికి బియ్యం, చింతపండు, మిరపకాయలు తదితర వస్తువుల రూపంలో భత్యాలు అందించేవారని, అయితే గత కొన్ని సంవత్సరాలుగా ఈ భత్యాలు అందడం లేదని ఈవో దృష్టికి తీసుకువచ్చారు. దీంతో ఈ కులవృత్తుల వారి జీవనోపాధి ప్రశ్నార్థకంగా మారిందని పేర్కొంటూ, ప్రస్తుత పెరిగిన జీవన వ్యయాలను దృష్టిలో ఉంచుకుని వారికి నెలనెలా జీతభత్యాలు పెంచి అందించాలని, అవసరమైతే సంబంధిత కులవృత్తుల వారితో సమావేశమై సమస్యను పరిష్కరించాలని ఈవోను కోరారు. అనంతరం ఈవోకు సర్పంచ్ మరియు గ్రామ ప్రతినిధులు చిరు సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ఎల్లారెడ్డి గూడెం మాజీ ఉపసర్పంచ్ వడ్డె భూపాల్ రెడ్డి, వార్డు సభ్యుడు మేడి వాసుదేవ్, సింగిల్ విండో డైరెక్టర్ అలుగుబెల్లి వెంకటరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు రేగట్టె సతీష్ గౌడ్, దండు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్గత రహదారులకు ప్రాధాన్యం

**గరిడేపల్లి, మార్చి 16, ప్రభాతవార్త :**



గ్రామీణ ప్రాంతాల్లో అంతర్గత రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్నట్లు గరిడేపల్లి, తాళ్ల మల్కాపురం కుర్రి మహేష్, గ్రామ సర్పంచ్ మేకపోతుల వెంకటమ్మ చంద్రయ్య అన్నారు. మండల కేంద్రమైన గరిడేపల్లి, మండలంలోని తాళ్ల మల్కాపురం గ్రామంలో 15 లక్షల విలువగల సిసి రోడ్ల నిర్మాణ పనులను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో గ్రామాలకు కనీస వసతులను కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్ రెడ్డి, ఒక్క నిమిషం మాజీ ఎంపీపీ పైడిమర్రి రంగనాథ్, మాజీ జెడ్పిటిసి పెండెం శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్లు మాతంగి సంజీవ, యమ గాని శైలజ, నాయకులు బండా నర్సిరెడ్డి, పెండెం ముత్యాలు గౌడ్, గట్టి కొప్పుల లక్ష్మారెడ్డి, కానుగు హుస్సేన్, కుక్కునూరు సైదులు, వార్డు సభ్యులు అరుణ, నాగేంద్ర, సీతమ్మ, పెండెం కాశయ్య, పాతకోటి లింగారెడ్డి, కొలిపాక నారాయణ, పిట్ట సైదులు, బండ పుల్లారెడ్డి, పెండం శేఖర్, కాశి, కడియం సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

**హుజూర్ నగర్ టౌన్, మార్చి 16, ప్రభాత వార్త :**
హుజూర్ నగర్ పట్టణంలోని 10వ వార్డు సరస్వతీ సాయి శ్రీనివాస రాజు నివాసంలో పట్టణంలో ఉపవాస దీక్షలు ఉంటున్న ముస్లిం సోదరులకు సోమ వారం రాత్రి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కఠినమైన ఉపవాసాలు ఉంటున్న ముస్లిం సోదరుల కు ఇఫ్తార్ విందు ఇవ్వడం ఎంతో సంతోషకరమని అన్నారు. హిందూ ముస్లింలు ఐక్యతతో ముందుకు సాగాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి, బిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్య దర్శి బెల్లంకొండ అమర్, ములకలపల్లి రాంబాబు, ప్రతికంఠం భారతి, రాళ్లబండి వెంకటరాజు, సరస్వతి సాయి శ్రీనివాస రాజు కస్తాల రామకృష్ణ మహమ్మద్ ర హీం, హన్ను, బాల సైదా రియాజ్, రోహి త్, రఫీ, హసిని తదితరులు పాల్గొన్నారు



## ఉపాధి హామీ చట్టం మార్పును సహించేది లేదు

**ఉపాధి హామీ కూలీలకు అండగా కాంగ్రెస్ పార్టీ**

**చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు**

**గుడిపాటి లక్ష్మీ నర్సింహా**

**చిట్యాల రూరల్, మార్చి 16, ప్రభాతవార్త :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పూర్తిస్థాయిలో పునరుద్ధరించాలని, విబిజిరామ్ జీ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీ నర్సింహా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిట్యాల మండలంలోని వనిపాకల, వటిమర్తి, నేరడ గ్రామాల్లో సోమవారం ఉపాధి హామీ కూలీలను కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. విబిజిరామ్ జీ చట్టాన్ని రద్దు చేయాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన సంతకాల సేకరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఉపాధి హక్కును బలహీనపరిచే విధంగా చర్యలు తీసుకుంటోందని విమర్శించారు. గ్రామపంచాయతీలకు రాజ్యాంగబద్ధంగా ఉన్న అధికారాలను నిర్వీర్యం చేయడానికి ప్రయత్నిస్తోందని అన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా చేపట్టిన ఉద్యమంలో భాగంగా గ్రామ గ్రామాన ఉపాధి కూలీలతో ముచ్చటిస్తూ వారి సమస్యలను తెలుసుకుంటున్నామని తెలిపారు. గతంలో ఉపాధి హామీ పథకం ద్వారా పేదలకు సంవత్సరానికి వంద రోజుల పని హక్కు లభించేదని, ప్రస్తుతం మార్పుల కారణంగా పని అవకాశాలు తగ్గే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు కోన్ రెడ్డి మహిపాల్ రెడ్డి, మేడి శ్రీలత శ్రీను, మిర్యాల వెంకటేశం, ఉపసర్పంచులు బద్దుల లింగస్వామి, మిర్యాల మహేందర్ నాయకులు దుబ్బాక రజనీకాంత్ రెడ్డి, బట్టు అయిలేష్, కట్టంగూరి మల్లేష్, మేడి నర్సింహా, ఎల్ల వెంకట్ రెడ్డి, వెండి రామలింగయ్య, సైదులు, రాములమ్మ, అశోక్, స్వాతి, దామ నూరు పృథ్వి, బూరుగు ముత్యంశెట్టి, ఎండి సలీం, కృష్ణయ్య, రాంప్రసాద్, బుర్రి నర్సిరెడ్డి, శ్రీధర్, భాస్కర్, గాలిబ్, శిరబోయిన కృష్ణయ్య, అద్దెల లింగారెడ్డి, కొండ వెంకన్న, ఉయ్యాల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం వైఫల్యంతోనే చమురు సంక్షోభం

**కొండమల్లేపల్లి, మార్చి16, ప్రభాతవార్త:**

పెంచిన గ్యాస్, పెట్రోల్ ధరలను కేంద్రం నియంత్రించాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి అన్నారు. కేంద్రం లోని నరేంద్ర మోడీ ప్రభుత్వం వైఫల్యంతోనే దేశంలో చమురు సంక్షోభం నెలకొందని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి విమర్శించారు. సోమవారం గ్యాస్, పెట్రోల్ ధరలను తగ్గించాలని, చమురు సంక్షోభాన్ని నివారించాలని, యుద్ధాన్ని ఆపాలని డిమాండ్ చేస్తూ కొండమల్లేపల్లి తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ నేడు నెలకొన్న సంక్షోభం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న దూరదృష్టి లేని విధానాలు, తప్పుడు ప్రాధాన్యతల ప్రత్యక్ష ఫలితం అన్నారు. ప్రభుత్వం భారతదేశ ఇంధన భద్రత, సరఫరాపై వాటి ప్రభావాన్ని అంచనా వేయడంలో విఫలమైందన్నారు. వినియోగదారులను రక్షించడానికి బదులుగా, ఆ భారాన్ని పూర్తిగా ప్రజలపై పడేలా చేసిందని, ఎల్పీజీ ధరల పెరుగుదలను లక్షలాది మంది సాధారణ కుటుంబాలను ఇబ్బందుల్లోకి నెట్టి పెరుగుతున్న సరఫరా కొరతను భారత కమ్యూనిస్ట్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. గృహ సిలిండర్లపై రూ. 60, వాణిజ్య సిలిండర్లపై రూ. 115 పెరుగుదలతోపాటు అనేక ప్రాంతాలలో లభ్యత లేకపోవడంతో, వంట గ్యాస్ పొందడానికి ప్రజలు ఇబ్బందులు పడాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. వాణిజ్య సిలిండర్లపై ఆధారపడిన చిన్న తినుబండారాలు, టీ స్టాళ్లు, ధాబాలు, రెస్టారెంట్లపై కూడా దీని ప్రభావం తీవ్రంగా ఉందన్నారు. సిపిఐ మండల కార్యదర్శి గుమ్మకొండ వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ యుద్ధం వల్ల ఆస్తి నష్టం ప్రాణ నష్టం జరుగుతుందని దేశాల మధ్య అంతరాలు పెరుగుతాయని అన్నారు. ప్రపంచం శాంతి యుతంగా ఉండాలని, యుద్ధాలు వద్దని అన్నారు.




పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరల వలన పేద మధ్యతరగతి వర్గాల ప్రజల తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మార్వో గారికి మెమోరాండం అందించారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గుమ్మకొండ వెంకటేశ్వర రెడ్డి, సహాయ కార్యదర్శి పెరికేటి శేఖరాచారి, పట్టణ కార్యదర్శి సోమ్లా నాయక్, మండల నాయకులు పన్నల శ్రీనివాస్, కోలల్ల చరణ్‌రెడ్డి, వీరస్వామి, ధర్మయ్య, వెంకటయ్య, యాదయ్య, నగేష్, మధు, ఏఐటీయూసీ మండల అధ్యక్షులు సోమ్లా నాయక్, ఎఐటియుసి మండల కార్యదర్శి ఆకులపల్లి వెంకటయ్య, శంకర్, వాడ్డీ రాం, శ్రీను మోతిలాల్, పాల్గొన్నారు.

# మహిళా సమైక్య భవనానికి భూమి పూ జ



**మర్రిగూడ, మార్చి 16, ప్రభాతవార్త :**

మండలాల్లోని ఎరుగండ్లపల్లి గ్రామంలో మహిళ సమైక్య భవనం నిర్మాణానికి సర్పంచ్ వల్లముల సంతోష్ యాదవ్ సోమవారం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సమైక్య భవనం పూర్తయితే మహిళా సంఘాల సభ్యులు తమ కార్యకలాపాలు నిర్వహించుకోవడానికి సౌకర్యవంతంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తోపాటు పంచాయతీ కార్యదర్శి శ్రవణ్ కుమార్, వార్డు మెంబర్లు, పి ఐ సి ఎస్ డైరెక్టర్, వివో లు,, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉగాది రోజు షడ్రుచుల ప్రసాద నివేదన చేయాలి



**కొండమల్లేపల్లి, మార్చి16, ప్రభాతవార్త:**

మార్చి 19న రాబోవు యుగాది పండుగను పురస్కరించుకుని శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరస్వామివారు రచించిన 100 ఆధ్యాత్మిక త్రైత సిద్ధాంత గ్రంథాలను, త్రైత సిద్ధాంత భగవద్గీత గ్రంథాలను త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక నల్గొండ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో సోమవారం కొండమల్లేపల్లె మండలంలోని చిన్నఅడిశెర్లపల్లె గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాబోయే యుగాదిపండుగ గొప్పతనంను శాస్త్రబద్దంగా వివరించారు. భారత దేశంలో 6 ఋతువులు చాలా గొప్పగా ఉండేలా దేవుడు సృష్టించాడని. ఈ సకల చరా అచర ప్రకృతి లను సృష్టించిన ఆ దేవుడిపై భక్తి కలిగి ఉగాది రోజున సృష్టికర్త అయిన పరమాత్మను కృతజ్ఞతతో ప్రార్థించి గుర్తు చేసుకోవాలి అని అన్నారు. యుగాది ఉగాది అంటే యుగానికి ఆది అని, దేవుని చేత ఆదివారం ఈ సృష్టి ఏర్పడింది కాబట్టి మొట్టమొదటి పండుగ యుగాది అని తెలిపారు. పూర్వం ఉగాదిరోజు ఆరు గుణాలకు ప్రతీకగా షడ్రుచుల ప్రసాదంను తయారుచేసి దైవం ముందర ఉంచి మాలోని గుణాల మాయను తీసివేసి మోక్షానికి దగ్గర చేయమని ప్రార్థించేవారని, అనంతరం భక్తితో ఉగాది ప్రసాదం ను స్వీకరించేవారని తెలిపారు. యుగాది ప్రసాదం రాను రాను యుగాది పచ్చడి గా మారిందని ప్రసాదం అని పిలవడం పద్దతిగా ఉంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో త్రైతసిద్ధాంతం ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక నల్గొండ కమిటీ అధ్యక్షుడు, సభ్యులు పగిడిమర్రి వెంకటేశం, మేకల శ్రీనివాసులు, చంద్రమోళి, రంగారెడ్డి, చక్రధర్, వెంకటమ్మ, కవిత, పార్వతమ్మ పాల్గొన్నారు.

# నల్ల బ్యాడ్జీలతో నిరసన



**నాంపల్లి, మార్చి16, ప్రభాతవార్త:**

ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ యుద్ధం, బిజెపి ప్రభుత్వ విధానాలవల్ల పెరిగిన గ్యాస సిలిండర్ ధరలను వ్యతిరేకిస్తూ సోమవారం నాంపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో సిపిఐపార్టీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం చేపట్టారు. నిరసన కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆర్. అంజయ్యచారి పాల్గొని మాట్లాడుతూ దేశవ్యాప్తంగా పెరిగిన గ్యాస్ ధరలు, తగ్గిన గ్యాస్ సరఫరాతో ప్రజలు సతమతమవుతున్నారని, ఇందుకు మోదీ సర్కార్ విధాన వైఫల్యాలే కారణమని విమర్శించారు. ప్రపంచవ్యాప్తంగా పెట్రోల్, డిజిల్, గ్యాస్ కొరత తీవ్రమైందని, బ్యారెల్ ధర రూ.100 దాటిందని, ఫలితంగా భారతదేశంలో గృహ అవసరాల గ్యాస్ ధరలు 60కి పెరిగాయన్నారు. మన దేశంలో పెట్రోలు గ్యాస్ ధరలకు కొరతలేదని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఇస్తున్న ప్రకటనలు అబద్ధమని బయట పరిస్థితి చూస్తే తేలిపోతుందన్నారు. గ్యాస్ సరఫరా తగ్గిపోయి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, హోటల్లు మూతపడ్డాయని, దీనికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం అమెరికాకు లొంగిపోవడం కారణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. అమెరికా యుద్దోన్మాదం నశించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి సుదనబోయిన రమేష్, మహిళా సమాఖ్య జిల్లా కన్వీనర్ గిరి రమ, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళి కృష్ణ, మండల కార్యవర్గ సభ్యులు ఊరుపాక వెంకటయ్య, కోరే సత్తయ్య, గిరి స్వామి, బుషిపాక యాదయ్య ఉప సర్పంచ్ కానుగుల మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# గృహలక్ష్మి పథకానికి పక్కింటి అడ్డంకులు

## ...న్యాయం కోసం కలెక్టరేట్ మెట్లెక్కిన బాధితురాలు

**మర్రిగూడ, మార్చి 16, ప్రభాతవార్త :**



పేదల సొంతింటి కలను నిజం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఖిగృహలక్ష్మిఖి పథకం ఆ మహిళకు వరమైతే.. పక్కింటి వారి కక్షపూరిత చర్యలు శాపంగా మారాయి. అధికారులు ఇల్లు మంజూరు చేసినా, నాలుగు నెలలుగా నిర్మాణం సాగనివ్వకుండా అడ్డుపడుతున్నారంటూ బాధితురాలు ఈద రేణుక (భర్త: ఈద కాశయ్య) కలెక్టర్కు, ఎస్పీకి ఫిర్యాదు చేశారు.

వివరాల్లోకి వెళ్తే..

బాధితురాలు రేణుక తెలిపిన వివరాల ప్రకారం, తనకు ప్రభుత్వం నుంచి గృహలక్ష్మి పథకం ద్వారా ఇల్లు మంజూరైందని, పనుల ప్రారంభానికి అంతా సిద్ధం చేసుకున్న తరుణంలో, ఇరుగుపొరుగు వారైన ఈద వెంకటమ్మ (భర్త: ఈద రాములు) మరియు ఈద రాణి (భర్త: ఈద సుధాకర్) గత నాలుగు నెలలుగా ఇంటి నిర్మాణాన్ని అడ్డుకుంటున్నారని, ఎటువంటి కారణం లేకుండా నిర్మాణ పనులను ఆపివేయించడం, కూలీలను భయభ్రాంతులకు గురిచేయడం వంటి చర్యలకు పాల్పడుతున్నారని బాధితురాలు వాపోయింది. స్థానిక అధికారులను, పోలీసులను ఆశ్రయించినప్పటికీ తనకు ఎక్కడా న్యాయం జరగలేదని, అందుకే గత్యంతరం లేక జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీని కలిసి తన గోడును వెళ్లబోసుకున్నానని ఆమె కన్నీటి పర్యంతమయ్యారు. ప్రభుత్వం మాకు ఇల్లు ఇచ్చినా, కట్టుకోనివ్వకుండా మమ్మల్ని మానసికక్షోభకు గురిచేస్తున్నారని ఒకవైపు అప్పులు తెచ్చి నిర్మాణం మొదలుపెడితే, పక్కింటి వారు అక్రమంగా అడ్డుకుంటూ మా జీవితాలతో ఆడుకుంటున్నారు. ఉన్నతాధికారులు స్పందించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈద రేణుక వేడుకున్నారు.

# స్వయం ఉపాధికి మార్చి 24న దరఖాస్తు.

**ఓదెల, ప్రభాతవార్త:**

షెడ్యూలు కులాలకు చెందిన నిరుద్యోగ యువకులకు స్వయం ఉపాధి పథకాల కోసం 24 మార్చి 2026 తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో కిషన్ రెడ్డి అన్నారు నిరుద్యోగ యువతీ యువకులు స్వయం ఉపాధి పథకాల కోసం 17 మార్చి నుండి 24 మార్చి 2026 చివరి తేదీన దరఖాస్తు చేసుకోవాలని. రవాణా రంగానికి. 1)ఎలక్ట్రికల్ టూవీలర్ 2)ఎలక్ట్రికల్ త్రీ వీలర్. వ్యవసాయ రంగానికి. 1) సోలార్ యూనివర్స్ పంపు కంట్రోలర్ వ్యవసాయ రంగా విభాగం. దరఖాస్తు చేసుకోవాలన్నారు.

# బాధితుల కుటుంబాలను పరామర్శించిన మంత్రి శ్రీధర్ బాబు

**ముత్తారం, ప్రభాతవార్త:**

ముత్తారం మండలంలో ఇటీవల వివిధ కారణాలతో మరణించిన పలువురు బాధితుల కుటుంబాలను రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పరామర్శించారు. గుండెపోటుతో మృతి చెందిన మాజీ ఎంపీటీసీ మల్యాల రాజయ్య, తెలంగాణ ఉద్యమ నాయకుడు తూటి లక్ష్మణ్, కేతిరి లక్ష్మి కుటుంబాలను మంత్రి కలిశారు. ముందుగా మృతుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి...

అనంతరం మంత్రి శ్రీధర్ బాబు కేసనపల్లి గ్రామంలో బక్కతట్ల కుమార్ యాదవ్ కుమార్తె



వివాహ వేడుకలోనూ, ముత్తారంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సూదాటి సంపత్ రావు కుమార్తె వివాహ వేడుకలోనూ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాల్లో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోట్ల తిరుపతి యాదవ్, మాజీ జెడ్పీటీసీ చొప్పరి సదానందం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, మండలంలోని సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తూటి రఫీ, నూనెటి కృష్ణ యాదవ్, డాక్టర్ శంకర్, డా. చారి, కోల విజయ్, గాదం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నాగన్న కుటుంబానికి ఆర్థిక సాయం

**తిరుమలగిరి మార్చి 16 ప్రభాతవార్త.**

రెడ్ స్టార్ యూత్ కల్చరల్ అసోసియేషన్ సభ్యుడు తాటిపాముల గ్రామపంచాయతీ బిల్ కలెక్టర్ శ్యామల నాగన్న అనారోగ్య రీత్యా మరణించడంతో ప్రజానాట్యమండలిగా మరియు అక్షరాస్యత కళా జాతలో పాల్గొన్న శ్యామల నాగన్న వారి యొక్క కుటుంబానికి రెడిస్టార్ యూత్ కల్చరల్ అసోసియేషన్ తరపున మా యూత్ సభ్యుడు శ్యామల నాగన్న కుమారులైన వినయ్ అభి కి 17,000 మా రెడ్డి స్టార్ యూత్ కల్చర్ అసోసియేషన్ తరపున సహాయం చేయడం జరిగింది. భవిష్యత్తులో కూడా వారి కుటుంబానికి ప్రజానాట్యమండలి మరియు రెస్టార్ యూత్ కల్చరల్ అసోసియేషన్ అండగా ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కామ్రేడ్ కొత్తగట్టు మల్లయ్య నాగన్న సహచరులు కందుకూరి కాంతయ్య భూపతి నారాయణ కారు పోతుల శ్రీనివాస్ పులిమామిడి మల్లేష్ పులిమామిడి యాదగిరి తిరుపతి గ్రామ సర్పంచ్



బోయపల్లి కృష్ణయ్య ఎంఈ ఫౌండేషన్ సూర్యాపేట జిల్లా మాజీ అధ్యక్షుడు ఎర్ర యాదగిరి చెవిటి కిష్టయ్య కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నాయని కృష్ణ యాదవ్ శ్యామల నాగన్న సహచరుడు పులిమామిడి మల్లేష్ తాటిపాముల నరసింహ చత్రపతి శివాజీ సభ్యులు బేత ప్రవీణ్, దోర్నాల కృష్ణయ్య గ్రామ ఉపసర్పంచ్ బోనాసి ఎల్లమ్మ సోమయ్య గణపతి పొట్టి రమేష్ హైదరాబాదు నుండి పందిళ్ళపల్లి కరుణాకరాచారి వారి కుమారులైన వినయ్ అభి తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ ను మంత్రి పదవి నుండి తొలగించాలి

**తిరుమలగిరి మార్చి 16 ప్రభాతవార్త**

తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు పై కేంద్ర మంత్రి బండి సంజయ్ చేసిన అనుచిత వాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ సోమవారం తిరుమలగిరి మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా లో తిరుమలగిరి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బండి సంజయ్ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ దళిత ఎమ్మెల్యే మందుల సామేలు పై చేసిన అనుచిత వాఖ్యలు దుర్మార్గం అని, ఆయన మాటలు రాష్ట్ర దళితులను కించపరిచే విదంగా మాట్లాడటం సిగ్గు చేటు అని అన్నారు. ఖాబర్ధార్ బండి సంజయ్ అంటూ హెచ్చరించారు. దళిత ఎమ్మెల్యే ను అవమాన పరిచిన బండి సంజయ్ ను ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మంత్రి పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్య వ్యవస్థకు మంచిది కాదని పేర్కొన్నారు. బండి సంజయ్ వెంటనే దళిత ఎమ్మెల్యే కు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బండి సంజయ్ దళితులు అంటే చిన్న చూపా అని ప్రశ్నించారు. దళితులు, బహుజనులపై అవమానకర వ్యాఖ్యలు చేయడం ద్వారా సమాజంలో విభేదాలను రెచ్చగొట్టే ప్రయత్నం జరుగుతోందని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. హిందువులలో మనువాద బ్రాహ్మణిజం పెత్తనం పెరగడం ప్రమాదకరమని హెచ్చరిస్తూ, ఇటువంటి వ్యాఖ్యల ద్వారా మతతత్వ



రాజకీయాలకు బలం చేకూర్చే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు. బండి సంజయ్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. దళిత బహుజనుల గౌరవాన్ని కించపరిచే చర్యలను కాంగ్రెస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదని హెచ్చరించారు. భవిష్యత్తులో ఇలాంటి వ్యాఖ్యలు కొనసాగితే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమం లో తిరుమలగిరి పట్టణ అధ్యక్షులు పేరాల వీరేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ జుమ్మిలాల్, జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్, మీడియా ఇంచార్జి కందుకూరి లక్ష్మయ్య, దుంపల కృష్ణారెడ్డి, కౌన్సిలర్లు బత్తుల శ్రీనివాస్, మల్లయ్య, తిరుమని యాదగిరి, నాయకులు సుధాకర్, భాస్కర్, కేసుడి వెంకట లక్ష్మారెడ్డి నరేష్, వెంకటరెడ్డి, హీరు నాయక్, నాయిని కృష్ణ కిష్టు నాయక్, సర్పంచ్ లు, బోయపల్లి కృష్ణయ్య కొమ్ము సోమన్న బిచ్చు నాయకులు, భాస్కర్ పత్తేపురం సుధాకర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సామేల్ ఇంటిపై బిజెపి గుండాలు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

**నూతనకల్.. మార్చి 16 ప్రభాతవార్త..**

. తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ ఇంటిపై బిజెపి గుండాలు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని తుంగతుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సేవాలాల్ అధ్యక్షులు పాల్వాయి నాగరాజు అన్నారు సోమవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ బండి సంజయ్ దళిత సమాజానికి తక్షణమే బే షరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు నిన్న గాంధీభవన్లో మందుల సామేల్ గత సభలో బ్రాహ్మణుల మీద చేసిన వ్యాఖ్యలకు వివరణ ఇవ్వడం జరిగిందని తెలిపారు దళిత సమాజాన్ని చూస్తే బిజెపి ఓర్వదని మరొకసారి నిరూపిత మైనదని బండి సంజయ్ యావత్ దళిత సమాజానికి క్షమాపణ చెప్పి తన కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## పోలీసుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం 37 మంది యువకుల రక్తదానం

**ఆత్మకూర్(ఎం), మార్చి 16 ప్రభాతవార్త:**

ఆత్మకూర్(ఎం) మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో సోమవారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. మాతృదేవో పితృదేవో సంస్థ సహకారంతో నిర్వహించిన ఈ శిబిరంలో అఖిలపక్ష పార్టీల నాయకులు, యువకులు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు. స్టేషన్ హౌస్ ఆఫీసర్ హనుమంతు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మొత్తం 37 మంది యువకులు రక్తదానం చేసి సేవాభావాన్ని చాటుకున్నారు. అత్యవసర పరిస్థితుల్లో రోగులకు రక్తం అందేందుకు రక్తదానం ఎంతో అవసరమని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బిసు ధనలక్ష్మి ౖ, చందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, నాయకులు కోరె భిక్షపతి, పోతగాని మల్లేష్ గౌడ్, బత్తిని ఉప్పలయ్య గౌడ్ , సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ యాకూబ్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే మందుల సామెల్‌పై దాడి ఖండన

**జాజిరెడ్డిగూడెం మార్చి 16(ప్రభాత వార్త )**



:తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ ఇంటిపై దాడికి పాల్పడిన బీజేపీ నాయకుల చర్యలను ఖండిస్తూ కాంగ్రెస్ నాయకులు అర్వపల్లి చౌరస్తాలో బీజేపీ నేత బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దళిత ఎమ్మెల్యే మందుల సామెల్‌పై బురద చల్లే ప్రయత్నాలు మానుకోవాలని బీజేపీ నాయకులను హెచ్చరించారు. భవిష్యత్తులో ఇలాంటి చర్యలు కొనసాగితే తీవ్రంగా ఎదుర్కొంటామని తెలిపారు. సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ నాయకులు గుడిపెల్లి మధుకర్ రెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వేల్పుల రమేష్ ఆదేశాల మేరకు ఈ నిరసన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిర్మలగిరి మార్కెట్ డైరెక్టర్ భైరబోయిన సైదులు, మండల యూత్ వైస్ ప్రెసిడెంట్ మాధగాని విక్రమ్, నియోజకవర్గ నాయకులు సాయిని మనోహర్, మండల యూత్ కార్యదర్శి కోమారి మహేష్, అర్వపల్లి టౌన్ యూత్ అధ్యక్షులు కుంభం సతీష్ ముదిరాజ్ తదితర యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు

ఆత్మకూర్ ( ఎం)మార్చి 16 ప్రభాతవార్త : మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నాయకులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలు అర్పించిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. భాషా ఆధారిత రాష్ట్రాల ఏర్పాటుకు ఆయన చేసిన త్యాగం చిరస్మరణీయమని పేర్కొన్నారు. మహాత్మా గాంధీ బోధించిన సత్యం, అహింస సిద్ధాంతాలను జీవితాంతం ఆచరించిన గొప్ప వ్యక్తిగా ఆయనను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు పోలిశెట్టి నరసయ్యతో పాటు మురారి శెట్టి మల్లేశం, శ్రీశైలం, శంకర్, హరినాథం, సత్యనారాయణ, సందీప్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మందుల సామేలు ఇంటిపై దాడి చేయడం ఏమైనా చర్య

**తుంగతుర్తి . మార్చి 16. ప్రభాతవా**



తెలంగాణ ఉద్యమకారుడు కాంగ్రెస్ పార్టీ తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు ఇంటి పైన బిజెపి కార్యకర్తలు కోడిగుడ్లతో దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అని పిఎసిఎస్ చైర్మన్ గుడిపాటి సైదులు అన్నారు . సోమవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గాంధీభవన్ లో జరిగిన ఎస్సీ చైర్మన్ గా కవ్వంపల్లి సత్యనారాయణ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు మాట్లాడుతూ హిందూ మతాన్ని గాని హిందూ ధర్మాన్ని గాని కించపరిచినట్టుగా మాట్లాడలేదనీ, కేవలం బ్రాహ్మణులు సంస్కృతంలో దీవించే వాక్యాలు అర్థం కాని రీతిలో ఉన్నాయని చెప్పడం జరిగింది అన్నారు. దీనిపై నిన్న గాంధీభవంలో పత్రికా సమావేశం నిర్వహించి బ్రాహ్మణుల మనోభావాలు కించపరిచినట్టుగా అనిపిస్తే దానికి వివరణ కూడా ఇవ్వడం జరిగిందని తను మాట్లాడిన మాటలు పొరపాటు అనిపిస్తే అపాలజీ చెప్పడం జరిగిందని . అయినా కూడా సోమవారం ఉదయం హైదరాబాదులోని ఎమ్మెల్యే నివాసంపై కొంతమంది బిజెపి కార్యకర్తలు కోడిగుడ్లతో దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. తెలంగాణ ఉద్యమకారుడు దళితుడైన తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు మీద కక్ష సాధింపు చేస్తున్న బండి సంజయ్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఇదేవిధంగా కవ్వింపు చర్యలకు పాల్పడితే రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, దళిత సంఘాల కార్యకర్తలు అందరూ ఏకమై బిజెపి పార్టీకి తగిన బుద్ధి చెబుతామని హెచ్చరిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, తుంగతుర్తి టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఉప్పుల రాంబాబు, సర్పంచులు దాసరి రేణుక శ్రీను, మిర్యాల శ్రీను. సమిధన్ మండల కోఆర్డినేటర్ మాచర్ల అనిల్ కాస్ట్రో, గంగరాజు యాదవ్, బొంకూరి నాగయ్య, మల్లెపాక సుమన్, కొండ పరశురాం, అందె పరుశరామ్, తడక మల్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని నిరాహార దీక్షలు

**మిర్యాలగూడ, మార్చి 16 ప్రభాతవార్త**

కల్లుగీత కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలంటూ స్థానిక సబ్ కలెక్టరేట్ ముందు సోమవారం నిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్షలను సిపిఎం రాష్ట్ర నాయకులు డబ్బికార్ మల్లేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళ్ళు గీత కార్మికలు గత కొన్ని సంవత్సరాలుగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పలుమార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినప్పటికీ నేటికీ పరిష్కారం కాలేదన్నారు. రాష్ట్ర బడ్జెట్లో కల్లుగీత కార్పొరేషన్కు 5000 కోట్లు కేటాయించి వాటిని ఖర్చు చేయాలని కోరారు. నిధులు మంజూరు చేయడంతో పాటు వాటిని ఖర్చు చేయకుండా నిల్వ చేయడం సరైంది కాదన్నారు. గీత కార్మికులకు పెండింగ్లో ఎక్స్రేషియా ఉందని దాన్ని వెంటనే విడుదల చేయాలని, 50 సంవత్సరాలు నిండిన గీత కార్మికులకు పెన్షన్ చేయాలని ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు అనేక హామీలు ఇచ్చిందని, 4వేల కు పెన్షన్ ఎక్స్రేషియా 10 లక్షలకు పెంచాలని వారు డిమాండ్ చేశారు. గీత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు చౌగాని సీతారాములు మాట్లాడుతూ కల్లుగీత సొసైటీలను బలోపేతం చేయాలని ఎన్నికలను రెగ్యులర్ గా నిర్వహించాలని కల్లుగీత కార్మికులకు ద్విచక్ర వాహనాలు ఇవ్వాలని, ఏజెన్సీ ఏరియాలలో సొసైటీలను పునరుద్ధరించాలన్నారు. హైదరాబాద్ నగరంలో ట్యాంక్ బండ్ వద్ద బాపన్న విగ్రహాన్ని నెలకొల్పాలని జనగామ జిల్లాకు పాపన్న పేరు పెట్టాలని కోరారు. ఉదయం నుండి సాయంత్రం వరకు సాగిన నిరాహార దీక్షను సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు వి.వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు మంగారెడ్డి మిర్యాలగూడ ఒన్ టౌన్ కార్యదర్శి గౌతమ్ రెడ్డిలు కార్యకర్తలకు నిమ్మరసం అందించి దీక్షలు విరమింప చేశారు. కార్యక్రమంలో గీత కార్మిక సంఘం నాయకులు బోడ వెంకన్న చెనగాని లక్ష్మయ్య పాపయ్య శ్రీనివాస్, బెల్లంకొండ దుర్గయ్య, సైదులు నరహరి లింగయ్య, దుర్గయ్య, లక్ష్మయ్యలు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ సిబ్బందికి పది లక్షల ప్రమాద బీమా కల్పన



**ఆత్మకూరు ( ఎం)మార్చి 16 ప్రభాతవార్త**

:రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఆత్మకూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ పంచాయతీ సిబ్బందికి గౌరవ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ పంచాయతీ పాలక మండలి ఆధ్వర్యంలో సిబ్బంది కష్టాన్ని గుర్తిస్తూ వారికి చిరు సన్మానం చేశారు. అదే సమయంలో గ్రామ పంచాయతీ సిబ్బందిలో 60 ఏండ్లు దాటని ప్రతి ఒక్కరికి పది లక్షల రూపాయల ప్రమాద బీమా కల్పించే కార్యక్రమాన్ని పోస్టాఫీసు సహకారంతో చేపట్టారు. గ్రామ స్థాయిలో పనిచేస్తున్న సిబ్బంది భద్రత కోసం ఈ చర్య తీసుకోవడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బీసు ధనలక్ష్మి ్మ చందర్, గ్రామ కార్యదర్శి శేఖర్, వార్డు సభ్యులు, పోస్టాఫీసు సిబ్బంది, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. గ్రామ అభివృద్ధికి సిబ్బంది చేస్తున్న సేవలను కొనియాడుతూ భవిష్యత్తులో కూడా ఇదే తీరులో పనిచేయాలని సర్పంచ్ సూచించారు.

## స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశాల కోసం నేడు మండల స్థాయి పోటీలు

**ఆత్మకూర్ (ఎం) మార్చి 16 ప్రభాతవార్త**



: స్పోర్ట్స్ స్కూల్‌లో నాలుగో తరగతి ప్రవేశాల కోసం మండల స్థాయి క్రీడా ఎంపిక పోటీలు నేడు ఉదయం 8 గంటలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆత్మకూర్ (ఎం) ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి కొత్త మహాదేవ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలకు 01 సెప్టెంబర్ 2017 నుండి 31 ఆగస్టు 2018 మధ్య జన్మించిన విద్యార్థులు అర్హులని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయిలో బాలికలకు 100 సీట్లు, బాలురకు 100 సీట్లు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. మండల స్థాయిలో నిర్వహించే ఈ ఎంపిక పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జిల్లా స్థాయి ఎంపిక పోటీలకు పంపించనున్నట్లు ఆయన చెప్పారు. ఎంపిక ప్రక్రియలో భాగంగా 30 మీటర్ల ఫ్లైయింగ్ స్టార్ట్, స్టాండింగ్ బ్రాడ్ జంప్, 800 మీటర్ల పరుగుపందెం, 6!!10 మీటర్ల షటిల్ రన్, మెడిసిన్ బాల్ పుట్, వర్టికల్ జంప్, ఫ్లెక్సిబిలిటీ పరీక్ష, ఎత్తు, బరువు వంటి శారీరక సామర్థ్య పరీక్షల ఆధారంగా ఎంపికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పోటీలలో పాల్గొనదలచిన విద్యార్థులు ఆత్మకూర్ (ఎం) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శారీరక విద్యా ఉపాధ్యాయురాలు డి. ఇందిరా ప్రియను సంప్రదించాలని సూచించారు.

## సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ ఆధ్వర్యంలో ఇఫ్తార్

**మిర్యాలగూడ, మార్చి 16 ప్రభాతవా**

మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం ముస్లిం అధికారులు, ఉద్యోగులకు ఇఫ్తార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఆధ్వర్యంలో రంజాన్ తోహఫా పంపిణి మండలాల వారీగా పంపిణి చేస్తున్నామని, నియోజకవర్గంకు 1,000 జతల దుస్తులు వచ్చాయన్నారు. శాంతి, ప్రేమ, సౌభాతృత్వంతో ప్రాంత దేశ ప్రగతి ముడి పడి ఉందన్నారు. ఇఫ్తార్ సమర్ధవంతంగా నిర్వహించినందుకు అభినందించారు. తొలి సారి సబ్ కలెక్టరేట్ లో ఇఫ్తార్ నిర్వహించడం ఇందుకు సబ్ కలెక్టర్ అభినందనీయులని పలువురు పేర్కొన్నారు. కార్యక్రమంలో ముఫ్తి మొహమ్మద్ ఇమ్రాన్, మిర్యాలగూడ, మాడ్గులపల్లి తహసీల్దార్లు పి. శ్రీనివాస్, సరోజ పావని, డిప్యూటీ తహసీల్దార్లు చాంద్ పాషా, ప్రవీణ్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ ఎండి. అబ్బాస్, సబ్ కలెక్టర్ సీసీ ఎండి. అఫ్రోజ్, జూనియర్ అసిస్టెంట్ ఎండి.జమాల్, ఆర్ఐ టీ. రామకృష్ణ, టీఎన్జిఒ అధ్యక్షుడు జానీపాషా, సీనియర్ పాత్రికేయులు ఖాజా హమీదుద్దీన్, ఎండి.అస్లాంలు పాల్గొన్నారు.

## ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తూ చేసుకోవాలి

**మాడుగులపల్లి, మార్చి 16ప్రభాత వార్త**



రాష్ట్ర వ్యాప్తంగా కేజీబీవీ లను ( వైఎల్ఎల్ఓఈ ) యంగ్ ఇండియా ఇన్స్టిట్యూట్ అఫ్ ఎక్సెలెన్స్ గా, మార్చి నందున, ఇంటర్ లో చేరాలంటే, (టీజీఆర్జెసీ ) సెట్ కు దరఖాస్తు చేసుకోవాలని కుక్కడం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ఎస్ ఓ వసంత కుమారి ఒక ప్రకటనలో తెలిపారు. గురుకుల రెసిడెన్సియల్ ప్రవేశాల అర్హత పరీక్షలో వచ్చిన మార్కుల ఆధారంగా నే, కేజీబీవీ ఇంటర్ లో ప్రవేశాలు ఉంటాయన్ని, ఈ నెల 16 నుంచి ఏప్రిల్ 15 వరకు దర్ఖుస్తూ చేసుకోవాలని మే 3 తారీఖున ప్రవేశ పరీక్ష ఉంటుందని, పూర్తి వివరాలకు టీజీఆర్జెసీ వెబ్ సైట్ ను చూడాలని తెలిపారు.

## ఆటో డ్రైవర్ పై కేసు నమోదు

**హాలియా, ప్రభాత వార్త, మార్చి 16:**

హాలియా పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతంలో సోమవారం పేట్రోలింగ్ విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది గిబి05గే6664 నంబరు గల ఆటోను ఆపారు. అందులో 16 మంది ప్రయాణికులను ఓవర్ లోడింగ్‌గా ఎక్కించుకుని ప్రమాదకరంగా నడుపుతున్నట్లు గుర్తించారు. అనుముల మండలం చర్మారెడ్డి గూడెం గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ కాసుల రమేష్ పోలీసులు ఆపిన సమయంలో అతను బెదిరించి సమీపంలోని నాగార్జునసాగర్ ప్రధాన కాలువలో దూకి ఆత్మహత్యకు ప్రయత్నించగా, పోలీసు సిబ్బంది మరియు స్థానికులు వెంటనే స్పందించి అతడిని కాపాడారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హాలియా ఎస్ఐ సాయి ప్రశాంత్ తెలిపారు.

## బండి సంజయ్ ని విమర్శించే అర్హత మందుల సామేలుకు లేదు

**తుంగతుర్తి . మార్చి 16 ప్రభాతవార్త**

మంత్రి బండి సంజయ్ ని విమర్శించి అర్హత మందుల సామేలుకు లేదని స్థానిక సర్పంచ్ మల్లెపాక సాయిబాబా అన్నారు . సోమవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ సామాన్య కార్యకర్త నుంచి దేశం కోసం, ధర్మం కోసం పనిచేస్తూ కేంద్ర మంత్రి స్థాయి వరకు ఎదిగిన సంజయ్ ని మందుల సామేలు విమర్శించడం అవివ్నేక అని అన్నారు . ఎమ్మెల్యేగా నీ పనితనం ఏమిటో తిరుమలగిరి మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాలతో నే తేలిపోయిందని అన్నారు. నియోజకవర్గంలో అవినీతి బంధుప్రీతి పెరిగిందని విమర్శించారు. పనికిమాలిన మాటలు పక్కనపెట్టి తుంగతుర్తి నియోజకవర్గం అభివృద్ధిపై దృష్టి పెట్టాలని అన్నారు .కరీంనగర్లో కవాతు చేస్తే కరీంనగర్లో ఉన్న దళితులే బుద్ధి చెప్పి తగిన శాస్తి చేస్తారని అన్నారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములు కు ఘన నివాళులు

**హసన్ పర్తి, మార్చి 16, ప్రభాతవార్త.**

తెలుగు వారికి ప్రత్యేక రాష్టం కావాలని, ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం గాంధీజీ ప్రసాదించిన సత్యాగ్రహం, ఆత్మనిగ్రహం, చిత్తశుద్ధి, క్రమశిక్షణే ఆయుధాలుగా అమరజీవి పొట్టి శ్రీరాములు 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి తన ఆత్మార్పణ ద్వారా ఆంధ్ర రాష్ట్రాన్ని సాధించిన మహనీయుడు పొట్టి శ్రీరాములుయని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ చకిలం రాజేశ్వర్ రావు అన్నారు. హసన్ పర్తిలోని స్థానిక లక్ష్మి ్మ ఫంక్షన్ హాల్లో వాసవి క్లబ్ అధ్వర్యంలో నాగమల్ల మాధవ శంకర్ అధ్యక్షతన జరిగిన అమరజీవి 125 వ జయంతి వేడుకలకు రాజేశ్వర్ రావు విచ్చేసి ముందుగా అమరజీవి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించి అనంతరం మాట్లాడుతూ ఆ మహనీయుని త్యాగానికి గుర్తుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాజధాని అమరావతిలో 6.8 ఎకరాల స్థలం కేటాయించి 58 రోజుల దీక్షకు గుర్తుగా 58 అడుగుల కాంస్య విగ్రహాన్ని ఈ రోజు ఆవిష్కరించడం, స్మృతివనం, మెమోరియల్ బిల్డింగ్, మ్యూజియం, మినిథియేటర్, ఆడిటోరియం ఏర్పాటు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి అప్పని రమేశ్ మాజీ అధ్యక్షులు నాగమల్ల సుధీర్, గౌరిశెట్టి కృష్ణమూర్తి, మంచెన శ్యాం సుందర్, అప్పని శంకర్, సంద్రు నటరాజ్, గౌరిశెట్టి వెంకన్న, అనుగం సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## కొత్తపల్లిలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం

**కాజీపేట్‌మండల్‌మార్చి16(ప్రభాతవార్త)**

వర్ధన్నపేట, శాసనసభ్యులు, కేఆర్. నాగరాజు ఆదేశాల మేరకు హనుమకొండ జిల్లా కాజీపేట మండలం 44 డివిజన్ నగరం కొత్తపల్లిలో ఏడెల్లి. వెంకటమ్మ నూతన గృహప్రవేశం తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన. ఇందిరమ్మ ఇండ్లు పేదింటి కలలను నెరవేర్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి, అనుముల. రేవంత్ రెడ్డికి వర్ధన్నపేశాసనసబ ్యులు, కె. ఆం .నాగరాజుకి ధన్యవాదములు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 44 డివిజన్ అధ్య క్షులుకా ంటెస్ట్.కా ర్పొరేటర్ ,రాజారపు. స్వామి, కాజీపేట మండల అధ్యక్షురాలు, యకులు. పో లేపాక. వెంకట స్వామి, నాగపురి యుగేందర్ ఇందిరమ్మ కాలనీ అధ్యక్షుడు సిలువేరు కరుణాకర్ కొత్తపల్లి గ్రామ అధ్యక్షురాలు పోలెపాక పుష్ప మణికంఠ హేమలత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నీరుకుళ్ళలో చేతి పంపుల మరమ్మతులు

**ఆత్మకూరు ప్రభాతవార్త మార్చి 16**

ఆత్మకూరు మండలంలోని నీరుకుళ్ళ గ్రామంలో కొన్ని రోజులుగా పనిచేయకుండా ఉన్న చేతి పంపులను సోమవారం మరమ్మతులు చేశారు. వేసవికాలం సమీపిస్తున్న నేపథ్యంలో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకున్నారు. గ్రామంలోని ఎస్సీ కాలనీ మాలవాడలో ఒకటి, బీసీ కాలనీలో ఉన్న మరో చేతి పంపును గ్రామ సర్పంచ్ తడక నీరజ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో మండల బోర్ మెకానిక్ రాజకుమార్, గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి మరమ్మతులు చేశారు.

## ప్రభుత్వ నిషేధిత గుట్కా విక్రయం.. వ్యక్తి అరెస్ట్

### రూ.1100 విలువైన ప్యాకెట్లు స్వాధీనం

**ఆత్మకూరు, ప్రభాతవార్త మార్చి 16**

ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో తెలంగాణ ప్రభుత్వం నిషేధించిన గుట్కా, పొగాకు ఉత్పత్తులను అక్రమంగా విక్రయిస్తున్న వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేసి నిషేధిత వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు ఆత్మకూరు సిఐ ఆర్. సంతోష్ తెలిపారు. హెడ్ కానిస్టేబుల్ జి. నర్సింగా రావు సమర్పించిన నివేదిక ప్రకారం, సోమవారం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆయన తన సిబ్బంది ఎన్. రవీందర్, ఆర్. ప్రవీణ్ కుమార్ కానిస్టేబుళ్లతో కలిసి తిరుమలగిరి గ్రామంలో పట్రోలింగ్ నిర్వహించారు. ఈ సమయంలో విశ్వసనీయ సమాచారం మేరకు తిరుమలగిరి గ్రామానికి చెందిన ఇర్సడ్ల కుమారస్వామి అనే వ్యక్తి తన కిరాణా దుకాణంలో ప్రభుత్వం నిషేధించిన అంబర్ గుట్కా పొగాకు ప్యాకెట్లను విక్రయిస్తున్నట్లు తెలిసింది. దీంతో వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని దుకాణాన్ని తనిఖీ చేయగా, దుకాణంలో రూ.1100 విలువైన నిషేధిత అంబర్ గుట్కా పొగాకు ప్యాకెట్లు ఉన్నట్లు గుర్తించారు. అనంతరం ఇద్దరు పంచులను పిలిపించి విచారణ జరిపారు. విచారణలో కుటుంబాన్ని పోషించేందుకు సరిపడా ఆదాయం లేకపోవడంతో సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో తెలియని వ్యక్తుల వద్ద తక్కువ ధరకు నిషేధిత గుట్కా, అంబర్ పొగాకు ప్యాకెట్లను కొనుగోలు చేసి అవసరమైన వారికి అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు నిందితుడు అంగీకరించినట్లు సిఐ తెలిపారు. దుకాణంలో లభించిన నిషేధిత పొగాకు వస్తువులను పోలీసులు స్వాధీనం చేసుకుని నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు.

## వేలేరు లో మెగా హెల్త్ క్యాంప్



**ధర్మసాగర్ /వేలేరు (ప్రభాతవార్త):**

ఆరోగ్యం మరియు కుటుంబ సంక్షేమ శాఖ హనుమకొండ జిల్లా ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వేలేరు మండల కేంద్రంలో స్పెషాలిటీ వైద్యులతో మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని వేలేరు మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు మరియు వేలేరు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ బిల్లా యాదగిరి, అదనపు డీఎంహెచ్ఓ ప్రతీప్, సర్పంచులు అశోక్, మనోజ్ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బిల్లా యాదగిరి మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లో ఇలాంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం వల్ల పేద, మధ్యతరగతి ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించిన జిల్లా డీఎంహెచ్ఓ, అదనపు డీఎంహెచ్ఓ, స్థానిక మెడికల్ ఆఫీసర్ నవీన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచులు శ్రీకర్, రమేష్, జీపీ కార్యదర్శి రవికుమార్, వైద్యులు, ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.